ANIRUDDHA CHARITRA

BY

KANUPARTY ABBAYAMATYA.

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

పద్యకావ్యము

సంఖ్య....913..........

నెం.....913.........
తేది 25-11-56

V. RAMASWAMY SASTRULU & SONS
292, ESPLANADE
MADRAS

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,

ఆంధ్రగ్రంథములు

ప్రతి

అన్యవాదకోలాహలము, లఘుటీక ...
అధ్యాత్మరామాయణము, పద్యకావ్యము ...
అనిరుద్ధచరిత్రము ...
అంబరీషోపాఖ్యానము, సటీక ...
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—
 ఆది సభాపర్వములు ,, ...
 అరణ్యపర్వము ,, ...
 విరాటోద్యోగపర్వములు ,, ...
 భీష్మద్రోణపర్వములు ,, ...
 కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ,, ...
 శాంతిపర్వము ,, ...
 అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల,
 మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు
 ఆదిపంచకము, ఒకటేసంపుటము ...
 యుద్ధపంచకము, స్త్రీపర్వము ...
 శాంతిసప్తకము ...
 ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దప్ర ...
ఆంధ్రశ్రీమద్రామాయణము—శ్రీ జనమంచి శేషాద్రిశర్మ
 గారిది 3 సంపుటములు ...
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు
ఉత్తరరామాయణము, చక్కనికూర్పు ...
ఉత్తరహరివంశము ...
కాశీఖండము ...
కుమారసంభవము, నన్నెచోడకృతము ...
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారిది
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము ...
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది ...
చెన్నపురీవిలాసము ...

శ్రీరస్తు

అనిరుద్ధచరిత్రము.

(అబ్బయామాత్యప్రణీతము).

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ...(ఆ) గ్రంథ మాల...
విభాగ సంఖ్య ...

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1924.

All Rights Reserved.

Printed
at the "VAVILLA" Press,
Madras.—1924.

శ్రీరస్తు

అనిరుద్ధచరిత్రము.

పీఠిక.

నిత్యోత్సవమందిరంబు లగులక్ష్మీమోహనాపాంగ వీ
క్షానీలోత్పలమాలికావళులు శృంగారంబుగా నంగపూ
జానైపథ్యమెలర్పఁ దత్తనులతాసంశ్లిష్టకేళిం బ్రియా
నూనుండై తగుమంగళాచలనృసింహుం డిచ్చు మాకోరికల్. 1

చ. సరసతఁ గౌఁగిలింప గిరిజాకుచపాళి నిజాంగలిప్తభా
సురభసితాంతమై కులుకుచున్ వెలిదామరమొగ్గజోడుసుం
దరత వహించుచుండ మమతం బలుమాఱును జూచి సౌఖ్యశం
కరుఁడు ప్రసన్నుఁడై యొసఁగుఁ గావుత మాకు నభీష్టసంపదల్. 2

మ. అకలంకం బగుచిత్తశుద్ధికొఱకై యశ్రాంతమున్ మ్రొక్కెదన్
సకలస్థావరజంగమాత్మకజగత్సంసారనిర్మాణక
ర్తను నానాదురితాపహర్తను సమస్తామ్నాయసంవర్తనున్
బ్రకటస్వార్తమనోవిహర్తను వాక్పద్మేక్షణాభర్తనున్. 3

చ. కలిమికిఁ బుట్టినిల్లు సురకన్యల కేలికసాని ముజ్జగం
బులకును గన్నతల్లి కృతపుణ్యులకున్ ఘనధాన్యరాశి వి
ద్యలచెలికత్తెగారు కలశాబ్ధికిఁ గూరిమిపట్టి శౌరికిన్
గులసతి యాదిలక్ష్మి దయగల్గెడు చూపుల మమ్ముఁ బ్రోవుతన్. 4

శా. శ్రీవిద్యాబగళాముఖీ భగవతీ చింతామణీ శ్యామలా
దేవీ వశ్యముఖీ సమాహ్వయములన్ దీప్యన్మహామంత్రయం
త్రావిర్భూత నిజాంశ లాశ్రితులకిష్టైశ్వర్యముల్ చేయఁ జి
ద్భావాకారత నొప్పు శాంభవి ననున్ బ్రహ్మజ్ఞాన్వితుం జేయుతన్. 5

చ. రవరమణీయకీరసుకరంబు నభీష్టఫలోదయంబు మా
ర్దవసుమగంధయుక్తము సుధాసమవర్ణముగల్గి వర్ణనీ
యవిబుధలోకకల్పతరువై తగుపద్మజురాణి వర్తనో
త్సవము వహింపుఁగాత నిరతంబునుమద్రసనాంచలంబునన్. 6

ఉ. అంబుజగర్భనిర్జరవరాదులచేత సపర్యలందు హే
రంబుఁ గృపావలంబు మునిరాణ్ణికురుంబమనోంబుజాతరో
లంబు దరస్మితాననకళాజితశారదచంద్రబింబు భూ
షాంబరరుగ్విడంబు విజితారికదంబు భజింతు విద్యకై. 7

మ. దినరాట్తేజులఁ గాళిదాసు భవభూతిన్ దండి బాణున్ మయూ
రుని శ్రీహర్షుని సోము భారవిని జోరున్నన్నపన్ దిక్కశ
ర్మను శ్రీనాథుని సోము భీమకవి నెఱ్ఱాప్రెగ్గడన్ భాస్కరున్
వినుతింతున్ హరిభక్తినిష్ఠుల మహావిద్వత్కవిశ్రేష్ఠులన్. 8

చ. చతురకవిత్వతత్వపటుసంపద యొక్కరి సొమ్ముగాదు భా
రతిదయ సౌధవార్ధికవిరాజుల మానసముల్ ఘటంబు లా
యతము కొలంది లబ్ధమగు నయ్యమృతం బటుగాఁ దలంచి య
ద్యతన కవీంద్రులార కృప దప్పక మత్కృతి నాదరింపుఁడీ. 9

తే. కాళిదాసాదులకునైనఁ గలవుతప్పు
లనిరి పెద్దలు మాదృశులనఁగ నెంత
తప్పు గల్గిన దిద్దుఁడీ యొప్పుగాను
బాలునకు బుద్ధి నేర్పినభంగి గవులు. 10

తే. భగవదర్పితకావ్యంబుపట్లనెరసు, లున్నదూషింప వలదు మాయన్నలార
ఘనకిరీటంబు ధరియించుకొనిన తలకు, సుళ్లులెక్కలు వెట్టుట చొప్పుగాదు. 11

చ. సుకవుల సూక్తులందు సరసుల్ నెరసుల్ వెదుకంగబోరు మ
క్షికవితతుల్ వ్రణంబు పరికించుగతిం గొదవల్ గణించుటల్
కుకవుల నైజబుద్ధి తెరలో కథచొప్పున బొమ్మలాడఁగా
నొకకడ హాస్యపుం బ్రతిమ లుండవె పెక్కులు వెక్కిరించుచున్. 12

వ. అని యిట్లు ప్రధానదేవతానమస్కరణంబును బురాతనాద్యతనసుకవిపురస్కరణం
బును గుకవి తిరస్కరణంబును గావించి యనంతరంబ. 13

సీ. శ్రీమంగళాద్రి లక్ష్మీనృసింహుల కటాక్షాంచలామృతవృష్టి నంకురించి
సంగీతసాహిత్యసరససౌష్ఠవయుక్తి శాఖోపశాఖలఁ జాలఁ బ్రబలి

రసికరాజన్యముఖ్యసమాజబహుమానసతతవసంతాభిరతిఁ జిగిర్చి
దైవనామాంకితస్తవమనోహరభావపదవాక్యసుమములఁ బరిమళించి
యభినవస్థితిఁ బెంపొందు నస్మదీయ, భాగధేయసారస్వతపారిజాత
తరువునకుఁదగు సత్ఫలోదయము గాఁగ, సముచితంబుగ నొక ప్రబంధమురచింతు.
చదువులకు మేర యెయ్యది, చదివినమాత్రంబె చాలుఁ సరసవచస్సం
పదఁ దానేర్చిన కొలఁదిని, యదనఁగవితఁ జెప్పి హరికి నర్పింపఁ దగుఁన్. 15
అతి దాక్షిణ్యుఁ డతండు పూర్వకవికావ్యప్రౌఢవాచారసో
న్నతులం దేలినఁ దేలుఁగాక యెపుడున్ నావంటికించిజ్ఞుచేఁ
గృతి విశ్వాస మెఱింగి చేకొనియెడున్ శృంగారవద్వల్లవీ
రతులం జొక్కియుఁ గుబ్జమేను వగమీఱన్ దీర్చి చేపట్టఁడే. 16
భగవంతుని సద్గుణములు, పొగడు వివేకంబె తమ కపూర్వైశ్వర్యం
బగుట నరస్తుతి సేయరు, జగతిన్ సత్కవులు తుచ్ఛసంపదకొఱకై. 17
హరినామాంకితకావ్యమెట్టిదయిన న్నాందమై సజ్జనా
దరణీయం బగుఁబుష్పమాలికలలో దారంబు చందంబునన్
నరనామాంకితమైనకావ్యము రసౌన్నత్యస్థమయ్యు న్నిరా
కరణంబై చను హీనజాతిపురుషుం గైకొన్న వేశ్యంబలెన్. 18
కృతులు నిజాంకితంబు లొనరించిన నిష్టధనంబు లిచ్చి స
న్నుతిఁ బ్రభువుల్ కవీశ్వరుల మన్ననసేయుట కీర్తిఁగోరి ని
శ్చితమతి దేవతాస్తుతియె సేయుకవీంద్రుల నాదరించి స
త్కృతి యొనరించు సత్ప్రభుని కీర్తికిఁ గీర్తి ఘటింపకుండునే. 19
అని తలంచి యొక్కనాఁటిరాత్రియందు నాయిష్టదైవం బైన శ్రీమంగళాచలనృసింహదేవు దేవాలయంబునకుం జని వివిధమణిగణవిరాజితంబును, ప్రదీప్తహాటకమయంబునునై నయనారవిందంబులకు నూతనంబైన యానందవికాసంబు సంపాదించుచున్నగోపురప్రాకారశిఖరగర్భగృహాంతరాళికాముఖమండపప్రభాసౌభాగ్యంబులవలోకించి యాశ్చర్యంబునొందుచుఁ బ్రదక్షిణంబులుచేసి స్వామిదర్శనంబు సేయుచు నుత్సాహంబున నంతర్గృహంబున కరిగి యందు. 20
సంపూర్ణపూర్ణిమాచంద్రబింబముపంటి మోమునఁ జిఱునవ్వు మొలకలెత్త
నంకపీఠమున సుఖాసీనయైయున్న కమలావిలాసవిభ్రమ మెసంగ
శంఖచక్రగదాబ్జసంశోభితములైన బాహాచతుష్టయప్రభలు నిగుడ
గ్రైవేయమకుటకంకణకుండలాంగదహారావళులు మేన నందగింప
బాలికాహస్తపంకజాలోలచారు, చామరానిలమోదితస్వాంతుఁ డగుచు
దివ్యసింహాసనంబునఁ దేజరిల్లు, మోహనాకారు నరసింహమూర్తిఁ గంటి. 21

క. కని సాష్టాంగముగా నం, దనములు గావించి లేచి తత్సామీప్యం
బున నిలిచి కొలిచియుండఁగ, ననుఁ జల్లనిచూడ్కిఁ జూచి నయముగఁ బలికెన్.

క. బాలత్వమందె నీవు ద, యాళుఁడవై యొసఁగితివి మదర్పితకవితా
ఖేలనమును మద్భజనా, శీలంబును దృఢముగాఁగఁ జేసితి వత్సా. 23

క. అనిరుద్ధచరిత్రముఁ జ, క్కనిముచ్చట విస్తరించి కడఁగి ప్రబంధం
బొనరింపుము శ్రేయో వ, ర్ధనమగు మాపేర నంకితముసేయుఁ దగన్. 24

వ. అని పలికినఁ బరమానందభరితహృదయుండనై తద్వచనంబు మహాప్రసాదంబుగా నంగీకరించుకొని యిట్లంటి. 25

ఉ. ఓకమలామనోరమణ యో పరమేశ్వర యో జగత్పతీ
యో కరిరాజదైన్యహర యో శరణాగతవజ్రపంజరా
యో కరుణారసామృతపయోధి పునర్జననంబుమాన్పి సౌ
ఖ్యాకరమైనసత్పదము నందఁగఁజేసి కృతార్థుఁ జేయుమీ. 26

వ. అని పునఃపునఃప్రణామంబులుచేసి తదనుజ్ఞవడసి యందుండి మరలి గృహంబునకు వచ్చితి నని యాదృశంబైన స్వప్నంబుఁ గాంచి మేల్కాని యపరిమితప్రమోదరసమగ్నాంతరంగుండనై కొంతదడవు తదీయ దివ్యమంగళవిగ్రహంబు భావించుచుండితి నివ్విధంబునఁ దదనుగ్రహంబువడసినవాఁడనై యేతత్ప్రబంధరచనాక్రమంబునకు నుపక్రమించి మద్వంశప్రకారంబు వర్ణించెద. 27

సీ. శుభకరాపస్తంబ సూత్రుండు కౌండిన్య గోత్రుండు నార్వేల కులపవిత్రుఁ
డగు బసవన మంత్రి కమరప్పనుమ్మన పెద్దన యెల్లప్ప ప్రియతనూజు
లాకుమారచతుష్టయంబులో ముమ్మనామాత్యుండు సత్కీర్తిమండనుండు
తత్తనూజాతుఁ డుత్తమధర్మశీలుండు నిర్మలచరితుండు నిమ్మనాథుఁ
డతని నిజసాధ్వి యగుకొండమాంబగర్భ, మందుజనియించెవినయవిద్యాధనుండు
హరిహరధ్యానసేవాపరాయణుండు, మహితగుణశాలి యబ్బయామాత్యమాళి. 28

ఉ. నిండుమనంబు సత్యమును నీతియు శాంతముగల్గి కీర్తినం
తుండయి భోగభాగ్యములతోఁ జెలువొందుచుఁ గొండవీటి భూ
మండల నాయకుల్ మిగుల మన్ననసేయగఁ బెంపుమీఱె స
త్పండితుఁ డబ్బమంత్రి కనుపర్తిపురాన్వయ వార్ధిపూర్ణ చం
ద్రుం డని లోకులందఱు నెఱుంగుటకున్ నుతిసేయ నేటికిన్. 29

తే. అమ్మహాత్ముని గేహిని యైనపుణ్య, వతికి లక్ష్మాంబ కుదయించె సుతయుగంబు
మహితగుణశాలి రాయన మంత్రివరుఁడు, నిరుపమగుణోజ్జ్వలుం డగునిమ్మఘనుఁడు.

క. ధీనిధిరాయనమంత్రికి, మానవతీమణికినరసమాంబకుజననం
బైనారమిరువురమె యో, గానందుఁడు నబ్బనార్యుఁ డనదగు నేనున్. 31

పీఠిక

క. నరసింహపాదభక్తుఁడ, నరసింహకృపాప్రసాదనయలబ్ధమతిన్
నరసింహార్పితహృదయుఁడ, నరసింహునికరుణఁజాలనమ్మినవాఁడన్. 32

వ. ఇట్టి నాచేత విరచనీయంబగు నేతత్ప్రబంధసామ్రాజ్యంబునకు మూర్ధాభిషిక్తుండగు
మహానుభావుని ప్రభావంబు వర్ణించెద. 33

సీ. శ్రీవైష్ణవాలయశ్రేణులందుఁ జెలంగు ద్రావిడగ్రంథనాదములవలన
నరమహీసురయజ్ఞవాటికాంతరములఁ గొమరారుహోమధూమములవలన
విఫణివీథులయందువినిహితంబైనట్టి ధనధాన్యముఖపదార్థములవలన
నేలాలవంగతాంబూలవల్లీచందనముఖశోభితవనాంతములవలనఁ
గమలకైరవకల్హారకలితలలిత, విమలజలసాంద్రకాసారవితతివలన
భాసురంబగులక్ష్మీనివాసమగుచు, దివ్యతిరుపతిమంగళాప్రస్థలంబు. 34

క. తిరుపతులునూటయెనిమిది, పురుషోత్తమశేషశైలములు మొదలుగ నా
తిరుపతులలోన మంగళ, గిరి విష్ణునిజస్థలంబు కేవలమరయన్. 35

మ. జగదానందకరంబు మోక్షపదవీసోపానమార్గంబు యో
గిగణాకర్ణగుహాంతరంబు శిఖరక్రీడావిలోలాప్సరో
మృగనేత్రాసుకరాంగుళీచలితతంత్రీవాతవీణారవా
నుగుణాంచత్పికనాదమద్రి చెలువొందున్ మంగళాభిఖ్యతన్. 36

ఉ. ఆమహనీయశైలశిఖరాగ్రమునందునృసింహమూర్తి తే
జోమయదివ్యవక్త్రమునశోభిలుచున్ నిజభక్తకోటి శ్ర
ద్ధామతిఁ జేయుపానకముఁ దా నెలమిన్ సగమారగించి త
త్కామితముల్ ఫలింపఁగ సగంబుఁ దగన్ దయసేయువారికిన్. 37

చ. గిరిదిగువన్ వినూత్నమణికీలితమండపమధ్యభాగభా
సురతరపీఠమందునతిసుందరమూర్తి ధరించియిందిరా
తరుణియుఁ దానునుండునిరతంబునృసింహుఁడుదివ్యహారనూ
పురకటకాంగుళీయకవిభూషణపుంజవిరాజమానుఁడై. 38

తే. ఇట్టిమంగళగిరియందు నెగువదిగువ, తిరుపతులరెంటిమధ్యప్రదేశమందు
శంకరుఁడుసర్వమంగళాసహితుఁడగుచు, నుండునెప్పుడుసహవాసయోగ్యుఁడగుచు.

సీ. కళ్యాణసరసిలోఁ గదిసిమజ్జనమాడి ధౌతవస్త్రంబులందముగఁ దాల్చి
కుధరాగ్రమెక్కి మార్కొండలక్ష్మి భజించి నరసింహునకువందనములు చేసి
మిరియంబు తేలకుల్ మెదిపిచక్కెరతోడఁ గలిపితియ్యనిపానకములు చేసి
స్వామికర్పించి శేషమైనసగమును భక్తులకెల్లనుబంచిపెట్టి
నగముదిగివచ్చిశివదర్శనంబు చేసి, దిగువనరసింహునిందిరాదేవిఁ గొలిచి
భోగమోక్షంబులనుభవింపుదురుజనులు, సత్యమిదిమంగళాచలస్థలమునందు. 40

క. నరసింహపాదభక్తుఁడ, నరసింహకృపాప్రసాదనయలబ్ధమతిన్
నరసింహార్పితహృదయుఁడ, నరసింహునికరుణఁజాలనమ్మినవాఁడన్. 32

వ. ఇట్టి నాచేత విరచనీయంబగు నేతత్ప్రబంధసామ్రాజ్యంబునకు మూర్ధాభిషిక్తుండగు మహానుభావుని ప్రభావంబు వర్ణించెద. 33

సీ. శ్రీవైష్ణవాలయశ్రేణులందుఁ జెలంగు ద్రావిడగ్రంథనాదములవలన
వరమహీసురయజ్ఞవాటికాంతరములఁ గొమరారుహోమధూమములవలన
విపణివీథులయందువినిహితంబైనట్టి ధనధాన్యముఖపదార్థములవలన
నేలాలవంగతాంబూలవల్లీచందనముఖశోభితవనాంతములవలనఁ
గమలకైరవకల్హారకలితలలిత, విమలజలసాంద్రకాసారవితతివలన
భాసురంబగులక్ష్మీనివాసమగుచు, దివ్యతిరుపతిమంగళాస్థలంబు. 34

క. తిరుపతులునూటయెనిమిది, పురుషోత్తమశేషశైలములు మొదలుగ నా
తిరుపతులలోన మంగళ, గిరి విష్ణునిజస్థలంబు కేవలమరయన్. 35

మ. జగదానందకరంబు మోక్షపదవీసోపానమార్గంబు రో
గిగణాకర్ణగుహాంతరంబు శిఖరక్రీడావిలోలాప్సరో
మృగనేత్రాసుకరాంగుళీచలితతంత్రీవాతవీణారవా
నుగుణాంచత్పికనాదమద్రిచెలువొందున్ మంగళాభిఖ్యతన్. 36

ఉ. ఆమహనీయశైలశిఖరాగ్రమునందునృసింహమూర్తి తే
జోమయదివ్యవక్త్రమునశోభిలుచున్ నిజభక్తకోటి శ్ర
ద్ధామతిఁ జేయుపానకముఁ దానెలమిన్ సగమారగించి త
త్కామితముల్ ఫలింపఁగ సగంబుఁ దగన్ దయసేయువారికిన్. 37

చ. గిరిదిగువన్ వినూత్నమణికీలితమండపమధ్యభాగభా
సురతరపీఠమందునతిసుందరమూర్తిధరించియిందిరా
తరుణియుఁ దానునుండునిరతంబునృసింహుఁడుదివ్యహారనూ
పురకటకాంగుళీయకవిభూషణపుంజవిరాజమానుఁడై. 38

తే. ఇట్టిమంగళగిరియందు నెగువదిగువ, తిరుపతులనంటిమధ్యప్రదేశమందు
శంకరుఁడుసర్వమంగళాసహితుఁడగుచు, నుండునెప్పుడుసహవాసయోగ్యుఁడగుచు.

సీ. కళ్యాణసరసిలోఁ గడిసిమజ్జనమాడి ధౌతవస్త్రంబులందముగఁ దాల్చి
కుధరాగ్రమెక్కి మార్కొండలక్ష్మీభజించి నరసింహునకువందనములుచేసి
మిరియంబులేలకుల్ మెదిపిచక్కెరతోడఁ గలిపితియ్యనిపానకములుచేసి
స్వామికర్పించిశేషంబైనసగమును భక్తులకెల్లనుబంచిపెట్టి
నగముదిగివచ్చి శివదర్శనంబుచేసి, దిగువనరసింహునిందిరాదేవిఁ గొలిచి
భోగమోక్షంబులనుభవింపుదురుజనులు, సత్యమిదిమంగళాచలస్థలమునందు. 40

క. కని సాష్టాంగముగా వం, దనములు గావించి లేచి తత్సామీప్యం
బున నిలిచి కొలిచియుండఁగ, ననుఁ జల్లనిచూడ్కిఁ జూచి నయముగఁ బలికెన్.

క. బాలత్వమందె నీకు ద, యాళుఁడనై యొసఁగితిన్ మదర్పితకవితా
ఖేలనమును మద్భజనా, శీలంబును దృఢముగాఁగఁ జేసితి వత్సా. 23

క. అనిరుద్ధచరిత్రముఁ జ, క్కనిముచ్చట విస్తరించి కణఁగి ప్రబంధం
బొనరింపుము శ్రేయోవ, ర్ధనమగు మాపేర నంకితము సేయుఁ దగన్. 24

వ. అని పలికినఁ బరమానందభరితహృదయుండనై తద్వచనంబు మహాప్రసాదంబుగా
నంగీకరించుకొని యిట్లంటి. 25

ఉ. ఓకమలామనోరమణ యో పరమేశ్వర యో జగత్పతీ
యో కరిరాజదైన్యహర యో శరణాగతవజ్రపంజరా
యో కరుణారసామృతపయోధి పునర్జననంబు మాన్పి సౌ
ఖ్యాకరమైనసత్పదము నందఁగఁ జేసి కృతార్థుఁ జేయుమీ. 26

వ. అని పునఃపునఃప్రణామంబులుచేసి తదనుజ్ఞవడసి యంతనుండి మరలి గృహంబునకు
వచ్చితి నని యాదృశంబైన స్వప్నంబుఁ గాంచి మేల్కాని యపరిమితప్రమోదరస
మగ్నాంతరంగుండనై కొంతదడవు తదీయ దివ్యమంగళవిగ్రహంబు భావించుచుం
డితి నివ్విధంబునఁ దదనుగ్రహంబు వడసినవాఁడనై యేతత్ప్రబంధరచనాక్రమం
బునకు నుపక్రమించి మద్వంశప్రకారంబు వర్ణించెద. 27

సీ. శుభకరాపస్తంబ సూత్రుండు కౌండిన్య గోత్రుండు నార్వేల కుల పవిత్రుఁ
డగు బసవన మంత్రి కమరప్పమ్మన పెద్దన యెల్లప్ప ప్రియతనూజు
లాకుమారచతుష్టయంబులో ముమ్మనామాత్యుండు సత్కీర్తిమండనుండు
తత్తనూజాతుఁ డుత్తమధర్మశీలుండు నిర్మలచరితుండు నిమ్మనాథుఁ
డతని నిజసాధ్వి యగుకొండమాంబగర్భ, మందు జనియించె వినయవిద్యాచణుండు
హరిహరధ్యానసేవాపరాయణుండు, మహితగుణశాలి యబ్బయామాత్యమౌళి. 28

ఉ. నిండుమనంబు సత్యమును నీతియు శాంతముఁ గల్గి కీర్తిసం
తుండయి భోగభాగ్యములతోఁ జెలువొందుచుఁ గొండవీటి భూ
మండల నాయకుల్ మిగుల మన్ననసేయఁగఁ బెంపుమీఱె స
త్పండితుఁ డబ్బమంత్రి కనుపర్తిపురాన్వయ వార్ధిపూర్ణ చం
ద్రుం డని లోకులందఱు నెఱుంగుటకున్ నుతిసేయ నేటికిన్. 29

తే. అమ్మహాత్ముని గేహిని యైనపుణ్య, వతికి లక్ష్మాంబ యుదయించె సుతయుగంబు
మహితగుణశాలి రాయన మంత్రివరుఁడు, నిరుపమగుణోజ్జ్వలుం డగు నిమ్మఘనుఁడు.

క. ధీన్నిధిరాయనమంత్రికి, మానవతీమణికి నరసమాంబకు జననం
బై నారమిరువురమె యో, గానందుఁడు నబ్బనార్యుఁ డనదగు నేనున్. 31

సీ. వేంకటాచలమున వేసటనొందక వడలు భుజింపఁగాఁ బొడముదప్పి
శ్రీరంగమున నాసతీఅంగఁ బొంగళ్లు భోజనం బొనరింపఁ బొడముదప్పి
కాంచీపురంబులోఁ గాంక్షకొద్దినిఁ జేరి యిడ్డెనల్ భక్షింప నెసఁగుదప్పి
యళగిరిస్థలమున నాపోవగా దోసె లారగించినఁ బుట్టినట్టిదప్పి
యర్చకస్తోమహస్తశంఖాగ్రముక్త, లలితగుడజలధారాఘళంఘళాయ
మానపానీయమహిమచే నణఁచికొనుచు, జలజనాభుండు మంగళాచలమునందు. 41

ఉ. ముంగిటికల్పభూరుహము మూలధనంబు నివేశనంబులో
బంగరువాన చేతికగపడ్డతలంపుల మానికంబు ముం
గొంగుపసిండి భక్తులకుఁ గోర్కులపంట జగంబులందు మా
మంగళశైలవల్లభుసమం బగుదైవము లేదు చూడఁగన్. 42

షష్ఠ్యంతములు.

క. ఈదృగ్విధకల్యాణగు, ణోదారప్రాభవునకు నుద్యల్లీలా
సాదరకటాక్షవీక్షా, పాదితవిబుధేంద్రకమలభవవిభవునకున్. 43

క. అతులితమతియుతనుతగుణ, యతికృతసుధ్యానగతనిరాకారునకున్
శ్రితకమలాసితకమలా, యతవిమలాంబకసుఖప్రదాకారునకున్. 44

క. భూపాలంకారునకును, దోఃపాటభటచ్ఛటామదోత్కటగజహృ
ద్భీషణకంఠీరవగళ, ఘోషితకృతపాంచజన్యఘూంకారునకున్. 45

క. మందారకుందచందన, మందస్మితసుందరైకమందిరనయనా
నందవదనారవిందున, కుందామరసోద్భవాస్యనుమదేందునకున్. 46

క. పరసుగుణభక్తజనకృత, సరసగుణాంభోర్ధపానసౌఖ్యునకు శుభా
కరమంగళాచలస్థల, నరసింహాఖ్యునకు సద్గుణశ్లాఘ్యునకున్. 47

కథాప్రారంభము.

వ. అంకితంబుగా నేరచియింపంబూనిన యనిరుద్ధచరిత్రంబునకుఁ గథాప్రకారం బెట్టి దనిన భగవత్కథాసుధానుభవకుతూహలసాంద్రులగు శౌనకప్రముఖమునీంద్రులు సకల పురాణేతిహాసప్రసంగవచనచాతురీవిఖ్యాతుండగు సూతునింగనుంగొని యిట్లనిరి.

చ. జలజభవాభవప్రముఖసంస్తవనీయవిశేషవిష్ణుని
ర్మలగుణకీర్తనామృతము మాకు కర్ణరసాయనంబుగాఁ
బలుమఱు నీవు దెల్పుటకుఁ బాత్రులమైతిమి పూర్వపుణ్యముల్
ఫలితము నొందె నీవలన భవ్యగుణాగ్రణి రౌమహర్షణీ. 49

క. అనిరుద్ధునిచారిత్రము, వినుటకు మాహృదయములు వేడుకపొడమెన్
వినుపింపు సవిస్తరముగ, వినుతబుధవ్రాతసూతవినయోపేతా. 50

వ. అనిన విని యమ్మునీంద్రుల కతం డిట్లనియె. 51

క. మీరడిగినసత్కథ వినఁ, గోరి పరీక్షిన్నృపాలకుంజరుఁ డడుగన్
ధీరుఁడు శుకయోగి యని, స్ఫారంబుగఁ దెలుపఁదలఁచి తా నిట్లనియెన్. 52

సీ. ప్రాకారగోపురప్రాసాదపద్మరాగప్రభాచుంబితగగనతలము
సంతతఫలపుష్పసాంద్రనానావిధోర్వీరుహకలితశృంగారవనము
చంద్రకాంతోపలసోపానకలితశోభితజలపూర్ణవాపీవ్రజంబు
సరససౌందర్యలక్షణలక్షితాకారభామినీపురుషసౌభాగ్యకరము
తే. గంధసింధురసైంధవబంధురంబు, సారసారససరసకాసారవిసర
ములఘుజలనిధిపరిఖాసమావృతంబు, పుణ్యనిలయంబు ద్వారకాపురవరంబు. 53

ఉ. లోకములన్నియుం దనకులోనుగనుండఁగఁదన్నులోనుగాఁ
బైకొనెఁజక్రవాళమనిపావకసన్నిధిఁదాఁదసంబు ర
త్నాకరమానవగ్గిరితదావరణావృతిఁ జేసినిల్పెనో
కాకయజాండుచుట్టుననఁగాఁదగునబ్ధియగడ్తరూపమై 54

మ. అల్లసుధాపయోధివపురంతరమాలవణాబ్ధియాంను హృ
ద్వల్లభురాజధానియగుద్వారకలోసుఖియింపుచుండు సం
పల్లలితాంగియొప్పుడును బాయకపుట్టినయిల్లు నత్తవా
రిల్లును నేకదేశమగునింతులవేడ్కలనుంగొ అంతయే. 55

మ. అలకాన్నత్యపురీవరావరణరేఖాగ్రప్రదేశంబులం
గలయన్ గొమ్మలసందులేర్పఱిచి మార్గశ్రేణిఁగల్పించుటన్
నలినీకైరవిణీమనోహరులయానంబుల్ నిరోధంబులే
కలఘుస్ఫూర్తిఁదదంతరంబులఁబోసంగన్ నిర్గమించుంగదా. 59

క. అగణితతారాగణచణ, గగనాంతము నిశలఁ దనరు ఘనలీలఁబురిన్
దగఁగోటకొనలఁగట్టిన, వగజిగిముత్యములచందువాచందమునన్. 57

సీ. సహచరీశంకాప్రసక్తామరీహూయమానకర్బురపుత్రికానుతములు
ఇనవాహహేషాప్రహేళితప్రతిబింబధారణతోరణదర్పణములు
సామంతభభ్రాంతిసల్లాపకృత్తారకామిళద్వప్రముక్తాఫలములు
దైవతపారావతప్రతిస్వనసంభ్రమప్రదవిటవిటీమణితరవము
తే. లంబుజకదంబశాత్రవబింబమన్య, హరిణకబళితకుహనాతృణాంకురాయి
తస్ఫురద్గారుడోపలాతతవితర్ది, యయాథములసౌధములపురినొప్పమీఱు. 58

చ. ఉదయనగేంద్రమెక్కియినుఁడున్నతమైగగనంబుఁదాఁకు ద
త్సదమలహర్మ్యముల్గనిరథంబున కడ్డమునిల్చునంచుఁదా

మదిఁ దలపోసితిన్న నగుమార్గము నంజనుఁడంతకంతకున్
జదలను నిక్కియవ్వలమసందిగిపోవుచునుండు నిచ్చలున్. 59

మ. పగలున్ రేయి సమప్రకాశతను జీవంజీవబంధుండు సొం
పగు ముత్తెంబుల చేరు చుక్కగమియున్ వ్యాజంబునన్ జేరు చు
క్కగుమిం గూడియనేకరూపములతోఁ గన్పట్టె నా నొప్పగున్
నగరీహేమశిరోగృహాగ్రవిహరన్నారీముఖాంభోజముల్. 60

ఉ. నిర్మలభర్మరత్నమయనిర్మితవిస్ఫుటహర్మ్యసంచయాం
తర్మదనాహవశ్రమగతప్రమదారమణచ్ఛటాతనూ
ఘర్మనివారియై వినుతిఁ గాంచు నుపాంతనిలింపనిమ్నగా
హర్ముఖపద్మగంధవిభవానుభవాంచితగంధవాహముల్. 61

తే. మీఁదనున్నట్టి కుంభసింహాదికములు, తారకామండలంబునఁ దగిలియుండఁ
జంద్రబింబంబునంటెనా సౌధరుచులు, సురపురము మీఁదఁ దనరు గోపురవిభాతి. 62

సీ. అతనిజన్మస్థానమగు విష్ణునాభికి నూర్ధ్వముఖముననుదయమైరి
అతఁడు నల్మాగముల నభ్యసించినయట్టి చదువేకముఖమునఁ జదువుకొనిరి
అతనిరాజసగుణస్థితికంటె నుత్తమంబగు సాత్త్వికమున శుద్ధాత్ములైరి
అతఁడు మున్ జిరతపోగతిఁ గన్న హరినిభావితభక్తిపరదుఁ గావించుకొనిరి
తే. పెద్దపిన్నతనంబు రూపించుకొనిన, యధికులనవచ్చు హంసవాహనునికంటె
సకలసౌజన్యగుణసుధాసారనిధులు, భూసురేంద్రులు గలరు తత్పురమునందు. 63

సీ. సముదీర్ణచంద్రహాసకళావినోదముల్ ముఖములందును రణోన్ముఖములందు
ధర్మగుణానుసంధానతాచతురతల్ శయములందును హృదాశయములందు
బుధగురుచక్రావనధురీణచిహ్నంబు లాఖ్యలందు నిజాన్వయాఖ్యలందుఁ
బ్రకటపంచాననప్రక్రియావిభవముల్ భటులందు విక్రమార్భటులయందు
తే. వెలయ వెలయుదురనివార్యవీర్యశౌర్య, ధైర్యగాంభీర్యసమధికౌదార్యతుర్య
ధుర్యులైనట్టి బాహుజవర్యులెపుడు, సిరులఁ జెలువొందు నప్పురవరమునందు. 64

సీ. తనలోనిరత్నసంతతులధోగతిపాలుపఱచుకోఁడేని సాగరుఁడు సాటి
తనమూలధనముకుఁ దగినలాభముఁ గూర్చుకొనెనేని ధననాయకుండు సాటి
తనకున్నబంగారమును వక్రరులకియ్యఁ జాలినఁ గాంచనాచలము సాటి
తనమహత్వమునకు నెనయైన భోగానుభవమందెనేనిఁ గల్పకము సాటి
తే. గానియితరులు తాదృశుల్ గారనంగ, నర్థసంపదతోడ విఖ్యాతసుకృత
సంపదలనంతములు గాఁగ సంగ్రహించు, వైశ్యులుందు రప్పురవరమునందు. 65

సీ. జన్మస్థలంబు నిర్జరశిఖాకుసుమగంధావాసితంబైన హరిపదంబు
పైదోడు ప్రకటధూర్జటిజటామకుటరంగదభంగనిజభంగగగనగంగ

ప్రారంభమఖిలవర్ణాశ్రమజనతిర్యగాదిజీవనమైనహాలికంబు
స్వాచారమిష్టకామ్యార్థసిద్ధిదమైనయనిరుద్ధమూర్తియభ్యర్చనంబు
బుద్ధిబ్రాహ్మణభక్తియుభూతదయయు, శాంతమునుగల్గిచెలువొందు[illegible]పథంబు
గాఁగసౌజన్యశీలురై కలిమిబలిమిఁ, గలిగిసుఖియింపుదురుశూద్రకులజాలందు. 66

సీ. రంజితాధరసుధారససమేతంబులై ముఖచంద్రబింబముల్ ముద్దుగులుక
నవతంసకుసుమతారావళీయుతములై కచభారతమసముల్ గరిమఁజూపఁ
గమనీయమణిమాలికాఝురాంచితములై, కుచకుంభశైలముల్ కొమరుమిగులఁ
గంకణేంద్రోపలాంకమిళిందచణములై పాణిపద్మంబులుపరిఢవిల్లఁ
గలితమోహనరూపరేఖావిలాస, విభ్రమంబులుజగమెల్లవినుతిసేయ
నతులగతివారశృంగారవతులువేన, వేలువిహరింతురెపుడునవ్వీటియందు 67

సీ. పలువరుసలకుందములఁజూడఁబ్రియమయ్యె వెలయింపుసొంపునఁబలుకఁగదవె
వగఁజూపునల్లగల్వలవినోదముతానె వలపులముంచెనవ్వారిగాఁగ
మేలుచేఁదమ్మిక్రొమ్మిన్నలుగుల్కెడుకూరిచిదయసేయుపేరుగాఁగఁ
బెంపొందెనాససంపెఁగనిగన్నిగలచే ముద్దియవేఁడెదమొగినొసంగు
మనుచుననుచుముదంబుననంటిపలుకు, జాణలపచశ్చమత్కృతిసరణిఁదెలిసి
తెలివిఁజిఱునవ్వులొలయంగనలరియలుక, లమ్ముదురుపుష్పలావికలప్పురమున. 68

మ. పటుదంతప్రచురప్రభాప్రకటశంపాజాలముల్ ఘీంకృతా
ర్భటగర్జారవముల్ సమగ్రమదధారాసారవర్షంబులు
త్కటధాటిన్నటియింపభూవిహరణోద్యత్ప్రావృషేణ్యాంబుభృ
త్పటిమన్ దత్పుటభేదనద్విరదయూథంబొప్పుసక్రోధమై. 69

మ. పురసీమన్ బురుషోత్తమానువహనస్ఫూర్తిన్ విడంబించుమన్
సిరికిన్ మూలములై సుజీవనకళాస్నిగ్ధంబులై సుందర
స్ఫురితావర్తములై విలాఘుతవనొప్పన్ వాహినీసంగతిన్
దిరమైసార్థకనామధేయగుణభాతిన్ సైంధవవ్రాతముల్. 70

చ. అలఘునిజధ్వజాంచితపటాంచలజాతసమీరవారితా
మలగగనస్థలీయుతవిమానవిహారనిలింపదంపతీ
సులలితపంచబాణరససంజలితోరుపరిస్రమంబులై
యలరుఁబురిన్ శతాంగములుదగ్రవిరోధిచమూవిభంగముల్. 71

ఉ. బాహుబలోద్ధతుల్ సమరభాగనటద్రిపుచాతురంగిక
వ్యూహవిభేదనక్రమసముజ్జ్వలవిక్రమవిస్ఫురన్మహా
సాహసికుల్ ధనుఃప్రముఖసాధనధారణకౌశలుల్ సము
త్సాహరసాకృతుల్ సుభటసంఘములప్పురమందసంఖ్యముల్. 72

ప్రారంభమఖిలవర్ణాశ్రమజనతిర్యగాదిజీవనమైనహాలికంబు
స్వాచారమిష్టకామ్యార్థసిద్ధిదమైనయనిరుద్ధమూర్తియభ్యర్చనంబు
బుద్ధిబ్రాహ్మణభక్తియుభూతదయయు, శాంతమునుగల్గిచెలువొంద పథంబు
గాఁగసౌజన్యశీలురై కలిమిబలిమిఁ, గలిగిసుఖియింపుదురుశూద్రకులజాలందు. 66

సీ. రంజితాధరసుధారససమేతంబులై ముఖచంద్రబింబముల్ ముద్దుగులుక
నవతంసకుసుమతారావళీయుతములై కచభారతమసముల్ గరిమఁజూపఁ
గమనీయమణిమాలికాఝురాంచితములై, కుచకుంభశైలముల్ కొమరుమిగులఁ
గంకణేంద్రోపలాంకమిళిందచణములై పాణిపద్మంబులుపరిఢవిల్లఁ
గలితమోహనరూపరేఖావిలాస, విభ్రమంబులుజగమెల్లవినుతిసేయ
నతులగతివారశృంగారవతులువేన, వేలువిహరింతురెపుడునవ్వీటియందు 67

సీ పలువరుసలకుందములఁజూడఁబ్రియమయ్యె వెలయింపుసొంపునఁబలుకఁగదవె
వగఁజూపునల్లగల్వలవినోదముతానె వలపులముంచెనవ్వారిగాఁగ
మేలుచేఁదమ్మిక్రొమ్మిన్నలుగుల్కెడుకూరిచిదయసేయుపేరుగాఁగఁ
బెంపొందెనాసనంపెఁగనిగన్నిగలచే ముద్ధియవేఁడెదమొగినొసంగు
మనుచుననుచుముదంబుననంటిపలుకు, జాణలవచశ్చమత్కృతిసరణిఁదెలిసి
తెలివిఁజిలునవ్వులొలయంగనలరియలరు, లమ్ముదురుపుష్పలావికలప్పురమున. 68

మ. పటుదంతప్రచురప్రభాప్రకటశంపాజాలముల్ ఘీంకృతా
ర్భటగర్జారవముల్ సమగ్రమదధారాసారవర్షంబులు
త్కటధాటిన్ నటియింపభూవిహరణోద్యత్ప్రావృషేణ్యాంబుభృ
త్పటిమన్ దత్పుటభేదనద్విరదయూథంబొప్పుసక్రోధమై. 69

మ. పురసీమన్ బురుషోత్తమానువహనస్ఫూర్తిన్ విడంబించుచున్
సిరికిన్ మూలములై సుజీవనకళాస్నిగ్ధంబులై సుందర
స్ఫురితావర్తములై విలాఘుతవనొప్పన్ వాహినీసంగతిన్
దిరమైసార్థకనామధేయగుణభాతిన్ సైంధవవ్రాతముల్. 70

చ. అలఘునిజధ్వజాంచితపటాంచలజాతసమీరనారితా
ములగగనస్థలీయుతవిమానవిహారనిలింపదంపతీ
సలలితపంచబాణరససంజలితోరుపరిస్రమంబులై
యలరుఁబురిన్ శతాంగములుదగ్రవిరోధిచమూవిభంగముల్. 71

ఉ. బాహుబలోద్ధతుల్ సమరభాగనటద్రిపుచాతురంగిక
వ్యూహవిభేదనక్రమసముజ్జ్వలవిక్రమవిస్ఫురన్మహా
సాహసికుల్ ధనుఃప్రముఖసాధనధారణకౌశలుల్ సము
త్సాహరసాకృతుల్ సుభటసంఘములప్పురమందసంఖ్యముల్. 72

మదిఁదలపోసితిన్న నగుమార్గమునంజనుడంతకంతకున్
జదలను నిక్కి యవ్వలమసందిగిపోవుచునుండు నిచ్చలున్. 59

మ. పగలున్ రేయిను సుప్రకాశతనుజీవంజీవబంధుండు సొం
పగుము త్తెంబులచేరుచుక్కగమియున్ వ్యాజంబునన్ జేరు చు
క్కగుమింగూడియనేకరూపములతోఁగన్పట్టె నానొప్పగున్
నగరీహేమశిరోగృహాగ్రవిహరన్నారీముఖాంభోజముల్. 60

ఉ. నిర్మలభర్మరత్నమయనిర్మితవిస్ఫుటహర్మ్యసంచయాం
తర్మదనాహవశ్రమగతప్రమదారమణచ్ఛటాతనూ
ఘర్మనివారిరై వినుతిఁ గాంచునుపాంతనిలింపనిమ్నగా
హర్మ్యఖపద్మగంధవిభవానుభవాంచితగంధవాహముల్. 61

తే. మీఁదనున్నట్టికుంభసింహాదికములు, తారకామండలంబునఁ దగిలియుండఁ
జంద్రబింబంబునంటెనాసౌధరుచులు, సురపురముమీఁదఁదనరుగోపురవిభాతి. 62

సీ. అతనిజన్మస్థానమగువిష్ణునాభికి నూర్ధ్వమౌముఖమున నుదయమైరి
అతఁడు నల్మోగముల నభ్యసించినయట్టి చదువేకముఖమునఁ జదువుకొనిరి
అతనిరాజసగుణస్థితికంటె నుత్తమంబగు సాత్వికమున శుద్ధాత్ములైరి
అతఁడు మున్ జిరతపోగతిఁగన్నహరినిభావితభక్తిపరదుఁగావించుకొనిరి

తే. పెద్దపిన్నతనంబురూపించుకొనిన, యధికులనవచ్చుహంసవాహనునికంటె
సకలసౌజన్యగుణసుధాసారనిధులు, భూసురేంద్రులు గలరు తత్పురమునందు. 63

సీ. సముదీర్ణచంద్రహాసకళావినోదముల్ ముఖములందు సురణోన్ముఖములందు
ధర్మగుణానుసంధానతాచతురతల్ శయములందును హృదాశయములందు
బుధగురుచక్రావనధురీణచిహ్నంబు లాఖ్యలందునిజాన్వయాఖ్యలందుఁ
బ్రకటపంచాననప్రక్రియావిభవముల్ భటులందు విక్రమార్భటులయందు

తే. వెలయ వెలయుదురనివార్యవీర్యశౌర్య, ధైర్యగాంభీర్యసముధికౌదార్యతుర్య
ధుర్యులైనట్టిబాహుజవర్యులెపుడు, సిరులఁజెలువొందునప్పురవరమునందు. 64

సీ. తనలోనిరత్నసంతతులధోగతిపాలుపఱచుకోఁడేనిసాగరుఁడుసాటి
తనమూలధనముకుఁదగినలాభముఁగూర్చుకొనెనేనిధననాయకుండుసాటి
తనకున్నబంగారమనుపక్కరలకియ్యఁజాలినఁగాంచనాచలముసాటి
తనమహత్వమునకునెనయైనభోగానుభవముందెనేనిఁగల్పకముసాటి

తే. గానియితరులుతాదృశుల్ గారనంగ, నర్థసంపదతోడవిఖ్యాతసుకృత
సంపదలనంతములుగాఁగసంగ్రహించు, వైశ్యులుండు సురపురవరమునందు. 65

సీ. జన్మస్థలంబునిర్జరశిఖామణిసుమగంధావాసితంబైనహరిపదంబు
పైదోడుప్రకటధూర్జటిజటామకుటరంగదభంగనిజభంగగగనగంగ

వ. మఱియు బ్రష్టజ్ఞానసూచనాసమర్థుండు గాఁగలవాఁడని బ్రహ్మానునామకుండును, ఋశ్యమృగచిహ్నితకేతుండు గాఁగలుగుటంజేసి ఋశ్యచిహ్నుండునని గురుజనంబులు నామనిర్దేశంబుచేసి రక్కుమారుండు శరత్సమయశుక్లపక్షహిమకరుచందంబున నహరహః ప్రవర్ధమానుండై క్రమంబున జననీజనకమనోరథసాఫల్యంబైన బాల్యంబును స్వబంధుజననయనానందశరీరసుకుమారంబగు కౌమారంబును నతిక్రమించినయనంతరంబ.

సీ. ముఖచంద్రమండలంబునకు నూనూఁగుమీసపుఁజాలు సహజలాంఛనము గాఁగ
నమరువక్షఃకవాటమునకు నేవళంబులు కుందనపుఁదీఁగె మోడి గాఁగఁ
జెక్కుటద్దములకుఁ జెలువంబుమీఱిన చిఱునవ్వు తేఁటక్రొంజికిలి గాఁగ
సరసమౌకచనీలజలదంబునకు నవతంసదీధితితటిద్వల్లి గాఁగ
తే. నలజయంతుని చందంబు నలుని సొబగుఁ, జందురుని మేలుఁ గందర్పుచక్కఁదనముఁ
దనకు సరిసేయఁదగిన సౌందర్యమహిమ, నతఁడు చెలువారె నవయౌవనాగమమున. 80

సీ. కనుమెఱుంగులు తళుక్కున నేమఱించుచూపులకు గుండియలు జల్ జల్లుమనంగ
నరుదుగా నాభిముఖ్యమునొందు మోముకు వాలుఁగన్నవలు దక్కొలుపడఁగ
జెలికాండ్రతో నాడుపలుకుల చేవినులొగి వశ్యమంత్రప్రయోగమందఁ
బ్రతిలేని రూపసంపదఁ జిక్కి తలఁపులు సుడివడ్డగతిఁ జుట్టిచుట్టి తిరుగ
తే. నందుఁ గొనరాని మ్రానిపండైనయతని, బ్రభుతచే నూర్పులూష్మ దీర్ఘత వహింపఁ
గొలువునకు వచ్చువారకన్యలక యోగ, విరహ మొదవించెఁ ద్రపావిభ్రమంబు 81

తే. వాలుఁజూపుల చేతనివాళులొసఁగి, ప్రమదజలముల నర్ఘ్యదానములొనర్చి
యెలమి భావంబు లుపహారముగఁ జేసి, వనితలు భజింతు రిష్టదైవముగ నతని. 82

మ. తరుణుల్ వానివిలాససంపదకు నాంతర్యంబునం జొక్కి త
త్పరిరంభానుభవంబుఁ గోరుచు విధాతా వీనిమజ్జీవితే
శ్వరుగా నేటికిఁ జేయఁడైతి ననుచున్ సంతాపముం జెందును
స్స్మరుగాడ్పుల్ విధికంగదాహ మొదవించున్ మండువేసంగిరైయె. 83

ఉ. బింబము మోవి సంకుప్రతిబింబము కంఠము తారకాధిరా
డ్బింబము మోము సన్ముకురబింబము లాదరహాసపుంగపో
లంబులు యట్లనందనకళానిధిముఖ్యులఁ జూతుమేకదా
శంబరవైరినందనుని సామ్యము గా వదియింపఁ బోలునే. 84

ఉ. సాహసధైర్యబాహుబలసంపదచేఁ జెలువొందివాహనా
రోహణహేతిధారణనియోగతఁ దనర్చినవో విభూతిశే
షాహిగతిన్ జెలంగి జగదాదరణీయగుణాభిరాముఁడై
యాహరిపౌత్త్రుఁ డొప్పెఁ దనయభ్యుదయంబు సదాభివృద్ధిగాన్. 85

వ. అంత. 86

చ. ఆతనికి మేనమామసుతయైతగు రుక్మినృపాలపౌత్రి యం
చితసుమకోమలాంగి సరసీరుహపత్రవిశాలనేత్ర ని
ర్జితకలహంసయాన మదజితస్ఫురకుంభసమానవర్తులో
న్నతకుచ రుక్మలోచన ప్రసూనవనంగశరోపమానయై. 87

గీ. బంధుజీవమయ్యె బంధుజీవంబువి, యధరమునకు బింబమధరమయ్యెఁ
దమ్ములయ్యె నాచుఁదమ్ములఁ గనికొమ్మ, యడుగులకును జిగురులడుగులయ్యె. 88

సీ. కట్టెఁడి వగను జేకట్టుకులోనయ్యె విరసభావంబులై విద్రుమములు
ప్రత్యహంబును గళాభంగమయ్యెను దామసప్రకాశతను నక్షత్రగణము
పగలు మించుటవిదేశగతంబులయ్యె రాజావమానమున రథాంగకులము
కాఁక దెచ్చుక తుదిలోఁ గవై పలుమాఱుఁ బ్రహారణంబులఁ జెందెఁ బసిఁడికమ్మి

తే. రమణి యధరనఖస్తనాంగములతోడి, ప్రాతిపక్షికమున నివి భంగపడియె
నట్టియార్వైరమున బలవంతుతోడి, సాటికిఁ బెనంగుటెల్ల నిష్ఫలము గాదె. 89

సీ. శాతకుంభమునకుఁ జాంపేయమునకుఁ దానను గుణంబగుఁ గాంచనాంగి యనుట
కంజాతమునకును గైరవంబునకుఁ బ్రియంపదంబు మహోత్పలాక్షి యనుట
శక్రోపలమునకు జలధరంబునకును వినయోక్తి ఘననీలవేణి యనుట
కలహంసమునకు శిఖావళంబునకు హితాలయము మండజయాన యనుట

తే. యుభయభావంబులతిన యందునికి సార్థ, కముగ నిట్లంటు చతురతకల్పనాంశ
లందువలసిన యట్లందురనఁగ నిమ్ము, వారికెమ్మి నిరంకుశుల్ గారె కవులు. 90

వ. ఇవ్విధంబున నంబ్రిభూతవయస్సుమయై యున్న రుక్మలోచనను వివాహంబు సేయ
నుద్యోగించి తత్ప్రపితామహుండైన భీష్మకనృపాలుండును దక్కినవారలును సు
హృజ్జనులతో నాలోచించుచు. 91

ఉ. ఈయలినీలకుంతలకు నీడును జోడును నైనవల్లభుం
డేయెడఁ గల్గునో యనుచు నెంతయు నక్కఱతో విచారముల్
సేయుచు నుండి బంధువులచే ననిరుద్ధుని రూపసద్గుణ
శ్రీయుతుఁ గా నెఱింగి తమచిత్తముల న్ప్రమదంబు నిండఁగన్. 92

క. నెనరంటిన చుట్టఱికం, బును గులమును గుణము రూపమును విద్యధనం
బును బ్రాయము గలిగినవరుఁ, డౌనఁ గూడుట కన్యభాగ్యయోగమునఁ గదా. 93

వ. అని విచారించి ద్వారవతీపురంబునకుఁ దగువారలం బంపుచు. 94

క. శ్రీమత్సమస్తసద్గుణ, ధామాంచితకీర్తి నెన్నఁదగు వసుదేవ
స్వామికి భీష్మకభూప, గ్రామణి తా మ్రొక్కి సేయఁగలవిన్నపముల్. 95

క. క్షేమం బిక్కడ మీపరి, ణామము వ్రాయంగవలయు నా పౌత్రుని పు
త్రీమణి నిరుక్మనయనా, కోమలి ననిరుద్ధునకును గూర్పఁగవలయున్. 9

వ. అనిశుభలేఖలంప విని హర్షముమాకునవశ్యమంచుఁ గ్ర
క్కునఁ బ్రతిలేఖలంపి యనుకూలపుఁలగ్నము నిశ్చయించిచ
య్యనబలకృష్ణముఖ్యులురయంబసుహృచ్చతురంగయుక్తులై
యనుపమవాద్యఘోషముదిగంతములందుఁ బ్రపూరితంబుగాన్. 97

సీ. కుండినపురికి నేఁగుటయు వైదర్భులెదుర్కొని వారలఁదోడితెచ్చి
విడుదులవిడియించి వివిధవస్తువ్రాతసామగ్రి నడపించి సంభ్రమమున
లగ్న వేళకుమంగళస్నానయుతులైన పెండ్లికుమార్తెకుఁ బెండ్లికొడుకు
కెలమితో బాసికంబులుగట్టి కంకణబంధముల్ గావించి ప్రాజ్ఞులైన
తే. విప్రముఖ్యులఖండోక్తవేదరవము, చెలఁగనుచితప్రయోగముల్ సేయుచుండి
రపుడు తెరవట్టి చాటునకతివఁ దోడి, తెచ్చిరిపదాంగదధ్వనులచ్చుపడఁగ. 98

చ. విచికిలగంధియున్ విభుఁడు వేడుకతోఁ దెరరెండువైపులన్
రుచిరకటాక్షపంక్తుల మెఱుంగులు నిండఁగ నిల్చిరయ్యెడన్
బ్రచురతరానురాగరసబంధురతం దెరచీరదూఱిపా
ఱుచుహృదయాబ్జముల్ మొగమెఱుంగని చుట్టఱికంబు సేయఁగాన్. 99

క. గ్రక్కునఁ దెరవాపుటయుఁ ద, ళుక్కున వెలుఁగొందె మృగవిలోచనముఖస
మ్యక్కాంతి మెయిలుదొలఁగినఁ, జక్కఁగఁ జెలువొందుపూర్ణచంద్రుండనఁగన్.

ఉ. బంగరుపళ్లెరంబులను బ్రాఁడిగనించినముత్తియంబులు
పొంగుచుహస్తయుగ్మములఁ బూర్ణముగాఁ బలుమాఱు ముంచుచున్
రంగుగనొక్కరొక్కరిశిరంబుపయిం దలఁబ్రాలువోసిర
య్యంగమరీచివన్యమణులై దిగుపాఱఁగ నవ్వధూవరుల్. 101

క ఈవిధమున సుముహూర్తము, గావించి వివాహవేదికాస్థలమునకున్
రావించిరపుడు పంచమ, హావాద్యధ్వనులు బహుళమై మొరయంగన్. 102

క చెలిపాదము చెలువుఁడు కర, జలజంబునఁ బట్టి నడపె సప్తపదంబుల్
పొలయలుకదీర్పునాఁటికి, యలవడునని వావిరైనయతివలునవ్వన్. 103

వ. తదనంతరంబ ప్రధానహోమాదికంబులైన వైదికలౌకికప్రయోజనంబులు నడపి వివిధవిధభక్ష్యభోజ్యాదిపదార్థంబులు సకలజనసంతోషంబుగా భోజనోత్సవంబు గావించి రందు 104

మ. పరమాన్నంబులుఁ బిండివంటలును సూపంబుల్ గమాయించు పం
డ్లరసంబుల్ మధురామ్లశాకములు బెల్లం బాజ్యమున్ దేనె క
ప్పురపుం బోయము మీఁగడల్ పెరుగులుం బప్పుం గాయలున్ మున్నుగాఁ
బరిపూర్ణంబుగ నారగించిరను వొప్పం బెండ్లివారందఱున్. 105

సీ. చెలిపయోధరకుంభములు దాఁచుకొన నేల ఘనమయ్యెఁ దృష్ణ చేకొనఁగ నిమ్ము
లతకూనమధురలీలాధరఫలరసంబులు చాల నభిలాషఁ బొడమఁ జేసె

నలివేణినీచేతి యతిరసరుచిరస జ్ఞానందమయ్యె నేమనఁగవచ్చు
రాకేందుముఖి వినుమాకారమంత చక్కనిదెన్నఁడెఱుఁగముకన్నులాన
యనుచుభోజనసమయంబులందుభావ, గర్భితములాడుసరసులకాంతతొల్లి
ననుభవింపుఁడుకొదవలేదనిసమర్థ, వక్తలై బోనకత్తెలు భుక్తులిడిరి. 106

శా. తాంబూలంబులువారికేళకదళీ ద్రాక్షాదినానాఫలౌ
ఘంబుల్ చంపక మల్లికాదిసుమనఃకస్తూరికాగంధసా
రంబుల్ శర్కరలిక్షుఖండములువస్త్రంబుల్ సువర్ణంబు నె
య్యంబేపారఁగఁబంచిపెట్టిరిజనంబానందమున్ బొందగాన్. 107

వ. ఇవ్విధంబున. 108

భుజంగప్రయాతము.

వివాహప్రయత్నంబువిధ్యుక్తరీతిన్, నివర్తించిప్రౌఢాబ్జనేత్రల్ నిషేకో
త్సవారంభమున్ ప్రేమసంధిల్లఁజేయన్, నవోఢారతుల్ మోహనంబైచెలంగెన్. 109

తే. గంధమాల్యాదివాసనల్ గ్రమ్ముకొనఁగఁ, దోడుకొనివచ్చిరప్పుడాతోయజాక్షి
సరసుఁడున్నట్టికేళికాసదనమునకు, బలిమిచేనేర్పుచేతనుబద్మముఖులు. 110

ఉ. ఎవ్వరికోసమీపగలకేమియుఁ గన్ బదమంచు నెచ్చెలుల్
నవ్వుచుఁద్రోచిపోవుటయునాథునిచెంగటనిల్చియుండెఁ దా
నివ్వలనవ్వలన్ దొలఁగనియ్యక మన్మథుఁడానవెట్టి న
ట్లవ్వనజాక్షి సిగ్గుబరువానినరీతిశిరంబు వాంచుచున్. 111

ఉ. శయ్యకుఁజేరఁదీసిపతిసారెకువేఁడఁగనించుకైన మో
మియ్యకగుబ్బలంటుకొననియ్యకనిష్ఠరతిన్ రమింపఁ గా
నియ్యకయెంతసేసెనలయించినపిమ్మట సౌఖ్యదాయకం
బయ్యెనునారికేళఫలపాకములౌఁగదకన్యకారతుల్. 112

తే. విభునితమకంబుతో నిట్లువెలఁదిసిగ్గు, పోరువెల్లనువట్టియార్వేరమయ్యెఁ
దుదనిలువలేకగొందులుదూఱియుండెఁ, గాననబలాశ్రయమునభంగముఘటించు.

వ. తదనంతరంబ. 114

సీ. అధికప్రమోదత్వసంశిథిలనీవీబంధమభిముఖకుంచితాస్యాంబుజాత
మాలస్యకరగృహీతాంచితకుచకుంభమనురాగరసనిగూఢాంతరంగ
మాయాసలబ్ధబాహాలతాపరిరంభమాకుంచితభ్రూయుగాభిరామ
మామోదబాష్పధారాపూరితాంబక మలఘుసీత్కారమోహనసనినాద
తే. మచిరసంభూతమదనతోయప్రవాహ, మవగతోష్ణాంగజాతఘర్మాంబుకళిక
మతిపరవశజనితనిద్రాభిలాష, మగుచునయ్యెంతిప్రథమసమాగమంబు. 115

క. ఆమోదంబొనరింపఁగ, నామోదము విరియుఁబోలె నైక్యస్థితితో
దామోదరపౌత్త్రుఁడును, బ్రేమోదయహృదయుఁడగుచుఁ బెనఁగెన్ రతులన్. 116

వ. తదనంతరంబ యాదవసమూహం బవ్వధూవరులం దోడ్కొని కతిపయప్రయాణంబుల ద్వారవతీపురంబునకుంజని యథోచితసుఖంబులనుభవింపుచుండిరయ్యనిరుద్ధుండును.

చ. విలసితలగ్నవేళఁ గడువేడుకతో గృహప్రవేశ మిం
పలరఁగఁ జేసి యవ్వనరుహాననఁ గూడి యతండు ప్రేమచే
సలలితకేళికాననములసారససారసరోవరంబులం
జెలువగురత్నగేహములఁ జిత్తమురంజిలఁగా రమించుచున్. 118

సీ. కేలనంటఁగరానిగిలిగింతచేమాఱు పెనఁగుటలోక కొన్ని దినములందు
నేమిచేసినఁగానిహితముచేసుకసమ్మతించుటలోక కొన్ని దినములందుఁ
జవుసీతిబంధవిశ్రాంతిమార్గములన్ని దెలిసికూడుట కొన్ని దినములందుఁ
దానపైకొనిసురత ప్రౌఢిఁ దమిదీర నెనయుటలోక కొన్ని దినములందు
నగుచు నారుక్మనయనాసమాగమంబు, తనమనంబునకంతకంతకుఁ బ్రమోద
రసముకొలుపంగ గాఢానురక్తినుండె, రసికశేఖరుఁ డారతిరాజసుతుఁడు. 119

వ. అని శుకుండు పలికె ననినం బ్రమోదహృదయులై శౌనకాదులు సూతుం గనుంగొని యయ్యనిరుద్ధుని విహారంబెవ్విధంబునసుండె నటమీఁదటివృత్తాంతంబుఁ దేఁటపఱుపుమనుటయును. 120

చ. వరవరదానశీలమదవారణవారణకృజ్జలాటభీ
కరకరచక్రజన్మలయకారణకారణనైజలీలసా
దరదరహాసదుష్టరిపుదారుణదారుణకోటితేజభూ
ధరధరదుగ్ధసాగరసుతానవతానవభోగసంగమా. 121

క. నిలయీకృతవైకుంఠా, బలవద్రిపుభయదశౌర్యపటుతాకుంఠా
కలితరుచికంబుకంఠా, సలలితలక్ష్మీప్రసంగజనితోత్కంఠా. 122

మాలిని. మునిహృదయనివేశా మోక్షదానప్రకాశా
వినుతగగనకేశాపీతసంసారపాశా
సనమునిజనిదేశా చారువక్షఃప్రదేశా
మనుజచరవినాశా మంగళాద్రిస్థలేశా. 123

గద్య. ఇది శ్రీమంగళాచలనృసింహకృపాప్రసాదసంప్రాప్తవిద్యావైభవ కనుపర్తిరాయనమంత్రితనూభవసుజనహితకృత్యనిత్య యబ్బయామాత్యప్రణీతంబైన యనిరుద్ధచరిత్రంబనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

అనిరుద్ధచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

రమణీహృదయంగమ
చారుతరశ్యామలాంగసమలంకృతమం
జీరకటకాంగుళీయక
హారాంగదవలయమంగళాచలనిలయా. 1

తే. అవధరింపుము శౌనకుండాదియైన, మునివరేణ్యులతోడ నిట్లనియె సూతుఁ
డాపరీక్షిన్మహారాజు నాదరమునఁ, జూచి విజ్ఞాననిధియైన శుకుఁ డుపలికె. 2

మ. పరిఖాగాధకబంధసంవృతమహాప్రాకారభాగంబు గో
పురకంఠీరవరూపపాటవపరాభూతేంద్రనాగంబు భా
సురవిస్తారమణిప్రకీర్ణకిరణాంశువ్యాప్తదిఙ్మండలం
బరిసంత్రాసకరంబు శోణపుర మొప్పారున్ ధరామండలిన్. 3

శా. బాణుం డుద్ధతసత్వనిర్జితజగత్ప్రాణుండు సాతత్యశ
ర్వాణీవల్లభపాదపద్మభజనారంభప్రవీణుండు గీ
ర్వాణవ్రాతమనోభయంకరధనుర్బాణుండు సంగ్రామపా
రీణుండప్పుర మేలుచుండు విజయశ్రీవైభవాక్షీణుఁడై. 4

తే. తనసహస్రభుజాబలోద్ధత్యమహిమ, నేఁచి ముల్లోకములయందు నెదురులేక
బలితనూభవుఁడైనయబ్బాణదైత్యుఁ, డుగ్రశాసనుఁడై యుండి యొక్కనాఁడు. 5

వ. భవానీమనోహరుండగు హరుం డఖండతాండవకేళీరతుండై ముఖరితమృదంగంబును,
రణితోపాంగంబును, సంగీతప్రసంగంబును, బరితోషితాశేషభూతాంతరంగంబును న
గు నృత్యరంగంబున దశప్రాణాత్మకంబును, మూర్తిత్రయకళారమ్యంబును, లఘుగు
రుప్లుతసమేతంబును, దకతకధికతకముఖశబ్దబంధురంబును నగు ధ్రువమఠ్యరూపక ఝం
పాత్రిపుటాటతాళైకతాళ సింహానంద చంచుపుటాదితాళంబుల జతులు కడకట్టుకె
మురికళాసికల ద్రుతమధ్యవిళంబకాల పరిమాణంబుల దండలాపక కుండలిప్రేరణీప్ర
ముఖమార్గంబుల రంగరక్తులు వహింప నాట్యంబు సలుపు నవసరంబున భరతకళాధురీణుం
డగు బాణుం డావజం బౌరజంబునం బుచ్చుకొని శ్రుతిప్రమాణంబు నిలిపి తకధిమికిట
శబ్దాక్షరసముచ్చారితముఖుండగుచుఁ గరప్రహారంబులం జిత్రవిచిత్రంబులై చెలంగు
తాళవ్యాప్తులు ఘుమంఘుమాయమానంబై నాదబ్రహ్మంబు జనియింప హృదయారవిం

దంబున కానందసంపాదకంబై నెఱయ మొఱయించిన నప్పరమేశ్వరు నాట్యంబు
జగన్మోహనంబై ప్రవర్తిల్లినప్పుడు. 6

ఉ. బాణుని వాద్యవిద్యకు ననారతముదంబునఁ బొంది శాంకరీ
ప్రాణవిభుండు మెచ్చి తిదయన్ వరమిచ్చెద వేఁడుమన్న గీ
ర్వాణవిరోధి నానగిరివాకిటఁ బారిషదాళితోడ శ
ర్వాణియు నీవు భక్తజనవత్సల కావలియుండవే కృపన్. 7

తే. అనుచు మ్రొక్కినఁ గరుణించి సాంబశివుఁడు, దానవేంద్రుని పట్టణద్వారమునను
గాపురంబుండె నిది లఘుకార్యమనక, యెంత సులభుండు పార్వతీకాంతుఁడహహ. 8

తే. ఏమహాత్ముని మహిమ బ్రహ్మేంద్రముఖ్యు, లెఱుఁగఁగాఁ జాలరట్టి సర్వేశ్వరుండు
నిజపురద్వారపాలుఁడై నిలువ మెలఁగె, నౌర వానిది గాక భాగ్యాతిశయము. 9

లఘుస్రగ్ధర. ఆలీలం బూర్వదేవుం డతులదశశతోదగ్రదోర్దండహేతి
జ్వాలాదందహ్యమానస్వరధిపశిఖివైవస్వతక్రవ్యభుక్కీ
లాలాధ్యక్షాదిదిక్పాలకగణహృదయశ్లాఘ్యవైక్రమ్యలబ్ధ
త్రైలోక్యప్రాభవుండై తనరె భువనసాధారణస్ఫూర్తితోడన్. 10

క. సురవైరి మఱియుఁ గొన్నా, ళ్లరుగఁగ నొకనాఁడు మదనహరుఁ బొడగని త
చ్చరణమునకు నతిభక్తిం, బరిణతులొనరించి వినయభాషాపరుఁడై. 11

మ. గిరిజామానసహంసహంసవరయోగిధ్యేయ చిద్రూపరూ
పరుచిశ్రీజితముక్తముక్తభుజదర్పవ్యాఘ్రదైత్యేంద్రయిం
ద్రరమావల్లభమిత్రమిత్రరజనీరాట్చక్రచక్రాబ్జసుం
దరరేఖాకరపద్మపద్మశరభానాశంకరాశంకరా. 12

వ. అని బహుప్రకారంబుల స్తోత్రంబు గావించి యిట్లనియె. 13

క. లోకములెల్ల జయించితి, సౌకర్యము గాఁగ సకలసౌభాగ్యంబుల్
చేకొంటిఁ గీర్తి నొందితి, నీకారుణ్యమునఁ జేసి నీలగ్రీవా. 14

ఉ. ఆహవభూమి మామకసహస్రభుజాబలతీవ్రధాటికిన్
సాహసలీలతో నెదిరి శౌర్యముఁ జూపఁగఁ జాలినట్టియ
వ్యాహతవిక్రమాఢ్యుఁ డొకఁడైనను లేఁ డొక నీవు దక్క హా
లాహలలాంఛనాంచితగళా పరిరంభితసర్వమంగళా. 15

ఉ. ఆతతవైరివీరసముదగ్రకరోద్ధృతహేతిభూతసం
ఘాతవిముక్తరక్తజలకాంతులు కంకణపద్మరాగసం
జాతమరీచులం గలయ సంగరకేళి ఘటింపఁ జేసినా
చేతులతీఁట కౌషధము సేయఁగదే రజతాద్రిమందిరా. 16

వ. అని ప్రార్థించుచున్న యద్దోషాచరు భాషణంబులకు రోషించి శేషభూషణుం డిట్లనియె.

క. నాయంతవానితో నని, సేయం గలిగెడును నీదు చేతుల బరువున్

జాయుభవదీయకేతన, మేయెడఁధరఁగూలునపుడుహీనవివేకా. 1

వ. నిర్విచారుండవై యుండుమన్నయానతిచ్చిన బలినందనుండు డెందంబున నానందంబు
నొందుచు నందివాహనునకుం దండ వందనంబులాచరించి మరలి నిజమందిరంబునకేతెం
చియాత్మీయశ్రేయోహాని హేతు భూతంబైనకేతుపాతంబున కెదురుచూచుచు నీచాః
కలహమిచ్ఛంతి యనువచనంబునకు నగ్రసాక్షియై యుండె నంత. 19

ఆ. ఆతనికూర్మికూఁతురందంపుబిత్తరి, ముద్దుగుమ్మభువనమోహనాంగి
కుందనంపుబొమ్మసుమకోమలియుషా, కన్యయనఁగనొప్పుకమలనయన. 20

ఉ. ముద్దులమాటలున్ జిఱుతమోముననున్ననిలేఁతచెక్కులున్
గొద్దిగనున్న నెన్నడుముకూఁకటికందకఫాలపట్టికన్
విద్దెముసేయుముంగురులువిప్పగుఱెప్పలగొప్పకన్నులున్
బ్రొద్దొకవింతయైయమరెఁబుష్పసుగంధికిబాల్యవేళలన్. 21

సీ. అరవిందములుమన్మథాస్త్రంబులైనట్లువాలుఁగన్గొనలగ్రొవ్వాఁడివోడమె
హరినీలములుపేరులైనచందముననించుకలైనకురులుపెన్సోగలయ్యె
వీణాశ్రుతులుమేళవింపైనవగముద్దుపలుకులుప్రౌఢసంపదవహించెఁ
గనకంపుఁగణికకుందనమైనరీతిఁజాయలమేనునిండుతేపలవహించె

తే. నిమ్మపూపలుమిడిరిఫలమ్ములైన, గతిఁజనుఁగుబ్బనిగిడిపొంకమువహించె
బంధుజీవాధరయతీతబాల్యయగుచు, నిండుజవ్వనముననొప్పుచుండునపుడు. 22

మ. కలవాక్కీరహయంబుగల్గుమకరీకస్తూరికాపత్రస
ల్లలితాంకంబునితంబబింబపటులీలాచక్రమాలోకనాం
చలబాణౌఘముభ్రూలతాయుగమహాచాపంబునై శోభిలన్
జలజాతాననవిగ్రహంబురతిరాజస్యందనప్రక్రియన్. 23

ఉ. తేనియలొల్కుమోవియును దియ్యనిమాటలుఁబువ్వువంటినె
మ్మేనునుముద్దుఁజెక్కులును మెచ్చులుఁగుల్కెడుగుబ్బచన్నులున్
మీనులవంటికన్నులునుమిక్కిలియైనపిఱుందుసన్నపుం
గౌనునొయారపున్నడపుఁగల్గివెలుంగుమనోహరాంగియై. 24

తే. ఒఱపుగలచందురునిచందమోముమోము, నలరశైవాలలీలఁజెన్నారునారు
పరిమళముగుల్కుకప్పురంపుఁబలుకుపలుకు, కలికిరాజమరాళసంగతులుగతులు. 25

సీ. ఘనసారమునుసారఘనమునాక్షేపించుఁ గలికిపల్కులయింపుకచముసొంపు
పద్మరాగమురాగపద్మమునదలించు రమణంపుమోవిపాదములతీఱు
మృగమదంబునుమదమృగమునుహసియించుఁగాయంపువలపుకన్దోయిమెఱుఁపు
ఖరనాగమునునాందవరముఁజుల్కఁగఁజేయునవకంపునూఁగారునడలతీరు

చక్రసామ్యతవెలయుకుచంబులందు, సామ్యచక్రతఁదగుపుక్కసప్పఁబిఱుందు
రూఢినారోహిణియుఁనవరోహిణియుఁగ, నెలతచెలువంబుసారెవర్ణింపఁదగును 26

చ. మలయజగంధిబిత్తరపుమాటలుపీనులుసోఁకినంతనే
చిలుకలుపల్కినట్లువిలసిల్లువసంతపువేళఁగోవెలల్
చెలఁగినయట్లుకిన్నరలుచిత్రవిధంబునమీటినట్లువీ
ణెలుమొరయించినట్లుమదినిండుఁబ్రమోదరసప్రవాహముల్. 27

ఆ. ఇరులుసిరులుదొరలుకురులుతియ్యఁదనంపుఁ, దీవిఁదీవితావికావిమోవి
కులుకులొలుకుపలుకుమెలఁకువసుమచాపు, తూపురూపుమాపుచూపుకోపు. 28

చ. కొలుకులకెంపుసొంపురహిఁగుల్కెడుతారలనీలిమంబుక
న్బెళుకుమెఱుంగులుంగలసిపెంపమరెన్హరిణాక్షిచూపుల
వ్వలదొరముజ్జగంబుగెలువన్నవచూతదళంబుమేచకో
త్పలమరవిందమొక్క మొగిఁబట్టిప్రయోగముసేయుకైవడిన్. 29

సీ. మునుకారుననుకారుకొనిమీరుఘనచారుతనుమారుకొనికేరుఁదగుణికురులు
నలకుందములయందములచందములుముదములఁనొందఁగాఁజేయుఁజెలిరదాళి
తెగరానివగమేనితొగరేనిజిగిఁబూనితగుదానిసొగసైననగుమొగంబు
వెలపెంపువెలయింపుకళగుంపుచుఱుకింపుబలుదింపుఁదలపింపుఁబణఁతిమోవి

తే. సింగములభంగములనొందఁజేయునడుము, కీరములదూరములదొలఁగించుబలుకు
జక్కవలఁదక్కువలఁజేయుఁజన్నుదోయి, ముదితరూపంబుత్రిభువనమోహనంబు.

సీ ఇంపుసొంపులగ్రుమ్మరింపుమాటలువీణపలుకులకత్తురాభ్యాసమొసఁగు
మందంపునడపులుమాయూరగతులకుఁబఱుమాఱుతిన్ననిఘణితిఁజూపు
సరసంపునాసిక సంపెంగమొగ్గలకెక్కువతక్కువల్చక్కదిద్దుఁ
జొక్కంపుగుబ్బలుజక్కవకవకు దిట్టతనం బుపదేశమిచ్చు

తే. హొంతబాడుటవనవిహారోత్సవంబు, సలుపుటయుఁబుష్పవితతివాసనలుగొనుట
నెతిసరసిఁగ్రీడలాడుటనెపములుగను, నతనిసౌందర్యమింకనేమనివచింతు. 31

క. ఇటువంటియవయవంబుల, నెటువంటివిలాసవతులనెనసేయఁగరా
నటువంటివగనురజనీ, విటువంటిమొగంబుగలిగివెలఁదుకయొప్పెన్. 32

ఉ. మేరుగనుష్కదేవిస్వరమేళకళానిధిదత్తిలంబుభాం
డీరముకోహళీయ్యకము తీవిగఁ గావ్యమునాటకంబలం
కారముశాస్త్రిముల్ మొదలుగాఁబటియభ్యసనంబొనర్చిశ్రీం
గారపువిద్యలద్దనుజకన్యకకున్బరమానురక్తయై. 33

ఆ. ఆడఁబాడనేర్చియభినయింపఁగనేర్చి, సరసకవితచెప్పఁజదువనేర్చి
బాణదనుజపుత్రిబాలికయయ్యును, సకలకళలయందుజాణయయ్యె. 34

వ. అంత నితాంతకాంతి కాంతవనాంత లతాంత పరిమళాక్రాంత దిశాంతంబైన వసంతంబు ప్రవేశించె. 35

సీ. శ్రీయుతారామరామాయౌవనప్రాప్తి సంభోగరతమనస్సౌఖ్యరాశి
యువనవోఢాత్రపాప్రవణకుట్టాకంబు సద్విజానీక వాంఛాఫలంబు
ప్రోషితభర్తృకాయోషిద్వ్యథామూల మనుపమయోగిధైర్యచ్ఛిదంబు
భాసురతరశరద్వ్యాసరసాగంబు జాతికళాసముచ్చాటనంబు
తే. నగుచువర్ణింపయోగ్యమైయతిశయిల్లె, వివిధసుమబృందనిష్యందనవమరంద
బిందుసందోహపానమిళిందసుంద, రాగమంబైనయవ్వసంతాగమంబు. 36

తే. దండిమీఱంగఁదరువులనుండిమిగులఁ, బండిరాలినస్థలినిండిదళము
లమరెవనలక్ష్మిమాధవాగమనవేళ, నడుగులకుఁబఱపించినమడుఁగులనఁగ. 37

చ. వలపులవేల్పుకైదువులుపాంథజనంబులపాలియగ్నికీ
లలుచెలువొందుకోకిలకులంబునకాఁకటిపంటకోల్చురా
సులువనలక్ష్మిమేనఁబొడసూపెడురాగరసాంకురంబులిం
పలరెడుకాంతులంగిసలయంబులుతోఁచెననోకహంబులన్. 38

క. సుమనోవిరాజితంబై, యమరనగస్ఫూర్తిఁదనరియారామంబుల్
సుమనోవిరాజితంబగు, నమరనగస్ఫూర్తిఁదనరెనభిరామంబై. 39

తే. సద్విజాళిప్రసంగంబుసరసతరము, ప్రణవవిస్ఫూర్జితముబీజబంధురంబు
పల్లవాలంకృతముఫలప్రదముసైన, యాగమస్థితినొప్పెసర్వాగమములు. 40

సీ. అనిలోపదేశనాట్యక్రీడఁదగులతాబింబోష్ఠులకుసరిపెనలొసంగ
నింపుసొంపులఁబొడునెలతేఁటిబయకాఱులకువన్నెమీఱునీలములొసంగెఁ
గైవారములుసేయుకలకంఠకులవందిబలగంబునకునుమావులనొసంగ
ఫలరత్నములనారతులొసంగుభూజపురంధ్రిజనులకంబరములొసంగెఁ
తే. దనవదాన్యచమత్కృతిజనులుపొగడఁ, దనవిలాసంబుభువనమోహనముగాఁగ
విభవసంపన్నుఁడైవనవిఖ్యాతిసలిపె, మాధవుండువనీరమణీధవుండు. 41

తే. శుకభరద్వాజముఖసద్విజకులరక్షఁ, దనరిసుమనస్సమూహవర్ధనమొనర్చి
ఘనతరాగమవేద్యుఁడైవినుతిఁగాంచె, మహితవనవాసలీలలమాధవుండు. 42

వ. అట్టివసంతకాలంబునందు. 43

క. నాళీకముఖియుషాంగన, యాళీజనసహితయగుచునలికోకిలకీ
రాళీనినాదశోభిత, కేళీవనవాటియందుఁ గ్రీడయొనర్చెన్. 44

సీ. చెలువంపుఁజిగురుటాకులుపాదములుగాఁగననకంపురంభలూరువులుగాఁగ
ఘనవాసనలునెమ్మేనితావులుగాఁగనొఱపైనలతలుబాహువులుగాఁగ
గజనిమ్మపండ్లుచొక్కపుఁగుచంబులుగాఁగఁగలకంఠరుతులువాక్యములుగాఁగ

తులలేనిమల్లెమొగ్గలుదంతములు గాఁగ సుమిళిందమాలికల్ చూపుగాఁగ
బల్లవితతమాలపాదపచ్ఛాయలు, సరసమైనవేణిభరముగాఁగ
నెన్నఁదగియెనప్పుడిందుబింబానన, యౌవనంబుఁబోలి యవ్వనంబు. 45

సీ. భూరుహావళులశృంగారభావములులోచనపఙ్క్తులకువికాసంబు నెఱపఁ
కలకంఠశుకశారికాకలరావంబురహిమించి కర్ణపర్వంబు సేయ
లలితచాంపేయపాటలకుందవాసనల్ నాసికంబునకు నానందమొసఁగఁ
నమృతోపమానంబులగుఫలరసములువెలయజిహ్వలకునువిందులొసఁగ

తే. గమ్మతావులుపయిపయిఁ గ్రమ్మివిసరు, చలువతెమ్మెరమేనులయలఁతఁదీర్ప
సారిదిపంచేంద్రియములకుసుఖము గాఁగ, వనవిహారంబుసలిపిరవ్వనజముఖులు. 46

సీ. అధరబింబాపేక్షనరుదెంచుచిలుకలద్దపుఁ జెక్కులజవాదితావులకును
వదనాంబుజములకై కదియుభృంగంబులుత్తంసచంపకసుగంధంబులకును
భుజమృణాళాసక్తిఁబొదువురథాంగముల్ సరసమందస్మేరచంద్రికలకు
హస్తపల్లవములకై డాయుకోయిలల్ ముద్రికాంకితరామమూర్తులకును

తే. జకితగతిఁ జెందిచెదరఁగఁ జంద్రముఖులు, చతురతఁ జరించిరప్పుడుచారుచరణ
చలితచామీకరాంగదఝుణఝుణంఝుణ, ఝంఝుణధ్వని చెవులకానందమొసఁగ. 47

వ. మఱియు నమ్మదవతీతిలకంబు కదంబ కాంచన కదలీ క్రముక కరవీర ఖర్జూర నారికేళ తమాలతిలక కురంటక మాధవీ ప్రముఖతరుషండంబులవలనం దిరుగుచు, వనమయూరంబులవెంబడినరుగుచు, మహీరుహంబుల నామూలాగ్రంబు గాఁ బెనఁచి యల్లికొని యున్నలాలవంగ ద్రాక్షాదిలతావితానడోలాజాలంబులఁ నుయ్యాలలూఁగుచు, బొదరింట్లఁ డాఁగుచు, నసమంబులగుకుసుమరసవిసరంబులు వెసంగ్రోలిఝుంకారంబు సేయు మధుకరనికరంబులం జోపుచుఁ, బ్రసూనఫలభరితలై యున్న కొమ్మలకు జేతులం జాఁపుచు, స్వచ్ఛంబులైన కుసుమగుచ్ఛంబులును మార్దవనిలయంబులైన కిసలయంబులును మనోరథఫలంబులైన ఫలంబులును గోయుచు, దోహదవిశేషంబులు సేయుచు, శారికాకీరకలకంఠకపోతకరవప్రముఖ విహంగనాదంబులకుం బ్రమోదించుచుఁ, గ్రీడావిశేషంబులవినోదించుచు, గరకమలకలిత కాంచనకంకణకాంచీకలాపఘంటికానికరనూపురసంజనితఝుంఝుణారవంబువనదేవతామనోహరంబై చెలంగం జరియించుచుఁ దమలోన. 48

క. చూతముచూతముసుదతీ, వ్రాతమురా రమ్మ మధుకరప్రజగీతో
పేతముసుమసౌరభవి, ఖ్యాతము విరహిహృదయాభిఘాతముఁదలఁపన్. 49

క. కాంచనవర్జ్యముకువలయ, సంచారము మాధవప్రసన్నతయును బా
లించుచువానప్రస్థతఁ, గాంచుమధువ్రతకులంబుఁ గంటివె చెలియా. 50

తే. పేరుకల్జాతులకునెల్లఁ బెంపుదఱుగ, సౌఖ్యమొదవెఁగుజాతివిజాతులకును
గాలకుటిలంబుఁ జూడుమా కంబుకంఠి, మాన్పనెవ్వరివశమమ్మమాధవాజ్ఞ. 51

చ. పలుమఱునీవుపంటఁబగఁబట్టినకైవడినిట్లుమొల్లమొ
గ్గలుచిదుమంగ నేలకసుగందనియీచిగురాకులెల్లఁ జే
తులకసిదీఱఁ గాఁగణఁగిత్రుంపఁగ నేటికిమానవమ్మొ
క్కలమువహించియిందుకొడిగట్టినదానవుమాన నేర్తువే. 52

వ. అనియివ్విధంబున సరససల్లాపంబులుసేయుచుఁ జంద్రకాంతోపలప్రకల్పితసోపా
నసముదయకూలంకషమధురజలతరంగచ్ఛటాసంచలితపద్మకైరవకల్హారవనవిహారమాణ
మరాళచక్రవాకబకసారసద్విరేఫమిథునసంసారంబైన కాసారంబుఁ జేరి జలక్రీడా
సక్తచిత్తంబులనమ్మత్తకాశినులు దత్తఱంబున విహరించుచు. 53

చ. జలములఁ జల్లులాడుచును సారసపఙ్క్తుల వ్రేటులాడుచున్
బలుమఱునీఁదులాడుచును బక్షికదంబముఁ దోలియాడుచున్
జలదలిమాలికామధురఝుంకరణధ్వనితోడలియ్యమై
కలసిలయప్రమాణములఁ గంకణనిక్వణముల్ చెలంగఁగన్. 54

వ. విహరించిరప్పుడు. 55

సీ. శంపాలతాంగులచరణకాంతులకుశేశయకదంబముతోడ సరసమాడఁ
దారుణ్యవతులమత్తఱులయందముతరంగావళితోడ సయ్యాటలాడ
విచికిలగంధులకుచపాటవముచక్రసంఘంబుతో నెకసక్కెమాడఁ
గలహంసగమనలకన్నులబెళుకులుమీనపఙ్క్తులతోడ మేలమాడ

తే. రాజవదనలవేణీభరములసొబగు, ప్రబలశైవాలలతలతోఁ బందెమాడ
బాలికాజాలజలకేళిలీలఁ జాల, శ్రీకరంబయ్యెనప్పయోజాకరంబు. 56

మ. కుచకుంభస్థలపాటవంబుదనరన్ గ్రొమ్మించుదంతచ్ఛటా
రుచులొప్పన్ గరపుష్కరాంతరసమారూఢాంబువుల్ మీఁదఁ జ
ల్లుచుఁ గ్రీడించిరితత్సరోవరమునన్ లోలేక్షణల్ మందమం
దచలద్ధ్యానములన్ మదద్విరదయూథస్ఫూర్తి వర్తిల్లఁగన్. 57

వ. అంత 58

చ. పొదివెపలించుమన్మథునిపుష్పశరంబులలీలనీలతో
యదమునతిక్రమించిపొలుపారెడుశంపలగుంపుసొంపుసం
పదఁ దెరవాసివచ్చుజిగిబంగరుజంత్రపుబొమ్మలట్లుస
మ్మదమున నెచ్చెలుల్ సరసిమధ్యము వెల్వడిరుజ్జ్వలాంగులై. 59

క. కేళీవిహారచేష్టలు, చాలించియుపాలతాంగిసరసాంబరభూ
షాలంకరణోజ్జ్వలయై, యాళీజనసహితముగగృహంబునకరిగెన్. 60

వ. ఇట్లుచనుదెంచి సరసాన్నపానగంధమాల్యాదిభోగంబులం బరితుష్టయైనాఁటిరాత్రి
తపనబింబోపమానతపనీయవిరచితకుడ్యంబును, మహేంద్రనీలోపలఖచితవృత్తస్తం

చి జృంభితంబును, వివిధవిచిత్రవాతాయనరేఖామనోహరంబును, గనకపంజరాం
తర నివాసశుకశారికానికరసతతసంగీతసాహిత్యవిద్యాప్రసంగతంబును, దాంబూల
చందనప్రసూనదానాద్యుపచారప్రయోజనప్రవీణచైతన్యసూత్రవిచిత్రకాంచన
పాంచాలికాలంకృతంబును, గంధకర్పూరకస్తూరికాప్రముఖపరిమళవస్తుసంతాన
వాసనాఘుమఘుమాయమానంబును, నిబిడతమఃపటలపరిహరణచణమణిగణదీపి
కావిరాజితంబును, నగునిజమందిరంబునందుఁ దరపణులఁదివిచిన వజ్రంబుకోళ్లను,
గోళ్లయందమరించినహరినీలంబులపట్టియలును, బట్టియలనలవరించి యల్లినపట్టుపట్టె
డయును, బట్టెడపయిం బఱచినహంసతూలికాతల్పంబును, దల్పంబుపై శిరశ్చరణ
పార్శ్వప్రదేశంబులకు నుపధానంబులుగా నుంచిన సూక్ష్మపుటంబుదిండులును, నుపరి
భాగంబున నలంకరించిన చిత్రచిత్రాభిరామంబగు చందువాపటంబునుం గలిగి మనోహ
రంబై వెలయు శయ్యాతలంబున శయనించి. 61

చ. అలకలొకింత జాఱి నిటలాంతముఁ గ్రమ్మఁగఁ దావియూరుపున్
జలువలు చల్లఁగా మెయినలందినగందము సన్నపల్వను
వ్వలుపముసుంగుపై నిగిడి వాసనలీనఁగ లోచనాంబుజం
బులు ముకుళించి యమ్ముగుదముద్దుగఁగన్ నిదురించుచుండఁగన్. 62

మ. కలలోనొక్కత్రిలోకసుందరశుభాకారుండు మాణిక్యకుం
డలశోభాంచితమందహాసరసవత్సుస్నిగ్ధగల్లద్వయీ
లలితాస్యుండు సుగంధబంధురసుమాలంకారనీలోపలో
జ్జ్వలధమ్మిల్లుఁడు కామినీహృదయపాంచాలుండు లీలాగతిన్. 63

సీ. తాంబూలరసరంజితంబైన కెమ్మోవి యానుచో మొనపంటనూనియూని
కుంకుమాంకితకుచకుంభముల్ గ్రహణంబు సేయుచో నఖపఙ్క్తిఁ జెనకిచెనకి
మకరికాకలితకోమలగల్లములముఖంబునుచుచోఁ జుంబనంబొసఁగి యొసఁగి
లలితభూషణచయాలంకృతాంగము నెదనలముచో మర్మంబులంటి యంటి
తే. కుసుమసాయకశాస్త్రానుగుణవిచిత్ర, బంధనైపుణి సురతప్రపంచసౌఖ్య
లీలఁ దనుఁ జొక్కఁ జేసి లాలించె ననుచుఁ, గలికి కలఁ గాంచె నాశ్చర్యకరముగాఁగ. 64

క. ఈలీలం గలలోపల, నాలోకింపంగఁబడిన యతఁడనిరుద్ధుం
డాలావణ్యనిధిన్ మను, హేలావతి వినియుఁగనియుఁ నెఱుఁగదు మదిలోన్. 65

వ. ఇత్తెఱంగున నక్కురంగనయన స్వాప్నికసంభోగసంజనితానందపారవశ్యంబును, ని
ద్రాపరవశత్వంబును నేకీభవింప సుఖశయనంబు గావించి కించిదవశిష్టయామినీచతుర్థ
యామసమయంబున శతపత్రంబులతోన నేత్రంబులు వికసింప నమ్మనోహరాంగుండు
తనకౌఁగిటనున్నవాఁడ కాఁదలంచుచు మేలుకాంచి పొడగానక గుండియ జల్లుమన ది
గ్గన లేచి శయ్యాతలంబునం గూర్చుండి నిద్రాముద్రాయమానంబులగు విలోచనప్రభాజా
లంబులు లోలంబులై కొలఁకులనలంకరింప నలువంకలం గలయఁ బునఃపునరవలోకనం

బు సేయు నవి భ్రాంతియు విస్మయంబును విచారంబును విషాదంబును విరహంబును నంత
రంగంబునం బెనంగొనన నంతకంతకు నతిశయంబు మోహావేశంబునఁ దదీయసౌందర్య
సౌకుమార్య విలాసహావభావంబులు పలుమారుఁ దలంచుచు నాజగదేకసుందరుండు
తనముందరం బొడగట్టిన ట్లైనం బట్టరాని తమకంబున బట్టబయలు కౌఁగిటం బట్టఁ
బోయి భుజలతాయుగంబునకు నప్రాప్తంబైన డెందంబు చిందఱవందఱయై నయనా
రవిందంబులందొరంగు నశ్రుజల బిందుసందోహంబ మందంబై ప్రవహింపన లవిగా
నిపరితాపంబున వేఁడి నిట్టూర్పు లొదవించుచు నిట్లని తలంచు. 66

ఉ. నిద్దురవోవు మన్న యెడ నిశ్చయమైన విధంబు దోఁపన
నొద్దికఁ జేరికూడి సుఖమొందఁగఁ జేసి భ్రమించినట్టి యా
ముద్దులుగుల్కు జవ్వనపు ముమ్మరపుం నెఱజాణ యెవ్వఁడో
పెద్దయు నాకె వానిపయిఁ బ్రేమ మనంబున నేమి సేయుదున్. 67

శా. ఆచక్రాందనమా వచోమధురిమం బా మందహాసామృతం
బా చాతుర్యము నా వయోవిభవమా హా మోహముం జేయదే
యే చంద్రాస్యలకైనఁ బొందఁగలదా యీ మేనితో వానితో
నే చందంబున నా మనోరథఫలం బీడేఱు నో దైవమా. 68

వ. అని చింతించుచు. 69

క. లలనామణి కూటమిలీ, లలనామణిభూషణాంగు లలిఁ గలసినయా
కలమాటలు నిక్కంబుగఁ, గలమాటలు గాఁ దలంచుఁ గడు భ్రమచేతన్. 70

సీ. మొనపంటి కొలఁది నొక్కిన నొక్కు చేఁ గెంపుటధరంబు చిమచిమయనినయట్లు
చెలువారు గోళ్ల నాటుల తేఁట చెక్కిళ్లపై నెలవంక లేర్పడినయట్లు
చెలఁరేగి యలమిన చేఁపట్లు బిగువు చేగబ్బి గుబ్బలు కసుఁగందినట్లు
కళలు సొక్కాడవించు గాటంపు రతులఁ బూవంటి దేహము వసివాడినట్లు
తే. భావమునఁ దోఁచు స్వప్నలబ్ధంబులైన, సౌఖ్యములు మిథ్యలయ్యు నిశ్చయము గాఁగఁ
బురుషసంగతి చేసినకరణి నపుడు, పద్మదళనేత్ర కరుణానుబంధమునను. 71

క. అంతసఖీప్రేరితయై, సాంతత్యంబైన యట్టి సమయోచితముల్
స్వాంతమున నిచ్చలేకయు, దంతావళయాన యొకవిధంబున నడపెన్. 72

సీ. బింబోష్ఠి దర్పణబింబంబుఁ జూపుచోఁ జెలువుని ముద్దుచెక్కులు దలంచి
కలకంఠి మృగమదతిలకంబు దిద్దుచో సరసుని మేనివాసనఁ దలంచి
కలికి ముక్తామాలికల నలంకరించుచో రమణుని మందహాసముఁ దలంచి
పొలఁతి నీలోత్పలంబుల దండ లొసఁగుచో రాముని చికురభారమ్ముఁ దలంచి
తే. గంధగజయాన హృదయంబు కరిగి కరిగి, యసురసురమంచుఁ బారవశ్యంబు నొందు
నిగిడి పుంఖానుపుంఖంబులగుచుఁ దాఁకు, దర్పకుని పువ్వుటమ్ములఁ దాళలేక. 73

వ. మఱియును. 74

సీ. విన్నఁదనంబుఁ గైకొన్న నెమ్మోమునఁ బొడమనిచిఱునవ్వుఁ బొందుకొలుపు
దీనభావంబునొందిన వాలుఁగన్నులలేనివికాసంబుఁ బూనఁజేయు
గద్గదస్వరము సంగతమైనమాటలనొదవవిచాతుర్యయుక్తిఁ జూపు
నుల్లాసభంగమైయున్న చిత్తంబునఁ గొలుపనియుత్సాహగుణము నెఱపు
తే. ఘనవియోగవహ్నిఁ గ్రాఁగుచునుండియు, మఱుఁగు సేయు నితరులెఱుఁగకుండ
సఖులు తెలిసి రేని సంశయింపుదురను, భయము వలనఁ గుముదబంధువదన. 75

సీ. ఎలనాగ వీణ వాయించుచో నాహిరిఘంటారవంబునఁ గలసి చెలగు
జలజాక్షి కావ్యంబుఁ జదువుచోఁ బాంచాలగతి చోట బాహాటక్రమము దొనకుఁ
నెలఁత చిల్కకుమాట నేర్పుచో గీర్వాణభాషలోనఁ దెనుంగుఁ బలుకఁగలయుఁ
జెలియ పద్యంబు రచించుచో శృంగారరసముపై బీభత్సరసము నిల్చు
తే. విరహవిభ్రాంతికతమున విద్రుమోష్ఠి, యొకటి సేయంగఁ బోవ వేఱొకటి దోఁచు
నగ్గలపుఁజింత హృదయంబునంటియున్న, నిట్టులౌటకు మదిసంశయింప నేల. 76

తే. దర్పకుని బాణతీవ్రత దాళలేక, యంగనామణి శివశివాయనినబింమఁ
గలికి కోవెల రొదలచే నలసి సొలసి, రామ పలుమాఱు శ్రీరామరామయనును. 77

క. సెగలయ్యెఁ జలువవెన్నెల, పొగలయ్యెను గప్పురంపుఁ బొడి కన్నులకుం
బగలయ్యెఁ జిలుకమాటలు, వగలయ్యెను సుఖములెల్ల వనితామణికిన్. 78

చ. కలకలగాక నిశ్చయము గామదిఁ దోఁచిననాఁటనుండి తా
గలకలకంఠకీరకులకంఠములం జనియించుదట్టపుం
గలకలముల్ చెవింబడఁగఁ గాయజునమ్ముల గాయముల్ మదిం
గలకలనొంప యామములు కల్పములై చెలి యుండె ఖిన్నతన్. 79

వ. ఆసమయంబున. 80

మ. అమరారీశ్వరుఁడైన బాణునకమాత్యశ్రేష్ఠుఁడై బాహువి
క్రమకేళీవిజితాహితప్రకరుఁడై ప్రౌఢిం జతుష్షష్టితం
త్రమహామంత్రకలాపలక్ష్యపరుఁడై రాజిల్లు గుంభాండనా
మమునం దైత్యవరేణ్యుఁ డొక్కరుఁ డసామాన్యప్రభావంబునన్. 81

ఆ. వాని యనుఁగుఁ బట్టి వరసుందరాకార, రేఖ నొప్పుఁ జిత్రరేఖ యనఁగఁ
దండ్రివలన మంత్రతంత్రయోగక్రియ, లభ్యసించియుండు సాంగముగను. 82

శా. ఆనీలాలకబాణకన్యకకు బాహ్యప్రాణమో నాఁగ నెం
తే నేస్తంబొనరించియున్నదగుటం దీనాననాంభోజయై
గ్లానిం బొందుచునున్న యారమణి యాకారంబు వీక్షించి చిం
తానిర్మగ్నమనోంబుజాతయగుచుం దత్కార్యమూహించుచున్. 83

తే. ఇంగితజ్ఞానియగుటనాయిందువదన, వలపుమర్మంబు గామదిఁ దెలిసి యప్పుడు
పలికెనే కాంతమునఁ జేరిపడఁతితోడ, బడలికలు దీఱఁ జల్లనిభాషణముల. 84

ఉ. ఎన్నఁడు లేని విన్నఁదన మేల మొగంబున దోఁచె నమ్మ నీ
కెన్నఁడు లేని చింత మది నెక్కడనుండి ఘటించె నమ్మ ముం
దెన్నఁడు లేని యీ కృశత నేటికి దేహము చిక్కె నమ్మ నీ
యున్న విధంబుఁ జూచి వగనొందెడు నా హృదయంబు కోమలీ. 85

సీ. కమ్మని చిగురాకు కెమ్మోవి కసుఁగందెను సురసుర నివెచ్చనూర్చకమ్మ
కనకంపు నెమ్మేను కాఁకచేతఁ గరంగె విరహానలంబుచేఁ వేఁగకమ్మ
తళుకు నిద్దంపుటద్దపు మోము కళదప్పె వలవల కన్నీరు విడువకమ్మ
వెలిదమ్మి కన్నుల తెలివి మందమునొందెఁ దురుము మేఘము గ్రమ్మఁ బొరలకమ్మ
తే. పలుకఁగదవమ్మ వేసటపడకవమ్మ, సొలయనేలమ్మ మోమెత్తి చూడవమ్మ
యేలి చేసెదవమ్మ మమ్మేటికింత, జాలిపెట్టెదవమ్మయో చంద్రవదన. 86

క. పరిరంభణ మృదుచుంబన, సరసాలాపాది సురతసౌఖ్యంబులచేఁ
గరఁగించు విభునిఁ బాసిన, విరహిణి చందంబు దోఁచె వెలఁదీ నీకున్. 87

శా. బాలా నిన్ను మదీయజీవముగ నేభావింతు నెల్లప్పుడున్
జాలా నేఁగలుగంగ నెంతపనికిన్నంతాపముం బొందఁగా
నేలా సిగ్గునగుట్టుఁ జేసి హృదయంబింకిట్లు చింతించుటల్
మేలా దాఁపక తెల్పు నీ తలఁపు నెమ్మిం బూనికావించెదన్. 88

వ. అని యివ్విధంబునం జిత్రరేఖావధూటి పలికినఁ దద్వచనౌషధంబు ప్రియానుపానసహితంబై యాత్మీయహృదయసంజనితమదనజ్వరంబు శాంతిం బొందించుటయు సేద దేఱి నిజాభిప్రాయమార్గనిరోధకంబైన లజ్జాప్రవాహంబు ధైర్యప్లవంబువలన నుత్తరించి కించిద్గళితశ్రుతి విపంచీపంచమస్వరోపమానంబగు గద్గదస్వరంబున నిట్లనియె.

తే. పాన్పుపై నొక్కనాఁడు నేఁ బవ్వళించి, నిదురపోవంగ లావణ్యనిధియొకండు
చేరి నా యౌవనంబెల్లఁ జూఱగొనియెఁ, గలయనుచుఁ దోఁచు నిక్కంబుగాఁగఁ దోఁచు

సీ. సొగసైన చెక్కిళ్ళు చుంబించి చుంబించి చేరి మోమున మోముఁ జేర్చి చేర్చి
కరమునఁ బాలిండ్లు గదియించి కదియించి యధరపల్లవరసం బాని యాని
కేలి మైఁ గౌఁగిటఁ గీలించి కీలించి గళమున నఖపఙ్క్తి నిలిపి నిలిపి
చెలఁగి గళధ్వనుల్ చెలఁగించి చెలఁగించి నిద్దంపుఁ బొక్కిలి నివిరి నివిరి
తే. పోఁకముడి విచ్చి దేహంబు పులకలొదవ, నవయవంబులు గదియంగ నదిమి యదిమి
యవల నేమేమొ చేసె నయ్యాగడంబు, నెట్లు చెప్పుదు సిగ్గు నోరెత్తనియదు. 91

చ. అటువలె వాని కౌఁగిట సుఖానుభవంబునఁ జొక్కి యుండి యాం
తటఁ గనువిచ్చి మేలుకొని తన్మహనీయవిలాసమూర్తినా

దటఁబోడిగాననైతిఁబరితాపభరంబుననాఁటనుండినే
నిటువలెనున్నదానఁగృశియించుచుజీవమువానిసొమ్ముగన్. 92

చ. మదగజవైరివంటినడుమా కమలంబులవంటికన్నులా
యదనశశాంకువంటిమొగమా ముకురంబులవంటిచెక్కులా
మదనునివంటిచక్కఁదనమా మధురాధరవానిరూపునా
హృదయపటంబునందులిఖియించినకైవడిఁగాననయ్యెడున్. 93

తే. ప్రాణసఖివైననీకుదాపంగనేల, విన్నవించితినామదినున్నవిధము
వానిఁగన్నులఁజూపిజీవంబునిలుపు, మనుచుఁగన్నీరుదొరఁగదైన్యంబునొందె. 94

ఉ. అయ్యలివేణిదైన్యమునకాత్మఁగలంగుచుబాష్పబిందువుల్
పయ్యెదకొంగునందుడిచిభక్తిమెయిన్శిశిరోపచారముల్
సయ్యనఁజేసినెమ్మదివిషాదముదీఱఁగనూఱడించితా
నయ్యెడఁగొంతసేపుహృదయాబ్జమునందలపోసినేర్పునన్. 95

శా. రంగుల్మీఱుపటంబునన్వివిధవర్ణద్రవ్యముల్గూర్చిసా
రంగాంకాననవ్రాసెముజ్జగములన్రాజిల్లురాజన్యులం
బంగారంపుమెఱుంగువ్రాఁతజిలుగుల్పైపైఁగళల్దేఱఁగా
శృంగారంపురసంబువెల్లివిరియంజిత్రక్రియావైఖరిన్. 96

చ కళలువెలుంగుమోములువికాసవిలాసముఁజూపుకన్నులుం
జెలువముగుల్కుమేనులునుజెక్కులపైఁబ్రసరించునవ్వులున్
దళుకులుచల్లుభూషణవితానముఁగల్గిసజీవచిత్రముల్
నిలిపినయట్లువ్రాసెరమణీమణినేర్పువచింపశక్యమే. 97

ఆ. వ్రాఁతకజుఁడుకర్తసేఁతకుఁదాఁగర్త, యనుటకిదివిరోధమైననేమి
సేఁతకజుఁడుకర్తవ్రాఁతకుఁదాఁగర్త, యనుచుఁజిత్రరేఖననఁగవచ్చు. 98

వ. ఇవ్విధంబునంద్రిభువనంబులంగల్గుపురుషశ్రేష్ఠులలిఖియించినయప్పటంబు ను
షాసుందరిముందటనుంచి యిట్లనియె. 99

చ. త్రిభువనవాసులైవెలయుదేవమనుష్యభుజంగకోటిలోఁ
బ్రభుతయురూపసంపదయుఁబ్రాజ్ఞతయుంగలవారినెల్లనే
ర్చిభగవతీమహామహిమచేలిఖియించితినిప్పటంబునం
దభినవమూర్తియైతగినయాఘనుఁడెవ్వఁడువీరిలోపలన్. 100

వ. అని మఱియునిట్లనివివరింపందొడంగె. 101

ఉ. దివ్యవిమానయానములదివ్యసుగంధవిలేపనంబులన్
దివ్యలతాంతవాసనలదివ్యధునీజలకేళిలీలలన్

దివ్యవిలాసినీరతులదివ్యశరీరములన్ సుఖాత్ములై
దివ్యపథంబునన్మెలఁగుదేవతలన్వివరించిపల్కెదన్. 102

శా. ఆనందాకరవైభవానుభవురంభాద్యప్సరోనాట్యలీ
లానిత్యోత్సవుఁ బారిజాతకుసుమాలంకారహారున్స్వర
స్థానావాససుఖోన్నతుం ద్రిభువనీసామ్రాజ్యసింహాసనా
సీనున్నిర్జరభర్తఁ జూడుమితనిన్శీతాంశుబింబాననా. 103

ఉ. ఆవహనీయదక్షిణసమాఖ్యలచేఁ జెలువందిమంత్రపూ
తాహుతు లప్సరోరుహభవాదులఁ దృప్తివహింపఁ జేసియ
వ్యాహతలీలసాధకజనాళికిసౌఖ్యములిచ్చుపుణ్యుఁడు
త్స్వాహగుణాసమానుఁడుకృశానుఁడితండిటుచూడుకోమలీ. 104

వ. అని తెలిపి వారియంద నాదరంబైన తదీయహృదయంబుఁ దెలిసి శేషించినదిక్పాలక దేవతాగణంబుల వేర్వేఱ వివరించెద ననుచు నిట్లనియె. 105

చ. అతులితధర్మవంతుఁడుకృతాంతుఁ డనూనుఁడు యాతుధానుఁడా
యతశుభుఁడంబురాశివిభుఁడంచితదేహుఁడుగంధవాహుఁడు
న్నతమతిగుహ్యకాధిపతినాగధరుండుహరుండునుంజుమీ
యితఁడునితండితండితఁడునీతఁడునీతఁడుసుందరీమణీ. 106

ఉ. కామునిమించుసుందరముకంజవనాప్తునిగెల్చుతేజమున్
సోమునిఁ గేరునెమ్మొగముశోభిలువాఁడలకల్పవృక్షచిం
తామణికామధేనుసహితంబగుసంపదలింటఁగల్గుసు
త్రామునికూర్మినందనుఁడితండుజయంతుఁడునీరజాననా. 107

శా. భారాంతస్పృహులైననిర్జరులపైపై సోఁకియొవ్వానినిం
డారంబైకొననర్తనాభినయభావారంభసంరంభరం
భారంభోరుముహుర్ముహుస్తరళితాపాంగచ్ఛటామాలికా
సారంబానలకూబరుండితఁడుతత్సౌందర్యమీక్షించితే. 108

సీ. కంబుకంధరవీరుకమనీయనిరతయౌవనమదోద్ధతులుగీర్వాణతతులు
సరసిజేక్షణవీరుసంగీతనృత్యవిద్యాధురంధరులుగంధర్వవరులు
కుటిలకుంతలవీరుఘుటికాంజనాదిక్రియాసుసాధకులువిద్యాధరేంద్రు
లమృతాంశుముఖవీరుసుమహితాష్టవిశేషసిద్ధిప్రసిద్ధులుసిద్ధవిభులు

తే. గరుడకిన్నరరుద్రకింపురుషసాధ్య, యక్షరక్షోభుజంగగుహ్యకులువీరు
నీకటాక్షాంచలంబులునిగుడఁజేసి, కెలనవీక్షింపుమోరాజకీరవాణి. 109

వ. అనిపలికి యనంతరంబ పాతాళలోకనివాసులవ్రాసినపటంబుఁజూపి యిట్లనియె.

మ. భవనాలంకృతనూత్నరత్నరుచిసంపన్నాంబురాజీవకై
రవకల్హారమరందపానమధుపవ్రాతస్వనోదారభో
గవతీతీరమనోహరం బఖిలభాగ్యశ్రీనివాసంబునై
ప్రవణంబొందిన యట్టిలోకము గదా పాతాళ మబ్జాననా. 111

వ. తద్భువననివాసులైన నాగపుంగవుల వివరించెదం గనుంగొనుము. 112

శా. పారావారవిహారి యైన హరికిం బర్యంకమై ద్వీపశై
లారణ్యాంబునిధిప్రయుక్తమహనీయక్షోణికిన్నిల్వనా
ధారంబై యురగేంద్రలోకమునకుం దా సార్వభౌమాంకుఁడై
శ్రీ రంజిల్లు ఫణాసహస్రకలితు న్శేషు న్విలోకింపుమా. 113

చ. అతులసుధాపయోధిమథనావసరంబున మందరాద్రిక
ప్రతిహతలీలనావరణపాశలతాకృతిఁ దాల్చి దానవా
హితులకు వాంఛితంబు ఫలియింపఁగఁ జేసిన కీర్తిశాలి భా
సితసితదీర్ఘదేహు ఫణిశేఖరు వాసుకిఁ జూడుమీతనిన్. 114

వ. అని మఱియుం దక్షక కర్కోటకప్రముఖులైన చక్షుశ్శ్రవశ్శ్రేష్ఠుల రూపనామం
బులు చక్షుశ్శ్రవంబులకు గోచరంబుగా దృష్టంబును శ్రుతంబును గావించిన దదీ
యరూపనామంబులు వేదాంతసిద్ధవచనప్రకారంబున నాత్మకు వేఱై యస్థిరంబగుట
యు దదీయముఖచిహ్నంబులవలనం దెలిసినదై తదనంతరంబ మర్త్యలోక పురుష
పరివృఢులం దెలుపందలంచి యిట్లనియె 115

చ. శుకపికశారికానినదశోభితకేళివనాంతరంబులన్
వికసితపద్మకైరవనవీనసుగంధసరోవరంబులం
బ్రకటసువర్ణగేహములభద్రగజేంద్రతురంగమాదులన్
సకలసువస్తుసంపదలసౌఖ్యద మైతగు మర్త్యమంగనా. 116

వ. ఏతద్భువనంబునం గలుగు రాజశేఖరుల నాలోకింపుము. 117

చ. నిజగజనాథయూథపదనిర్దళితోన్మదవైరిపార్థివ
వ్రజచతురంగసైన్యుఁడు విరాజితరత్నవిభూషణప్రభా
విజితవిభాకరుండు పరవీరభయంకరఖడ్గవిస్ఫుర
ద్భుజుఁడు కళింగభూభుజుఁడు తోయరుహాననవీఁడె చూడుమా. 118

చ. లలితలవంగకోమలవిలాసలతాపరిణద్ధచందనా
మలమలయక్షమాభృదసమానసుగంధవిశేషశీతలా
నిలవిలసద్గవాక్షచయనిర్మితహర్మ్యవిహారి పాండ్యుఁడీ
యలఘునిఁ జూడవమ్మ దరహాససుధారసరంజితాననా. 119

శా. గంధేభేంద్రసమానయాన తెలియంగాఁ జూడుమీ నింజతు
ష్కంధిప్రాప్త మేదినీవలయవిశ్రాంతప్రతాపాబ్జినీ
బంధుం యుద్ధకృశప్రసిద్ధబలవత్ప్రత్యర్థిరాజన్యని
ర్బంధుం సాంబశివార్చనానుగుణసంబంధుం జరాసంధునిన్. 120

శా. చౌదంతిన్యగదంతిగాఁ గొని సహస్రాక్షుండు యుగ్మాక్షుఁడై
మోదంబొప్ప ధరన్ జరించు గతిఁ బెంపున్ సొంపు సంధిల్లఁగా
వేదండోత్తమవాహుఁడై వెలయు నీవీరుం బ్రభాభాసమా
నాదిత్యుం భగదత్తుఁ జూడు మునితంబాభోగహేమాంశుకా. 121

శా. పూజ్యంబైతగు కౌరవాన్వయమునం బొల్పొంద జన్మించి సా
మ్రాజ్యం బేలు సుయోధనుం దెలివిమీఱం జూడు మొక్కంతది
వ్యజ్యోతిర్మయసాధనున్ విహితబాహాదండకోదండదం
డజ్యానిర్యదఖండచండతరకాండప్రోద్భటాయోధనున్. 122

ఉ. తోయజగంధి చూడుము విధూతతమోగుణ దివ్యతేజుఁడై
ధీయుతమూర్తియై వసుమతిన్ విహరించు పయోజబాంధవుం
డేయితఁడంచు నెంచఁదగు కీర్తి వెలుంగుచునున్న హానిరా
ధేయుని దానవైభవవిధేయుని వర్ణితభాగధేయునిన్. 123

సీ. జయముచే ధర్మనిశ్చయముచే వైభవోదయముచేఁ దగువాఁడు ధర్మజుండు
దిటముచే భుజబలోత్కటముచే రణజయార్భటముచేఁ బెంపొందు పవనజుండు
యుక్తిచే విబుధానురక్తిచే వరబాణశక్తిచే నధికుండు సవ్యసాచి
బుద్ధిచే నతులప్రసిద్ధిచే భాగ్యాభివృద్ధిచేఁ బొగడొందు వెలయు నకులుఁ
తే. డసమశరసమసుకుమారరసమనోహ, రాకృతిగుండు సహదేవుఁ డంబుజాక్షి
వీరలేవురు పాండవవీరవరులు, పెంపు సొంపారనిటు విలోకింపవమ్మ. 124

చ. సుమహితధాళధళ్యరుచిసుందరకోమలవిగ్రహంబుపై
నమలతరేంద్రనీలనికరాసితవర్ణఘనాంశుకంబుతో
నమరిననీలమేఘరజతాచలరాజముఁ బోలె రేవతీ
రమణునిఁ జూడవమ్మ బలశాలునిఁ గోమలపాటలాధరా. 125

సీ. లలితరేఖాత్రయీకలితకంఠమువాఁడు ధవళవిస్తారనేత్రములవాఁడు
ఆజానులంబిబాహావిలాసమువాఁడు కమనీయనీలాలకములవాఁడు
హారశోభితవిశాలోరస్థలమువాఁడు తరుణారుణాంఘ్రిపద్మములవాఁడు
మహనీయనీలకోమలశరీరమువాఁడు నవదరస్మితసుధాననమువాఁడు
తే. సరసకల్యాణగుణవిశేషములవాఁడు, మదనశతకోటిసౌందర్యమహిమవాఁడు
దేవకీనందనుఁడు కృష్ణదేవుఁ డితఁడు, వనితగనుఁగొమ్ము నేత్రోత్సవంబు గాఁగ. 126

మ. త్రిజగన్మోహనరూపవైభవునిసాంద్రీభూతకీర్తిం బ్రతా
పజయార్కుఁగారతికామినీకుచతటీపాటీరముద్రాకరాం
బుజునింకంఠవిలంబమానవిలసన్ముక్తామణీమాలికా
వ్రజునిన్మారటకృష్ణమూర్తియగునీప్రద్యుమ్ను నీక్షింపుమా. 127

ఉ. చక్కనివారిలో మొదలిచక్కనివాఁడగుతండ్రికన్నను
జక్కనివాఁడుభవ్యగుణసంపదఁదాతనుబోలువాఁడు పెం
పెక్కినకీర్తివాఁడుకమలేక్షణపౌత్త్రుఁడుశంబరారికిన్
మక్కువనందనుండితఁడుమానవతీయనిరుద్ధుఁజూడుమా. 128

వ. అని యివ్విధంబున నవ్వనిత యవ్విలాసినీతిలకంబునకు భూలోక పురుషపుంగవుల
వేర్వేఱ వివరించుచు ననిరుద్ధకుమారపర్యంతంబును జూపునప్పుడు- 129

సీ. అంగవంగకళింగబంగాళనృపులపైసారంగగతులచేఁజౌకళింప
గౌళనేపాళపాంచాలభూభుజులపై నవతేటిల్లతరేఖనవఘళించి
మగధమత్స్యమరాటమద్రనాయకులపై మత్స్యపుటంబులమహిమనిగిడి
యాదవవృష్ణిభోజాంధకశ్రేణిపైయాలతేఁటిదాఁటులనెళవుచూపి
తే. మఱియుగోపాలదేవమన్మథులమీఁద, బొల్పైకోలలగతిదాఁకిమిట్టితిరిగి
వ్రాలియనిరుద్ధునందుఁగ్రొవ్వాఁడిచిలుకు, ములికియైనాసెకలకంటిబెళుకుఁజూపు.

చ. కనుగొనఁ గానెజల్లుమనెఁగైరవలోచనగుండెదేహమె
ల్లనుబులకించెఁగన్నులజలంబులుజాలయిపాఱెమోమునం
బెనఁగొనిదైన్యరేఖనవనీతగతింగరఁగెన్మనంబును
న్ననుపడియున్నతాపశిఖిప్రజ్వలభావమునొందెవింతయై. 131

ఉ. కన్నులఱెప్పలాఁగనివికాసపుఁజూపునుమౌనముద్రతో
నున్నమొగంబునిశ్చలతనొప్పుశరీరముగాఁబటంబుపై
నున్నతలీలవ్రాసినప్రియుంగనిసొక్కినఁదానునట్లయై
చిన్నెలుదక్కియుండెసఖిచేసినజంత్రపుబొమ్మకైవడిన్. 132

తే. అతనిలావణ్యసరసియందతివచూపు, నిండుకొనిబారులయ్యెనుగండుమీలు
నుప్పతిలిగుంపులయ్యెనీలోత్పలములు, పాదుకొనిమూఁకలయ్యెఁబుష్పంధయములు.

ఉ. చూచుఁజలించిపైఁబడఁగఁజూచుఁగుచంబులనొత్తిపట్టఁగాఁ
జూచునఖాలిమైఁజెనకఁజూచుసుధాధరబింబమానఁగా
జూచుఁగవుంగిటంబెనఁగఁజూచుఁగపోలముముద్దుపెట్టఁగాఁ
జూచులతాంగియమ్మదనసుందరరూపముఁజూచిభ్రాంతితోన్. 134

వ. ఇత్తెఱంగున నక్కోకకుచ తనరుచిరావలోకనంబులు పరమశాంతుని హృదయంబు నంబోలె దత్సౌందర్యలహరీమగ్నంబై యానందలహరిం దేలుచున్న నెట్టకేలకు మరలించి కుంభాండక తనూభవ ముఖాంబుజంబున నిలిపి యిట్లనియె. 135

ఉ. వీఁడుగదమ్మ నానిదుర వేళ ఘటించినవాఁడు కోమలీ
వీఁడుగదమ్మ పంచశరవిద్యలు చూపినవాఁడు తొయ్యలీ
వీఁడుగదమ్మ నాహృదయవిత్తము నాచినవాఁడు యుగ్మలీ
వీఁడుగదమ్మ యీ విరహవేదనఁ గొల్పినవాఁడు నెచ్చెలీ. 136

క. నిన్నుండి వీని రూపముఁ, గన్నులఁ జూడంగఁ గలిగెఁ గానేటికి నో
క్రొన్ననఁబోఁడి రోసిబుణి, మెన్నిభవంబులకునైన నసీఁగంగలనే. 137

వ. మేఘాగమనంబునకు నెదురుచూచుచున్న మయూరంబు విధంబున సంపూర్ణపూర్ణిమా చంద్రబింబోదయంబుఁ గోరుచున్న చకోరంబుకైవడి, స్వాతివర్షంబు నపేక్షించుచున్న మౌక్తికశుక్తిచందంబున, హృదయంగమాకారుండైన యీ రాజకుమారుతోడి సంభోగంబునకు నాహృదయంబు నిరంతరవ్యాపారంబై యభిలషించుచున్నయది. దురంతంబైన విరహపారావారంబు నీఁదవశంబు గాక మునుంగుచున్న నాకుం దెప్పవిధంబున నాభాగ్యవశంబున నీవు సంఘటించితివి. ఏయుపాయంబుననైన నీతనిం దెచ్చి మామకమనోరథం బీడేర్చి ప్రాణదానంబు సేయవలయు నిదియనుచితంబని విచారించెదవేని నాకర్ణింపుము. 138

సీ. కలలోనఁ గన్న వార్తలకింతవలవంతకేమి కారణమని యెంచుకొంటి
నాయునికిఁ గనుఁగొన్న నాసాటివారిలో నిది లాఘవంబని యెంచుకొంటి
మదిలోన నీమాట మఱచియుండెదఁ గాక యెంతలేదని బుద్ధి నెంచుకొంటి
గుఱుతెఱుఁగని వానికూర్మి కాశించిన నేమి ఫలంబని యెంచుకొంటి

తే. నేమి సేయుదు వానిక ామనోజ్ఞ, పదనపూర్ణేందుచంద్రికావ్యాప్తిఁ జంద్రకాంతరత్నంబుకైవడిఁ గరఁగియున్న, భావమున ధైర్యమింతైనఁ బాదుకొనదు. 139

ఉ. కావునఁ బక్వబింబఫలకాంతులతోఁ దులఁదూఁగు వానికెమ్మోవిసుధారసంబు మదిమోహము దీఱఁగ నానకుండినన్
భావభవజ్వరజ్వలనబంధురతీవ్రశిఖాకలాపతాపానహమైన నాదు హృదయవ్యథ దీఱునె యెన్నిభంగులన్. 140

మ. కలికీ మాటలు వేయు నేమిటికి నీ కాయంబుతో వానితోఁ
గలయన్ భాగ్యము గల్గకున్న విభునిం గాఁ జేయుమీ వీని రాఁ
గలజన్మంబున నంచు బ్రహ్మకు నమస్కారంబుఁ గావించి యు
జ్జ్వలదేహాంతరతీవ్రలబ్ధికుచితవ్యాపారముం జేసెదన్. 141

తే. అనుచుఁ జెలిపల్కు ఖేదవాక్యములతోన, వేఁడినిట్టూర్పుగాడ్పులావిర్భవించె
నూరుపులతోనకన్నీరులేఖులయ్యె, నశ్రువులతోనపరశంబయ్యెమేను. 142

తే. అతివిధురవస్థఁగనుఁగొనియాత్మఁగలఁగి, యువతివివశతదీఱంగనుపచరించి
యనుగుణంబైనమధురవాక్యములమనసుఁ, జల్లజేయుచునుండెనాసమయమునను.

వ. అని శుకుండుపలికెననినఁ దదనంతరవృత్తాంతంబెట్లయ్యె నెఱింగింపుమనుటయు.

చ. చతురవిహారహారమణిసాంద్రలసద్భుజమధ్యమధ్యని
ర్జితమృగరాజరాజసరసీరుహమిత్రసునేత్రనేత్రశో
భితవసుభద్రభద్రగజభీతిహరాదరభావభావజా
హితమతివాసవాసవమణీద్ధరుచిస్ఫుటకేశకేశవా. 145

క. దురితపరితాపపరిహర, చరితాభరితాదరాత్మశంకరహృదయ
స్మరితహరిదశ్వకోటి, స్ఫురితాస్ఫురితారినినదసంశ్రుతివినుతా. 146

భుజంగప్రయాతము. మహామంగళాకారమాస్నేహమోహా
మహాభూధరోత్సాహవారాహదేహా
గుహాత్మజ్ఞసాంచిత్యఘోరాఘదాహా
మహామంగళాద్రిప్రమావత్సుగేహా. 147

గద్య. ఇది శ్రీమంగళాచలనృసింహకృపాప్రసాద సంప్రాప్తవిద్యావైభవ కనుపర్తిరా
యనమంత్రితనూభవసుజనహితకృత్య నిత్యాబ్బయామాత్య ప్రణీతంబైన యనిరుద్ధ
చరిత్రంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

అనిరుద్ధచరిత్రము

తృతీయాశ్వాసము.

శ్రీవత్సవైజయంతీ
శ్రీవనితాకౌస్తుభాదిశృంగారవిలా
సావహవక్షస్స్థలభువ
నావనసంభ్రమణమంగళాచలరమణా. 1

తే. అవధరింపుముశౌనకుండాదియైన, మునివరేణ్యులతోడనిట్లనియెసూతుఁ
డాపరీక్షిన్మహారాజునాదరమునఁ, జూచివిజ్ఞాననిధియైనశుకుఁడుపలికె. 2

వ. అంత. 3

సీ. వినతాతనూజకేతనకళాసంప్రాప్తజనితానురాగవిస్తారమునఁగ
నపరదిగ్జలధినాయకసమర్పితఫుల్లహల్లకమాల్యప్రభాంకమునఁగ
సమరసన్నాహరక్షశ్ఛటావిదళన కోపాగ్నికీలాకలాపమునఁగ
తత్కాలతాండవోద్ధతమహాబిలకేశ వరమణిమకుటరుగ్వ్యాప్తియనఁగ
తే. భాపరిగ్రహణార్థసమీపవర్తి, గంధవహబంధుతేజఃప్రకాశమనఁగ
నస్తశైలాగ్రమునభాస్వదరుణదీప్తి, మండలంబయ్యెమార్తాండమండలంబు. 4

చ. ఇనుఁడుకరంబులంబొదివియింపుగసంగమమాచరింపఁబ
ద్మినివదనంబునన్నగవుమీఱవికాసవిలాసమూనిలో
ననద్రసముబ్బిసొక్కినయనంబులుమూయుచునిద్రఁజెందెనో
యనముకళీభవించెదివసాంతమునందుఁబయోజషండముల్. 5

చ. ఇనునకుఁబద్మినీకువలయేక్షణపైమదినెంతమోహమో
తనునెడఁబాసియెంతపరితాపమునొందునొనాల్గుయామముల్
చనినపునస్సమాగమముసంఘటనంబనితెల్పుచుండఁదాఁ
బనిచెసరస్యుపాంతతరుపఙ్క్తులనీడలపేరిదూతలన్. 6

క. కమలినిపయిఁగూరిమిచే, రమియించెంగాననఁజిరాహిత్యము గా
నమరందాన మొనర్చిన, క్రమమునఁగమలాప్తుఁడపరకంధిం గ్రుంకెన్. 7

తే. అంబురుహసంభవాండగేహాంతరమున, దీపకంబైనభాస్కరదీపకళిక
యవలిదిక్కునఁజేరిన యంధకార, బంధురంబయ్యెదశదిశాభాగమునను. 8

చ. అనయము జీవకోటికిభయంబుగ దారులుగట్టికొల్లఁ గై
కొనసెలవిచ్చెఁజోరులకుఁగూర్మి పరాంగనలన్ రమింపఁ గాఁ
బనిచెవిటావలిన్భువనబంధుఁడు లేని యరాజకంబు చేఁ
దనరసమైచరించెవసుధాస్థలి-చీఁకటిపాలెగాఁడొగిన్. 9

సీ. ఆదటదీఱంగనంభోజగంధులబటువుగుబ్బలమీఁదఁబ్రాఁకిప్రాఁకి
కోరికఫలియింపఁగుంభీంద్రయానలయధరపల్లవములనానియాని
ముచ్చటదీఱంగముకురబింబాస్యలనిద్దంపుఁజెక్కుళ్లనివిరినివిరి
యభిలాషదనియంగహరినీలవేణులమవ్వంపుఁగొప్పులుదువ్విదువ్వి

తే. యంధకారాఖ్యకామాంధుఁడన్యసతుల, నలముకొనుచుండెఁగాని దోషానుభవము
తపనకరఘాతనెపమునఁదాఁకుననుచు, నెఱుఁగలేఁడయ్యెఁదామసుండేమియెఱుఁగు.

క. జీవనమెజీవనంబై, యీవిధమునన్నపుష్మునెడచేసెనయో
దైవముని ఖేదమొందెడు, కైవడినమరెన్రథాంగకరుణరవంబుల్. 11

సీ. వరనిరాకమునిశావాససజ్జికమింటఁబఱచినవెన్నెలపానుపనఁగ
గగనకేశునిమస్తకమునదిక్కాంతలుపూజచేసినయట్టిపువ్వులనఁగ
దట్టమైతిరుగుచున్నట్టిఖేచరకోటిముత్యాలగొడుగులమొత్తమనఁగ
దమముగర్వమడంపదండెత్తిరేరాజుముందఱనడపించుమూఁకయనఁగఁ

తే. కెరలిమరుఁడూర్ధ్వలోకముల్గెలువఁబింజ, పింజఁగొననేయుపుష్పాస్త్రవితతియనఁగఁ
గన్నులకుఁబండువైతోఁచె గగనభాగ, మండనంబైనతారకామండలంబు. 12

సీ. అధిపలాలితలైనస్వాధీనపతికలునలుకదీఱినకలహాంతరితలు
వరునిరాకలుగోరువాసకసజ్జికల్వతివంచకలువిప్రలబ్ధసతులు
పొరుగూరవిభులున్నప్రోషితభర్తృకల్కలహించివిడనాడుఖండితలును
ధవులువేగంబరానివిరహోత్కంఠితల్సంకేతగతలభిసారికలును

తే. రమణసంభోగవిప్రలంభములనొంది, యష్టవిధనాయికలునిట్టులతిశయముగఁ
గువలయానందభావానుగుణ్యకళల, విలసితంబైనయన్నిశావేళయందు. 13

శా. మందాక్షాంచలముల్గ్రమించికులధర్మస్రోతసుల్దాఁటిత
న్నిందాభీతిమహోర్ముల్గడచిపొందెన్పుంశ్చలీకోటిని
స్సందేహస్ఫురణన్భుజంగనివశత్సాంకేతికస్థానముల్
కందర్పుండనుమంత్రదేవతసమాకర్షింపఁగానయ్యెడన్. 14

ఉ. చీఁకటివేళసంచరణ సేయుచు నిక్కువలైన చోట్లన
ట్లాఁకల నిల్పుచుం జనుల యల్కుడు కొయ్యన లోఁగియుండుచుం
గాఁకల యూర్పులు స్ఫురణఁ గావిట కోటిభుజంగభావముల్
గైకొని యుండె నిందున సెకావలె వారిభుజంగ నామముల్. 15

సీ. గళరవంబులు రద్దిగాఁ జెలంగింపక పలుమాఱు మెల్ల నెపలుకు మనుచుఁ
దమికొద్ది నధరబింబము గంటువడనీక మొనపంట నొక్కింత మోపు మనుచు
గుబ్బచన్నులమీఁద గోరు లేర్పడనీక నేర్పుతో నొయ్యన నివురు మనుచు
రతిసుమాళమున నార్భటము గావింపక నిలుకడ చల్లఁగాఁ గలయు మనుచుఁ

తే. గాముకుల యందుఁ గూర్తులు గలిగియుండి, యనురహస్యంబు బయలగున నెడిభీతిఁ
గలసి రిబ్భంగి సాంకేతికముల యందు, జారకాంతలు మోహితస్వాంతల గుచు. 16

ఉ. ఆసమయంబునం గువలయప్రియమైన ప్రభుత్వరేఖను
ల్లాసరసంబు మోమునఁ దొలంగఁగఁ జల్ల నిరాజటించువి
శ్వాసముతోడ లోకులు ప్రశంసలు సేయఁగఁ బూర్వశైలసిం
హాసన మెక్కెఁ జంద్రుఁడు నిజాభ్యుదయంబు జగత్ప్రసిద్ధిగన్. 17

సీ. భూనభోంతరములఁ బూర్ణీభవించు తమంబుల నుచ్చాటనంబు చేసెఁ
వసతుల మెలఁగు జీవంజీవవిహగ కదంబంబు నాకర్షణంబు చేసెఁ
గవగూడి చెలఁగు జక్కవల క్రీడావిలాసంబులు సంస్తంభనంబు చేసెఁ
సలిలమధ్యంబులఁ జెలువొందు కైరవారామంబుల వశీకరంబు చేసెఁ

తే. నలినపఙ్క్తికి విద్వేషణంబు చేసెఁ, దమ్మిచేరాశకల మారణమ్ము చేసెఁ
బొసఁగ వెన్నెలమంత్రవిభూతిఁ జల్లి, మహిమఁ జూపి సుధాకరమాంత్రికుండు. 18

సీ. జతనంబుతోఁ దేఁటిసంచిణీహాసము భిన్నీదుము దారుగా నిగుడినదుపఁ
గలువలవారచల్ల గాలివజీరులు పూని రాస్తానుచపాను గొలువఁ
బెంపుమీఱు వసంతఫేష్కువాహు జారుననుండి చెలావణిహొనరుదెలుప
నెమ్మిఁ గోవెల నిశానీబారుగములు కర్నాచీడమారముల్నాదు సేయ

తే. సరణి కావాలు రంగు రఘుల్చ్ఛపుటములు, రహిఁ గనటియించు చిలుకహిరాకి నెక్క
కెంజిగురుసైపుకేలనంకించుకొనుచు, మదను పాదుసహాదఁ డుగదలె నపుడు. 19

వ. అంత. 20

మ. చణబాహాబలశాలి మన్మథుఁడు చంచచ్చంచరీకచ్ఛటా
గుణటంకారరవప్రచండసుమనఃకోదండనిర్ముక్తదా
రుణచూతాంకురబాణముల్ఫబఱపెసక్రోధాత్ముఁ డైమానినీ
మణిధైర్యంబను జోడు చించుచు మనోమర్మంబులం దూఱఁగన్. 21

మత్తకోకిల. మత్తకోకిలశారికాశుకమంజుమోహననాదసం
పత్తికి న్మలయాచలానిలపద్మశాత్రవచంద్రికో
ద్వృత్తికి న్సుమహాసనాపదవీభ్రమద్భ్రమరస్వనో
త్పత్తికి న్మది నోర్వఁజాలక తల్లడిల్లుచునుండఁగాన్. 22

క. పగనొందుచుఁ జెలికత్తెలు, మృగమదఘనసారగంధమృదుకుసుమాదుల్
తగఁదెచ్చి శిశిరవిధులా, మగువకుఁ గావించి రప్పుడు మఱియున్ మఱియున్. 23

సీ. విభునికౌఁగిటికినై వెతఁజెందు మేనికిఁ జందనపంకంబు లంద నేల
చందనంబునఁ గసుగందెఁగదా యని గ్రక్కున బన్నీటఁ గడుగ నేల
పన్నీటివలనఁ దాపంబు మించుటఁ జూచి చంద్రరజంబు పైఁ జల్ల నేల
చంద్రరజంబు చే జనియించె సెకలంచు వెసఁ దాళవృంతముల్ విసర నేల
తే. తాళవృంతములను వడదాఁకె ననుచు, వగవఁగా నేల నేరని వైద్యకరణిఁ
దనుగుణము లెఱుంగఁజాలక తమరు సేయు, మందులకె మందులొనరించి రిందుముఖులు.

తే. ఎన్ని యుపచారములు చేసి రిందువదన, కన్నియును జూడ మనుపటికన్న మిగుల
బాధకములయ్యె దయలేని ప్రభువుతోడఁ, బొందలించిన మనవుల చందమునను. 25

వ. ఇక్కరణి నక్కువలయాక్షి విరహాతిశయంబున నోర్వంజాలక పరితపించుటకు సఖీ
జనంబులు విచారమగ్నాంతరంగలై కుసుమసాయకు నుద్దేశించి యిట్లనిరి. 26

ఉ. తల్లి సమస్తభాగ్యనిధి తండ్రి దయాపరమూర్తి నీ చెలుల్
చల్లనివారు నీవు కడుఁ జక్కనివాఁడవు పొంకమైన నీ
విల్లు సమాధురిం బరఁగు విల్లు మృదుత్వము నీదు వర్తనం
బెల్లన యోషధూవధకు నేటికి పరో యవుమీనకేతనా. 27

చ. పురహరదేవునిం జెనకఁబోయి తదుగ్రలలాటనేత్రభీ
కరదహనార్చులం గలసి కాలితి వంతటనుండియైనను
బరులను బీడపెట్టు నిక్రృపాగుణమేటికి లేదు నీకుఁగా
పురుషులు రాజదండనముఁ బొందియు నైజము మానరే కదా. 28

వ. అనిపలికి సుధాకరు నుద్దేశించి. 29

సీ. కువలయంబుల ననుగన్గొన్న చల్లని చూపుకములబృందములందుఁ గలుగదయ్యె
నలచకోరముల పైఁగలుగు దాక్షిణ్యంబు జక్కవగములందుఁ దక్కువయ్యె
సప్రాణవిభులైన సతుల పైకూర్మి యనాథకాంతలయందు నాస్తియయ్యె
నిందాపలముల పైనెనయు సౌహార్దంబు రవికాంతములయందు రహితమయ్యె
తే. బక్షపాతంబు మాన వేపక్షమునను, రాజదోషాకరుఁడవు గా రామరామ
దానఁ జేసితిమి! నీదు మేనియందు, నంకమై నిల్చియున్న దయ్యపయశంబు. 30

క. పగలొప్పనిసౌమ్యతనై, జగుణంబగునీకునింతచలమేటికయో
తగుపూర్ణకళానిధితో, మొగమెఱుఁగనివాఁడవాకుముదినీరమణా. 31

వ. అని మలయపవను నుద్దేశించి. 32

శా. ఎంచంజల్లనివాఁడవై సరసులందిష్టంబువాటించుచుం
బంచప్రాణములై మెలంగుదువుమాపద్మాక్షియందిట్లుబా
ధించంజొచ్చితివిద్యోడన్మరునిబుద్ధిన్నీస్వభావంబువ
ర్జింపంజెల్లునెనీగుణంబుగదదాక్షిణ్యంబుమందానిలా. 33

న. అని పికశుకనికరంబుల నుద్దేశించి. 34

క. ఒకకుతికైయుండెడుమీ, రకటాచెలియెడలనింతయతికూహకమా
పికమాశుకమాయికమా, వకమాసుకుమారగాత్రినాయమెయేచన్. 35

వ. అని పలుకుచున్నసమయంబునం జిత్రరేఖం గనుంగొనియుషాంగన తన మనోహరుం డైనయనిరుద్ధుని సరససౌందర్య సౌకుమార్యంబులు పలుమారుఁ బ్రస్తుతించుచు నిట్లనియె. 36

ఉ. ఔనటవమ్మవానిసరసాధరసారరసామృతంబు నే
నానకయుంకతాళఁగలనాలలనాకలనాదకీరసం
తానముసేయురంతుముదితామదితానదితాపమర్యోస
స్నానవిధంబునీదెగదనాయెదనామదనాభుఁజేర్చినన్. 37

వ. అనిపలికిన. 38

చ. విరహమునొందకమ్మవిభువేగమెతోడ్కొనివత్తునంచునా
సరసిజగంధియోగబలసంపదచేగగనప్రచారయై
యరిగెననేకపట్టణవనాచలశైవలినీచయంబుస
త్వరవిభవంబునంగడచితానటయేఁగుచుఁగొంతదవ్వునన్. 39

శా. కాంచెంగాంచనగాత్రిసౌధశిఖరాగ్రస్వర్ణపాంచాలికా
చంచన్నీలమణిప్రకల్పితకచప్రక్ష్ఛిభవత్తారకం
బంచోదంచితహృద్యవాద్యరవశుంభద్వ్యోమపూజాలస
త్కాంచామిత్రగురుస్తమంటపసహస్రస్ఫారకద్వారకన్. 40

వ. కనుంగొని మనంబునఁబెనంగొనుప్రమోదంబునఁబ్రమాదంబగు విద్యావిశేషంబున నన్నగరంబుఁ బ్రవేశించి సముంచితప్రాసాదరేఖా పురోభాగ మహోన్నత స్తంభాగ్రవిరచితదేదీప్యమానదీపికాకదంబక ప్రతిబింబవిడంబితసాంద్ర చంద్రశాలాస్థగితపద్మరాగ మణిగణ చరణారుణకిరణస్ఫురణవలన నిశాసమయంబయ్యును దివాభాగంబునంబోలెదృగ్గోచరంబగుతదీయ సౌభాగ్యంబునకు నాశ్చర్యంబునొందుచుఁ గలితకాంచనకవాట కమనీయ చతుర్ద్వార చారుతర ప్రాకారంబును, మహోగ్ర

సాధనసమగ్రజాగ్రద్వీరభటసమూహ సమావృతంబును, రుక్మిణీసత్యభామాప్రము
ఖాష్టమహిషీషోడశసహస్రసుందరీసందోహమందిరామందసుందరంబును, బద్మరాగ
వజ్రవైడూర్యగోమేదికపుష్యరాగ మరకతనీలముక్తాప్రవాళ ఖచితస్తంభకుడ్య వా
తాయనవితర్దిప్రదేశంబును, ప్రద్యుమ్నసాంబసంకర్షణసుధేష్ణాది కుమారవిహారసౌధ
యూథాభిరామంబును, సకలసౌభాగ్య లక్ష్మీనివాసంబునునగు గోపికావల్లభుమం
దిరంబునందుశృంగారంబునకుసారంబును, విలాసంబునకువాసంబును, భోగంబునకు
యోగంబును, భాగ్యంబునకుయోగ్యంబును, స్తోత్రంబునకుఁబాత్రంబునునై,
సహస్రభానుప్రభాభాసమానంబగు ననిరుద్ధకేళీసౌధంబులోపలం బ్రవేశించియందు.

క. అలరుక్మలోచనాకుచ, కలశయుగాన్వితనిరూఢగాఢాశ్లేష
జ్జ్వలపులకాంకితదానవ, సలలితసురతప్రసంగజనితశ్రముఁడై. 42

సీ. బంగారుదివియకంబములపైనిరువంకదీపికాకాంతులు తేజరిల్లు
నమలమాణిక్యపర్యంకభాగంబునఁబరువంపుజాజిపూఁబాన్పుమీఁద
నొకకేలుతలక్రిందనునిచిరెండవకరంబూరువుపైఁజాచియొత్తగిల్లి
పరుపుపైముత్యాలసరులుకుప్పవడంగఁజెలిదమ్మితళుకుకన్నులు మొగిడ్చి
తే. పూఁతనెత్తావిగమ్మునఁబొలయుచుండ, నూర్పులొక్కింతముదురులై యుప్పతిల్ల
నిదురపరవశమునయున్న యదుకుమారుఁ, గాంచెఁదనగొప్పకన్నులకఱవుదీఱ. 43

ఉ. మీసముతీరుఁజూచిజిగిమేనిపటుత్వముఁజూచిమోములో
హాసముఁజూచిచేతులయొయారముఁజూచిమనోజ్ఞరూపరే
ఖాసమలీలఁజూచియహహాయనుచుందలయూచిముందుదా
వ్రాసినభావమెంచితలవంచుకొనెన్ జలజాక్షిసిగ్గునన్. 44

వ. తదనంతరంబ. 45

మ. తనసమ్మోహనవిద్యచేజనులనిద్రాముగ్ధులంజేసియ
య్యనిరుద్ధుంగొనిఖేచరత్వమునదుద్వేగయైయేగిబా
ణనిలింపాహితరాజధానియగుశోణాఖ్యంబ్రవేశించియ
వ్వనజాతాక్షియుపాలతాంగిసుషమావత్సౌధముంజేరఁగన్. 46

వ. వచ్చుచున్నసమయంబున. 47

ఉ. ఎప్పుడువచ్చునోకువలయేక్షణయాతనిఁదోడుకొంచునే
నెప్పుడుచూతునోసదమలేందునిభంబగువానిమోమునా
కెప్పుడుగల్గునోయతనినింపుగఁగూడెడుభాగ్యమంచునా
కప్పురగంధితాపమున్నఁగంటికినిద్దురలేకవేఁగుచున్. 48

ఉ. నావెతచూడలేకకరుణాపరురాలగుచిత్రరేఖదా
నావిభుఁదెత్తునంచునకటాపరభూమికిసాహసంబునం

బోవుచునుండెనాకొఱఁబోయినకార్యమునిర్వహింపరో
దేవతలారనాదిగులుదీఱఁగమీకునమస్కరించెదన్. 49

వ. అనితలంచుచు. 50

తే. తరుణియిబ్భంగిఁగుసుమకోదండచండ, కాండనిరిభిన్నహృదయయైకరుగుచున్న
యవసరంబునరతిమనోహరకుమారుఁ, దెచ్చిపానుపుపైనుంచెమచ్చెకంటి. 51

వ. అప్పుడు. 52

చ. హృదయముఝుల్లుఝుల్లుమననెంతయువిస్మయమందిచూచిపెం
పొదవినభ్రాంతిచేతనిదియుంగలగాదుగదాయటంచునె
మ్మదిఁదలపోయుఁగ్రూరుఁడగుమారుఁడుచేసినయింద్రజాలమో
యిదియనియంచుఁబర్వతజనీందుకళానవమోహితాత్మయై. 53

వ. అంత. 54

క. తెలివొందిచిత్రరేఖా, కలవాణింగౌఁగిలించికన్నులహర్షా
శ్రులుజడిగురియఁగఁదనువునఁ, బులకాంకురముల్జనింపఁబొంగుచుఁబలికెన్. 55

ఉ. ఈసుకుమారమూర్తినిపుడీడకుఁదెచ్చితిప్రాణదానముం
జేసితినీకుమేల్మరలఁజేయఁగనేరనమస్కరించెదన్
నీసుగుణంబునీనెనరునీయుపకారముముజ్జగంబులన్
వాసికినెక్కినీకథలువర్ణితమయ్యెడుఁగాకకోమలీ. 56

క. అనిపలుకుచున్నబాలిక, వినయోక్తులగారవించివేడుకతోడం
జనియెనిజమందిరమునకు, వనజాననయుండెనిచటివాంఛలుమీఱన్. 57

ఉ. లేచుటయెప్పుడోనిదురలేచినపిమ్మటనన్నుఁగన్నులం
జూచిమనోనురాగమునసొక్కికవుంగిట గారవింపఁగాఁ
జూచునొలేకనామమతసుద్దియెఱుంగమిఁజేసివింతయై
తోఁచుచునుండునోయితనితోనపుడేమనిపల్కుదాననో. 58

మ. అనిచింతింపఁగనిద్రమేల్కనియతండాకర్ణవిశ్రాంతమో
హననేత్రాంబుజముల్కనీనికలుచాయద్దేరఁగావిచ్చిచూ
చినయాచూపుమనంబునన్దగిలెఁగించిన్మధ్యకున్భావభూ
ధనురుద్యత్కటకాముఖాంకకరసంధానప్రయోగాస్త్రమై. 59

ఉ. నాథుసుదర్శనంబువలనన్మదనగ్రహమోక్షమయ్యెబిం
బాధరకున్సుదర్శనమహామహిమంబిటువంటిదేకదా
యాధరఁదత్ప్రయోగముననెట్లుగ్రహంబులునిల్వనేర్చుఁద
త్సాధకులైనమాంత్రికులుసారెయెఱుంగుదురప్పుడిప్పుడున్. 60

గీ. ఇవ్విధంబున మేల్కాంచియవ్విభుండు, ద్వారకాపురకనకసౌధప్రదేశ
చారుతరరత్న పర్యంకశాయి గాఁగఁ, దనుదలంచుచులేచికన్గొనెడునపుడు. 61

సీ. కాఁకలుదేరుబంగరుసలాకయనంగఁగ సటువాసినచంద్రకళయనంగ
నదనుబుల్కడిగినయట్టిముత్యమనంగ సానఁబట్టినకాముశరమనంగ
మెలపుతో నిల్చిన మెఱుపుతీఁగె యనంగ నవకంబుపోనిక్రొన్ననయనంగ
జీవకళల్గలచిత్రరూపమనంగఁ బరువంబుదప్పనివిరియనంగఁ
గరగుననుబోసి మోహనాకారగీరేఖ, యొసఁగదీర్చినశృంగారరసమనంగఁ
దనసమీపంబునందున తరుణిఁజూచి, మన్మథకుమారుఁడాశ్చర్యమగ్నుఁడగుచు. 62

క. మొదలను సేవసేయించిన, యదిద్వారకలోనివజ్రహర్మ్యముగాదా
యిదియేమివింతయిపుడిది, సదమలమాణిక్యఖచితసౌధంబయ్యెన్. 63

వ. అని విచారించుచు నవ్వరారోహ నాలోకించి. 64

సీ. పొలఁతిమోమునకుసంపూర్ణేందుబింబంబు వెలయనివాళి గావింపవచ్చు
శంపాంగి మేనికిఁజాంపేయపుష్పముల్వరుసతో బడిసివైవంగవచ్చు
జలజాక్షికురులకుజాతినీలంబుల నొగిదృష్టి పేరు గానునుపవచ్చుఁ
గలకంఠకంఠివీనులకుశ్రీకారముల్ రక్షయంత్రములు గావ్రాయవచ్చు
నౌరయీరూపవతికిరంభాదివేల్పు, చెలులనుడిగంపుబుడుతలఁజేయవచ్చు
ననినదోషంబుగలుగదీయర్థమందుఁ, జూడమెన్నఁడునిటువంటిసుందరంబు. 65

గీ. అనివిచారించు నెడఁగించిదవనతాస్య, పద్మయైతనకై ప్రేమబయలుపఱుచు
కలికినిడువాలుతళుకుఁగన్నులనుబెళుకు, చూపులనుజూచుచున్న యాసుదతికనియె. 66

ఉ. ఎవ్వరిదానవేనవలయేక్షణయెయ్యదినీదుపేరునీ
వెవ్వనిమేలుదానవిపుడేమికతంబుననన్నుఁ దెచ్చితీ
వివ్వరసౌధదేశమునకింతయుదాఁచక తెల్పునావుడున్
నవ్వునుసిగ్గుఁగూడివదనంబున దాఁగిలిమూఁతలాడఁగాన్. 67

గీ. తళుకువజ్రంపుఅవలయందంబుగులుకు, పలుకుదురు తేటముకురబింబములవంటి
చెక్కుఁగవనిండి కెంపుల చెక్కడంపుఁ, గమ్మలను గ్రమ్మఁబలికెనాకలికియపుడు. 68

మ. ఇదిబాణాసురువీడుశోణపురమాయింద్రారిమాతండ్రి పెం
పొదవెన్నాకునుషాభిధాన మొగినీయొయ్యారపున్ రూపుస్వ
ప్నదశంగాంచిన దాననై విరహసంతాపంబునం జెందస
మ్మదలీలన్నినుఁ దెచ్చెఁబ్రాణసఖిశుంభద్యోగవిద్యోన్నతిన్. 69

ఉ. కన్నియఁగానియన్యసతిఁగానుశరీరమునీదుసొమ్ముగా
మన్ననచేసియేలుకొనుమావినుమాయనుమానబుద్ధివై

వన్నెలయించెదే నిరమణాయిక నేమనుదాననిన్ను నా
కన్నులఁజూడఁ గల్గెఁగద కాఁగలయట్లగు దైవయోగముల్. 70

వ. అనిపలికి యక్కాంత చింతాసముద్రాంతర్మగ్నాంతరంగయై తలవంచుకొని యూర
కుండె నప్పుడు. 71

సీ. తొలుత నాతనిరూపుఁ గలఁ గన్న యాదిగా మగువకు దినములే యుగములయ్యెఁ
బటముపై నతనిరూపముఁ జూచినది మొదల్ మగువకు జాములే యుగములయ్యె
సఖి వానితోడి తేఁ జనిన యంతట నుండి యువిదకు గడియలే యుగములయ్యెఁ
దరువాత నతఁడు నిద్దుర లేచునంతకు యువతికి నిమిషముల్ యుగములయ్యె
తే. నతఁడు గౌఁగిటఁ గదియించునంతలోన, నుత్పలదళాయతాక్షికి నొక్కొక్కక్షణమె
యుగసహస్రంబులై తోఁచుచుండె నపుడు, వనితతమకంబుఁ దెలుప నెవ్వరి వశంబు. 72

చ. పలుకులలోని ప్రార్థనయు భావములోఁ గల తెంపు మోములో
వెలవెల చూపులోఁ బొడము విన్న నయూర్పులలో వణంకుని
మ్ములఁ బొడగాంచి యమ్మదన మోహనుఁ డెంతయు సంతసించెఁ దా
వలపులమర్మముల్ దెలియవచ్చుఁగదా ఘనులైనవారికిన్. 73

వ. అప్పుడు. 74

సీ. అకలంకచంద్రబింబాననయూరు దేశంబుల వెంట సంచరణచేసి
కోమలాంగినితంబభూమండలమునకుఁ గ్రమముతోడఁ బ్రదక్షిణములొనర్చి
మృగనేత్ర గంభీరమగు నాభిసరసిలో నవగాహనక్రీడ లాచరించి
గంధసింధురయానకఠినకుచోత్తుంగశైలాగ్రమునఁ బునశ్చరణ సలిపి
తే. పడఁతిమందస్మితసుధానుభవతననిమి, షత్వమును గాంచెఁ గానిపాంచశరిచూపు
లపున రావృత్తిమోక్షంబు నందవయ్యెఁ, గాముకులపుణ్యములు భోగకారణములు. 75

సీ. తనువులదిగుపాలుకనుదోయి బెళకుముత్యాలరాసులు తలఁబ్రాలు చేసి
తూరుదుండెములాడుతోడవులరుచి దీపకళికలు మంగళార్తులుగఁ జేసి
యలఁతఁజిప్పిలు ఘాలముల ఘర్మజలము మొగ్గలగుంపు తగుబాసికములు చేసి
పొదివి మేనులఁ దోఁచు పులకాంకురంబుల తుకము జాజాలపాలికలు చేసి
తే. సంప్రకాశించు విరహాగ్ని సాక్షిగాఁగ, బాణకన్యానిరుద్ధులపరిణయంబు
నర్థిగావించె మకరమీనాధిపతుల, యదను దెలిసిన ననవింటి యాజ్ఞికుండు 76

క. లలనామణి కప్పుడుగు, బ్బలపొంగున బిగిసి అవికపక్కున బగిలెన్
జిలుకరహదారురాహుతు, తలిరాకుపిరంగి విసరు దాఁకెన నంగన్. 77

మ. రమణిం గౌబ్బునఁ గౌఁగిలించి పయికిన్ రాఁదీయుచోఁ గల్లనం
గమనీయాంగద హేమకాంచరశనాఘంటారవంబుల్ష్మె

కముహూర్తంబిదియంచుఁ దెల్పుచుమహాకందర్పమౌహూర్తికా
సముహస్తాయసదండభిద్భవఘణాంచల్లోహయంత్రాకృతిన్. 78

ఉ. కాంచనగాత్రిముద్దువగఁ గాంచికవుంగిటఁగుబ్బలంటఁగఁగి
లించిసుధాధరంబుఁగబళించిహసించికపోలపాళిఁజుం
బించిచమత్కరించివలపించికళల్గరఁగించిమించిసా
క్కించికమున్సుఖించికిలికించితకేళిరమించెవేడుకన్. 79

సీ. సురుచిరాంబరబంధవరణంబు భేదించి వ్రీడాబలంబులవిఱుగఁదోలి
ఘనకుచశైలదుర్గములలగ్గలుపట్టి జఘనవసుంధరాచక్రమాఁగి
యూరూరుసంయుక్తతోరణంబులుగట్టి చతురుఁడైమన్యదేశంబుఁబొదివి
యంగాంగములుభుజాహంకృతిలోఁగొని యకాననభండారమాక్రమించి

తే. సురతసంగతిజయలక్ష్మిసొరిదిగాంచి, తరుణికౌఁగిలినిజరాజధానిగాఁగ
నెలమిమన్మథసామ్రాజ్యమేలుచుండె, సిద్ధసంకల్పుఁడయ్యనిరుద్ధవిభుఁడు. 80

ఉ. చంచలలోచనన్సురతసౌఖ్యమునన్గరఁగించెనంచువ
ర్ణించఁగనేటికిన్వపుఁబేరురులొడ్డిజగంబువారిమో
గ్గించెడివానిపెద్దకొడుకేయఁటరూపవిలాసవైఖరి
న్మించినయింతికిన్వలవనేరఁడొతావలపింపనేరఁడో. 81

సీ. జలచరనేత్రకన్నులవెరపింపుకేయెత్తినబిరుదాంకమేటఁగలిపి
కార్ముకభ్రూయుగకనుబొమ్మవంపుకేపట్టినవిల్లునిష్ఫలముచేసి
లలితశుకాలాపపలుకుజంకెనలకేమావులవందంవపోవఁదోలి
చెలఁగుపల్లవపాణిచేగద్దికలకెకృపాణంబులడవులపాలుచేసి

తే. ప్రియునిసాహాయ్యమునవిజృంభించుచున్న, వెలఁదితోవిగ్రహింపనవేళయనుచు
సమరరంగప్రచారంబుసన్న్యసించి, యంగజుఁడుకార్యమెఱిఁగి సమాశ్రయించె. 82

చ. వలచినపొందులైమనసువచ్చినచక్కఁదనంబులై భ్రమల్
కొలిపెడియౌవనంబులయికూరుములన్దినక్రొత్తలైకళల్
దెలిసిననేర్పులైకౌదవలేకరమింపఁగఁగల్గినట్టియా
చెలువుఁడునింతియుందొలుతఁజేసినపుణ్యఫలంబులెట్టివో. 83

గీ. అంతనానవోఢయానందమునఁదను, సురతమునజయింపఁబరిభవంబు
నొందియున్నయట్టికందర్పువదనంబు, తెల్లవారినట్లుతెల్లవాఱె. 84

ఉ. చిందఱవందఱైయసురసేనలుడెందమునన్భయాకులం
బందిపతంగపుంగవశతాంగరథాంగమహోగ్రధాటినం
దందడుడంగినట్టులుదయార్కనిరాకనడంగెఁజీఁకటుల్
గొందులసందులన్గుహలగుట్టలబుట్టలచాటుమాటులన్. 85

శా. ప్రాతఃకాలమహాబలాఢ్యుఁడు నిశాప్రత్యర్థి వీరుం బరా
భూతుం జేసి సమస్తదిగ్విజయుఁడై పూర్ణీభవత్ప్రాభవ
ఖ్యాతిం గైకొనియున్న వేళ జయతూర్యంబుల్ చెలంగించిన
ట్లాతర్వాతఁ జెలంగెఁ గుక్కుటసముద్యత్కంఠనాదార్భటుల్. 86

వ. మఱియు నాసమయంబునం బ్రణయకలహవ్యాపారంబులం బరాఙ్ముఖులై మానముద్రలు వహించి పరస్పర తనుస్పర్శనంబులు గాకయుండ నేకశయ్యం బవళించియుండియు మకరధ్వజుండు మండలీకృత కోదండుండై ప్రయోగించు కుసుమకాండంబులం బొడము హృదయవ్యథలం బొరలుచుండియు నాభిమానికంబులం దెచ్చుకోలు ధైర్యంబులనుండియు సూచితోహర్ముఖంబులైన తామ్రచూడకంఠనినాదంబులు కర్ణకఠోరంబులై వినంబడిన నులికిపడి దిగులొందుచుఁ జలంబులు విడిచి మనంబులు గరంగి మహానిద్రావసాన పరివర్తితాభిముఖశరీరులై యొండొరులం గౌఁగిలించుకొని తమకపుఁగూటములం దనుకపు నారతులకు నవకాశంబు లేని ప్రొద్దు విచారించి యొకరినొకరి దూఱిపలుకుచు నిట్టూర్పు నిగుడించి దంపతులవలనను నరవిందబృందంబులతోడ వికసితంబులగు హృదయారవిందంబులం దమకునామనిర్తైన యవ్వేళ చుంబనపరిరంభణ నఖదంతక్షతాదివినోదంబులం బంకజాసనార్థ పంకజాసన రతిబంధసౌఖ్యంబులం జొక్కు పద్మినీ పాంచాలురవలనను శారికాకీరమయూర కలకంఠ కలరవకపోత కలహంసప్రముఖంబులైన విహంగమనివహంబుల కలకలంబుల మనోహరంబులై వెలయు లవంగ క్రముక చాంపేయపున్నాగ నారికేళ చందనమందార కదంబఖర్జూరాది మహీరుహంబులం బ్రశస్తంబులగు నుద్యానవనంబులవలనను దేవభూపాలమందిరంబులయందు భగవత్కీర్తనంబులు సేయు వైణవికమార్దంగికాది గాయకనికరంబుల జంత్రగాత్రంబుల నుద్గీర్ణంబులగు భూపాల దేవగాంధారి మలహరి దేశాక్షి వసంత మంగళకౌశిక ప్రముఖ స్త్రీపురుషరాగస్వరగ్రామంబుల నభిరామంబులై ధ్రువరూపకాదితాళంబుల హేరాళంబులగు సంగీతనాదంబులవలనను స్నానసంధ్యావందనాద్యనుష్ఠానంబుల నిష్ఠాగరిష్ఠులగు బ్రాహ్మణసమూహ సంకీర్ణంబులైన జలాశయస్థానంబులవలనను గోపాలకులు నిజనామాంకంబులంకించి పిలుచుచుం గ్రేపులవిడుచు సన్నాహంబుల నంభానినాదంబులు సేయుచు హుంకారంబులతోడ వదనంబులెత్తి కర్ణంబులు నిక్కించి తమతమవత్సంబుల కెదురుసూచు ధేనువితానంబులవలనను దీర్ఘికాతరంగడోలాజాలంబులఁ నీఁదులాడుచు నినాదంబులొనరించు మరాళ బలాకచక్రవాక జలకుక్కుటాది పక్షికదంబంబులవలనను వర్ణనీయవైభవసమేతంబై ప్రభాతంబు వర్తించెనంత. 87

తే. గగనవీథినివాహ్యాళిఁ గదలుపద్మ, బాంధవప్రభుమందరఁ బట్టుసూర్య
పుటముగొడుగులపడగల ప్రోవనంగ, నమరెఁ గెంజాయ ప్రథమదిగంతరమున. 88

మ. తమముం బాయఁగఁ జేసి రాగగుణముం దప్పించి సన్మార్గవ
ర్తిమతం బొప్పఁ దపంబు పెంపున సువర్ధిష్ణుత్వముం గాంచి లో
కము లెల్లం గనుఁగొంచు సజ్జననమస్కారార్ఘ్యదానంబులం
బ్రమదం బొంది వెలింగె యోగికరణిం బ్రద్యోతనుం డయ్యెడన్. 89

వ. అప్పుడు. 90

శా. గోరుల్నాటినగుబ్బచన్నులను జిక్కుల్వడ్డ హారావళుల్
జారం జెమ్మటముద్దుఁ జెక్కులను స్రస్తంబైన ధమ్మిల్లముం
దీరై నిద్దురదేరు కన్నులును నాతిం జూడ నవ్వేళ నా
య్యారంబుల్విభునాత్మఁ గైకొనియె మోహభ్రాంతి రెట్టింపగాన్. 91

సీ. అకలంకరాజబింబాననంబులయందు నిదురతమంబులు ముదురుకొనఁగఁ
దాంబూలరాగసుందరమైన మోవులు మొనపంటినాటులముద్దుగులుక
వీడిచిక్కులువడ్డ వేణీభరంబులు జాతినీలంబులచాయలీన
ఘర్మబిందువులచేఁ గరఁగిన మైపూఁత మృగనాభివాసనల్బుగులుకొనఁగ
తే. నొకరొకరిఁ జూచు నరసిగ్గుటోరచూపు, దగిలియున్నట్టి ప్రేమబంధములముళ్లు
బిగువుగొలుపంగఁ బ్రేయసీప్రియులు కేళి, శయ్య పైడిగ్గి సమ్మదస్వాంతులగుచు. 92

క. కాలోచితకృత్యంబులు, లీలంగావించి సరసలేపనసుమనో
మాలాంబరభూషణజా, లాలంకృతగాత్రులగుచు నతిమోదమునన్. 93

వ. ఇవ్విధంబున నవ్వధూవరులు ప్రాణంబులకంటె నతిశయంబగు విశ్వాసంబుగలుగు చిత్రరేఖాముఖకతిపయపరిచారికాసహాయులై యితరజనంబులకెవ్వరికిం జేరరాని రహస్యమందిరంబున నిగూఢప్రవర్తనంబుల నిచ్ఛానుగుణంబులైన సరససల్లాపంబులం జెలంగుచు, శృంగారవనవాటికల మెలంగుచు, సరసాహారదుకూలచందనకుసుమాది భోగంబులం బ్రమోదించుచుఁ, గంజకైరవకల్హారకమనీయకమలాకరంబులఁ జలక్రీడావిహారంబుల వినోదించుచు, గ్రామ్యవేణుదారితఖల్లరీముఖేంద్రాణిజృంభితాదికరణంబుల స్త్రీపురుషరూపంబులఁ జిత్రించిన కేళిచిత్రపటంబు లవలోకించుటవలనఁ గూటములకుఁ గ్రొత్తజికంబు సంపాదించుచు ముచ్చటలంగలయుచు, సురతజనితశ్రమంబులసొలయుచు, నిది రాత్రి యిది దినంబని తెలియనియ్యని మోహాతిశయంబుల దేహంబులు జీవంబులు నొక్కటిగాఁ దలంచుచు, దినంబులు క్షణంబులగతిం గ్రమించుచు నవాఙ్మనోగోచరంబైన యానందపారావారంబునం దేలుచుండి మఱియొక్కనాఁడు.

సీ. అలఁతఁ బాపెడు నవ్వులమృతంపుఁ దేటలచిలుకరింపుల ప్రేమతొలకరింప
వీనులనరసోఁకు వీడ్యంపుఁ దావులపలుకరింపుల మేను పులకరింప
సురతంపుటీరువులసొంపు నింపుపిఱుందు చెంగలింపుల మేను దొంగలింప
విడిచియు విషఁ జాలకెడ తాఁకు సిగ్గు మోమోరసింపుల యింపు దారసింపఁ

తే. గలికి తేలింపుఁ జూపులఁ గరఁగి కరఁగి, సొలపు నెయ్యంపుఁ జిన్నెలఁ జొక్కి చొక్కి
యివ్విధంబున నాయకుఁ డిందువదన, యుపరిసురతసుఖాంబుధి నోలలాడె. 95

సీ. కెమ్మోవి రుచులాన నిమ్మని విభు వేఁడుకొనినఁ గొమ్మ నియ్యాసకొలిపి యాన
వచ్చిన నియ్యకవదన మిట్టటుఁ ద్రిప్పి యలయింపఁ గాఁ గోపమగ్గలించి
కరములఁ జెక్కిలిగవ యొత్తిపట్టి పంటను మోవిఁ గొని చుఱుక్కనఁగ నొక్కి
యిటువలెఁ జేయకు మెన్నటికిఁ గనని దట్టించి చెక్కిలి గొట్టునపుడు
తే. కంకణంబుల రావంబు గల్లుమనియెఁ, జేతి యురవడి తాఁకునఁ జెళ్లుమనియె
వల్లభుని మేనఁ బులకలు జల్లుమనియెఁ, గుసుమశరుమూఁక నవ్వులు గొల్లుమనియె. 96

మ. నిచయాభావనటన్నితంబతటయోషిద్రత్నకించిచ్చల
త్కుచపాటీరరసాత్తఘర్మజలబిందుస్వచ్ఛముక్తామణి
ప్రచయాంచత్స్వతనాభిరాముసుసుహాబాహాంతరుండై సుఖిం
పుచు మెచ్చెన్ రతిరాజనందనుఁడు తత్పుంభావసంభోగముల్. 97

సీ. విల్లెక్కు డించక వేసిన మదనుండు పలుమాఱు కుంటెనపనులు నడప
సెగలచే స్రుక్కఁ జేసిన మందపవనుండు చెలిమితో నెమ్మేని చెమటలార్ప
నుదుటు వెన్నెలకాఁక నుడుకఁ జేసిన చంద్రుఁడు మరి శైత్యోపచారములు సేయఁ
జెవులు గాసిల రొదల్చేసిన చిలుకలు ముద్దుమాటలు పల్కి ప్రొద్దుఁ గడప
తే. శుకకలాలాపప్రాణనాయకునిఁ గూడి, నిండువేడుక విహరించుచుండె నపుడు
మేలు గలిగి సుఖించెడి వేళ యందు, భువిని బగవారలైన బంధువులు గారె. 98

క. ఎక్కువలగు మక్కువలను, జక్కవలను బోలి యిట్లు సరసత నెలవా
ళ్లిక్కువలఁ గలిసియుండఁగ, నక్కువలయనేత్ర గర్భమయ్యెడఁ దాల్చెన్. 99

తే. చక్రభావనచేఁ గాంచి శక్తిదవకుఁ, బ్రాపుగలుగుటనో లేమిఁ బాపుకొనియె
వెలఁది నడుమంతమాత్రనే విఱ్ఱవీఁగె, నహహ నడుమంతరపుఁ గల్మి కది నిజంబు. 100

మ. అసమాస్త్రుండను గారడీఁ డతివగర్భాయాసనిశ్శ్వాసమం
త్రసముచ్చారణ సేయ నాభివివరాంతస్సీమయందుండి సా
హసభావంబున నిర్గమించి సఫణంబై యాడు నీలాహిరీ
తిసరోజాననరోమరాజి చెలువొందెం జూడు విస్తీర్ణమై. 101

ఉ. మెల్లని కౌఁగిలింపులును మెత్తని మాటలు లేఁత ముద్దులుం
జల్లని చూపులుం గులుకుఁ జల్లెడు నవ్వులు నేర్పుగల్మి యుక్
జెల్లని హామికల్తరువు సేయని కూటములయ్యె భావముల్
వల్లభునందు వేఁకటి యులంత నెలంతకు నాఁటి నాఁటికిన్. 102

సీ. ఊరువులై కొనల నల్లొప్పు చన్నులు కరగ్రహణతకొక వింత కాంతిఁ జేయఁ
తెలిదమ్మిచాయలు దేరు చెక్కులు ముద్దుఁగొనుటకు నొకవింత కోర్కె వొడము

వలపుసొల్పులఁబల్కుపలుకులువీనులవినుటకునొకవింతవేడ్కయొదవఁ
గమ్మనివాసనల్గ్రమ్మువాతెరతేనెలానుటకొకవింతయాసఁగొలుప
తే. మెత్తనైమెఱుఁగెక్కినమేనుకౌఁగి, వింతకొకలింతముచ్చటసంతరింప
గర్భిణీరతజనితసౌఖ్యమునఁజొక్కి, యుండెనవ్వేళయాసువంశమండనుండు. 103
వ. అంత. 104
ఉ. మందిరపాలికాజనులుమానినిఁగన్గొనిగర్భభారమే
చందమునన్ఘటించెననిసంశయమున్భయమున్విచారముఁ
డెందమునన్జనింపఁగవడింబఱదెంచిరహస్యరీతిసం
క్రందనవైరితోడవివరంబుననిట్లనిపల్కిరత్తఱిన్. 105
చ. చెలఁగిభవత్తనూభవవసించుగృహాంతముపోతుటీఁగయున్
బోలయకయుండఁగాఁచుకొనిపూనికనుండఁగనేమిమాయయో
తెలియఁగఁజాలమమ్మదవతీమణిగర్భభరంబుఁదాల్చెని
న్నెళవుగృహంబులోపలనునిక్కముగావివరింపఁగాఁదగున్. 106
వ. అని విన్నవించిన. 107
ఉ. ఖేదముక్రోధమున్మదినిఁగీల్కొనబాహుబలాఢ్యులైనక్ర
వ్యాదులఁగొందఱన్గనియుపాంగనకేళిశిరోగృహాంతరం
బాదిగనంతటంగలయనారసియిక్కొఱగామిదుర్మదో
న్మాదతఁజేసినట్టిఖలునాకడకుంగొనిరండుతీవ్రతన్. 108
క. అనిపలికినరోషానిల, జనితస్ఫుటవిస్ఫులింగచయభాతినిలో
చనరక్తదీప్తులడరఁగ, దనుజులువడినేగుదెంచితత్క్రోధమునన్. 109
మ. అమలేందూపలవేదికాస్థలమునందాసీనుఁడైయయ్యుషా
రమణీరత్నముతోడనక్షనిపుణారంభంబునంద్యూతసం
భ్రమకేళీరతినున్నపంచశరసామ్రాజ్యాధిపత్యప్రసి
ద్ధమనోజ్ఞప్రతిభాసమృద్ధుననిరుద్ధుంగాంచిక్రోధాత్ములై. 110
మ. భయదాహంకృతిఁజక్రముద్గరగదాప్రాసాదిహేతిచ్ఛటో
దయదుర్జ్గాలదగద్ధగల్మిగుడనాదైత్యుల్విజృంభింపని
ర్భయుఁడైయాగ్రహవృత్తినుగ్రపరిఘప్రాంచద్భుజాదండుఁడై
లయకాలాంతకుభంగివారలపయిన్లంఘించిఘట్టించుచున్. 111
చ. తలలుపగిల్చికంఠములుదగ్రతఁద్రుంచిభుజప్రదేశముల్
నలినలిగాఁగమోదినిటలంబులువ్రక్కలుసేసిదంతముల్
డులిచియురస్థలుల్పదిపిడొక్కలుచించిభయంకరాకృతిన్
సలిపెరణంబురక్కసులుచచ్చియునొచ్చియువిచ్చిపాఱఁగన్. 112

క. హతశేషులుభయవిహ్వల, మతులై యేతెంచి కదనమార్గముఁ దెలుపన్
వితతంబుగ నాజ్యాహుతి, నతిశయజాజ్జ్వల్యమానమగు వహ్నిక్రియన్. 113

వ. బాణుండత్యుగ్రరౌద్రముద్రాసమున్నిద్రనేత్రకోణుండును, సాహసాటోపధురీణుండును నై కదిసె నయ్యనిరుద్ధుండును, సమరసన్నద్ధుండును, భుజావష్టంభసమృద్ధుండును నై యతనితోడం దలపడియె నట్లయ్యిరువురును గంఠీరవంబులచందంబు, బెబ్బులులతెఱంగున, మత్తమాతంగంబులకైవడి, శరభంబులవిధంబున, గండభేరుండంబుల చాడ్పున, రోషావేశంబులు రెట్టింప, జయకాంక్షలు ముప్పిరిగొన, తర్జనభర్జనంబుల గర్జిల్లుచు, నన్యోన్యముష్టిఘాతంబులను, బరస్పరపాదపార్ష్ణిప్రహారంబులను, నితరేతరమర్మభేదంబులను, బాహాబాహియుఁ గేశాకేశియుంగాఁ బెనంగ, నయ్యిరువురకున్ రణంబు దారుణంబై చెల్లుచుండె నప్పుడా ఋశ్యకేతు నుద్దేశించి యశరీరవాణి యిట్లనియె. 114

క. యదువంశతిలకవీనికి, నిది జయకాలంబు పెనఁగ నేటికి హరిచే
నొదవు నపజయము వీనికిఁ, గదియు శుభము నీకు నచిరకాలమునందున్. 115

గీ. అనియె నమ్మాట వీనులయందుఁ దగిలి, రిపుమహీరుహవిదళనోద్వృత్తిఁ గెరలు
యదుకులాగ్రణి యాగ్రహోదగ్రకరిని, నిష్ఠురాంకుశభూతమై నిలువరించె. 116

వ. అప్పుడు. 117

ఉ. బాహుబలోద్ధతిం బ్రళయభైరవుభంగిఁ బరాక్రమించి య
వ్యాహతలీల వాని బెగడందఁగఁ జేసియుఁ గార్యమెంచి దే
వాహితు చేతఁ బట్టువడె నాహనుమంతుఁడు శక్రజిత్తుచే
నాహవభూమిఁ బట్టువడినట్లు ప్రశాంతనిజోగ్రకోపుఁడై. 118

క. వనితాసంపర్కంబున, ననిరుద్ధు నిరుద్ధుఁ జేసె నరివర్గంబున్
వనితాసంపర్కంబున, ననిరుద్ధు నిరుద్ధుఁ జేయు నరివర్గంబున్. 119

వ. ఇవ్విధంబున. 120

గీ. పట్టుకొని యాఁపు సేయించె బాణుఁ డతని, నపుడు తద్భంగజనితఖేదాంధకార
భిన్నహృదయారవిందయై కేవలంబు, నయ్యుషాంగన సంతాపమందుచుండె. 121

సీ. వేకువఁ గాంతిదప్పిన చంద్రబింబంబు విధమున నెమ్మోము వెల్లఁబోయెఁ
బగలింటి సెగలచే సొగటొందు పూఁదీఁగె వడువున నెమ్మేను వాడు చెందె
మునిమాపు జిగిఁ దొలంగిన తమ్మితేకులరీతిఁ గన్నుల దైన్యరేఖఁ దోఁచెఁ
దగు రేయి హిమమంటు తాంబూలదళముల చెలువున చెక్కిళ్లు చెమటదోఁగెఁ

తే. జిన్నఁబోవుచుఁ జెక్కిటఁ జేయిఁ జేర్చి, యాటపాటలపై వేడ్కలన్ని మఱచి
విరహసంతాపవేదన వేఁగుచుండె, నేమి చెప్పుదు నయ్యుషాకోమలాంగి. 122

గీ. వీడుముఖకాంతిపసివాఱువాడుమేను, నెండుకెమ్మోవిబాష్పముల్నిండుకన్ను
లామనోవ్యథఁగనుఁగొన్నరామరామ, జగతిఁబగవారికైననుజాలిగాదె. 123

వ. ఇట్లుమనోహరాంగి విరహానలసంతప్తమానహృదయురాలైయుండె నంతనిక్కడ. 124

మ. అనిరుద్ధుండుపురంబులోపలనులేఁడాశ్చర్యమేమోకదా
యనుకొంచున్వసుదేవముఖ్యులువిచారాక్రాంతచేతస్కులై
యనుమానించుచుభృత్యకోటులనుశోధ్యస్థానముల్వాడఁబం
చినవారెందును గానమంచుమరలంజేరంగనిర్యత్నులై. 125

ఉ. తల్లియుఁదండ్రియున్బహువిధంబులఖేదమునొందుచుండఁగాఁ
బల్లవకోమలాంగియగుభార్యవియోగముచేఁగృశింపఁగా
నెల్లప్రజల్తదీయవ్యథలెంచివిచారమునొందుగోపికా
వల్లభుఁడంతయున్హృదయవారిజమందునెఱింగియుండియున్. 126

క. కానున్నకార్యమయ్యెడు, నేనిప్పుడువీరితోడనిజముగఁదెలుపం
గానేలయనుచుమాయా, మానుషవేషుండుకార్యమతిచేనుండెన్. 127

వ. అని శుకుండు పలికెననిన నటమీఁదటికథావృత్తాంతంబెఱింగింపు మనుటయు. 128

ఉ. అండభవప్రకాండగమనాదరపండితపుండరీకమా
ర్తండదిశేభతుండభుజదండధృతాంబుజజాండభాండరు
ట్మండలమూర్తికుండలిపమండనచండతరైకకాండమా
ర్తాండదరమేశరత్నమయకుండలమండితగండమండలా. 120

క. శ్రితరాజహంసయోగా, యతిదివ్యవిలోక నాత్మయాగమహితగా
శ్రితరాజహంసయోగా, యతదివ్యవిలోక నాత్మయాగమహితగా. 13)

స్రగ్ధర. ప్రతాపవద్రిపుద్రుమప్రభంజనప్రభంజనా
క్రతుక్రియాచరిష్టమానిరంజనానిరంజనా
యతిస్థిరత్రిలోకభోగదాకరాగదాకరా
ప్రతిష్ఠితాంబుధిభ్రమద్ధరాధరాధరాధరా. 131

గద్య. ఇది శ్రీమంగళాచలనృసింహకృపాప్రసాద సంప్రాప్తవిద్యావైభవ కనుపర్తిరా
యనమంత్రితనూభవ సుజనహితకృత్య నిత్యాబ్బయామాత్య ప్రణీతంబైన యనిరు
ద్ధచరిత్రం బను మహాప్రబంధంబునందుఁ తృతీయాశ్వాసము.

రాజిల్లుతులసీపయోజాక్షమాలికల్ఫలశలాటులతోడి గెలలుగాఁ
హరినామసంకీర్తనాలాపనినదంబుశుక శారికాపికసూక్తి గాఁగ
భసితలిప్తాంగరుచిసితప్రభలు నిగుడ, గహ్వరీభాగవిహరణగతివిలాస
జంగమాకారకల్పభూజంబు భాతి, నాకమునసుండి విచ్చేసె నారదుండు. 7

చ. నయనయుగంబునందుఁ గరుణారసవృష్టి చెలంగ భూషణో
దయరుచిచంచలాలతవిధంబునఁ బెంపురహింప సాధుసం
చయముఖచాతకంబులకు సౌఖ్య మొసంగ సభానభస్థలిన్
నయగుణశోభియై వెలయునందతనూభవనీల మేఘమున్. 8

గీ. కాంచియానందహృదయుఁడైకదియవచ్చు, సంయమీంద్రునిఁ గనిలేచి సపరివారుఁ
డగుచుఁ బ్రణమిల్లి కనక సింహాసనస్థుఁ, జేసి యర్ఘ్యాదివిధులఁ బూజించునపుడు. 9

క. శ్రీరస్తుకుశలమస్తుమ, నోరథసంసిద్ధిరస్తునుత్య శ్రీమ
న్నారాయణభవ తేయని, సారెకుదీవించిపలికెజలజాక్షునితోన్. 10

క. తలిదండ్రులన్నదమ్ములుఁ, గులసతులును బుత్త్రపౌత్త్రకోటియు నాప్తుల్
చెలులుం జుట్టములును భృ, త్యులుఁ బౌరులు సుఖులరగుచునున్నారుగదా. 11

వ. అనిన నమ్మునికుంజరుండు మందస్మితముఖారవిందుండగుచు శతానందనందనునకిట్లనియె.

గీ. కమలజాత్మజమీయనుగ్రహమువలన, వర్తమానమునందు సర్వము శుభంబు
భావికాలంబునకును శుభంబు నిజము, తావకాగమనంబు నిదానమగుట. 13

చ. పరమమునీంద్రమీచరణపద్మపవిత్రపరాగ లేశమె
వ్వరిగృహసీమనుం బొరయువారి పురాకృత పుణ్య మెట్టిదో
దురితములన్నియుం దొలఁగుఁ దోడనె భాగ్యము లెల్లఁ జేకుఱున్
నిరుపమ మోక్షలక్ష్మియును నిక్కము గాలభియించువారికిన్. 14

వ. అని మఱియుఁ దదీయమహిమానురూపంబు లగుమధురాలాపంబులు పలుకుచుండి
తదనంతరంబ, ప్రసంగవశంబుననిట్లనియె.

శా. అయ్యా మాయనిరుద్ధుఁ డెందరిగనో యాకస్మికంబౌటచే
నయ్యైచోటులఁ జూడఁబంచితిమి గోరంతైన నవ్వార్తలే
దయ్యెన్వానిఁ దలంచి మామక జనం బత్యంత చింతామయం
బయ్యెట్లున్నది సేయఁగావలయు కార్యం బానతీయన్దగున్. 16

మ. అనిసంకృష్ణుని మోముఁ జూచి దరహాసాంచన్ముఖాంభోజుఁడై
ముని నాథాగ్రణిపల్కె సర్వమునకున్మూలంబవై సాక్షివై
పెనుపన్మన్పఁగఁ గర్తవై పరుఁడవై పెంపొందియు న్నీవెఱుం
గనిచందంబున నన్నుఁ గార్యమడుగంగా నెంతధన్యుండనో. 17

వ. నే నెఱింగినయర్థంబు విన్నవించెద నవధరింపుము. 18

సీ. శోణపురియందుబాణాసురుం డనాహతశౌర్యశాలి సహస్రబాహుఁ
డతనికూఁతురురూపయౌవనభాగ్యలక్షణ కళావతియుషాకన్యయొసఁగు
నాయింతికలలోన ననిరుద్ధుఁబొడ గాంచి మోహించిసంతాపమునఁగృశింపఁ
జెలిక త్తెయైతగుచిత్ర రేఖాంగనయాత్మీయయోగవిద్యానిరూఢి
తే. నింగి నే తెంచిశయ్యపై నిదురవోవు, వానిఁగొనిపోయియాచంద్రవదనఁగూర్చె
నతఁడుఁదత్కాలికించితరతిసుఖాబ్ధి, మగ్నుఁడైయుండె నితరంబుమఱచియందు. 19
ఉ. అంతటగర్భమయ్యెజలజాక్షికి నవ్విధ మెల్ల బాణుఁడా
చెంత మెలంగునంగ నలచేవిని దైత్యులఁబంపు వెట్టినం
బంతముతోడ వారదనుఁబట్టఁగ వచ్చినసింహశాబకం
బెంతయుఁదీవ్రతన్మదగజేంద్రములన్వదలించు కైవడిన్. 20
వ. హతశేషులుపోయి విన్నవించిన నతండు. 21
ఉ. చంపిననాగ్రహంబున నిశాచరుఁడార్చి యెదిర్చి పేర్చినం
దెంపును బెంపునుంగలిగిధీకొనియుద్ధముఁజేసి చేసిని
ర్జింపఁగలేక దైవగతిచేననిరుద్ధుఁడువాని చేత బం
ధింపఁబడెన్ దశాస్యజఫణిప్రద రావృత రాఘవాకృతిన్. 22
వ. జంబూద్వీపంబునం గల్గువిశేషంబులం జూచుటకై విశ్వంభరాభాగంబునసంచరించి
శోణనగరప్రాంతమార్గంబున స్వర్గంబునకుంబోవుచుండి యీయోగక్షేమంబువినుటం
జేసి తెలియఁబలుక న్వలసె నిటమీఁదటికార్యంబు చతుర్థోపాయసాధ్యంబగుట
మీచిత్తంబునఁ దోఁచియున్నదేకదా యథోచితప్రయత్నంబు సేయునది. మీకు
నభ్యుదయపరంపరాభివృద్ధియయ్యెడుఁబోయివచ్చెదనని గోవిందునిచేత నామంత్రి
తుండై నారదుండు యథేచ్ఛావిహారంబుననరిగె అప్పుడు ప్రద్యుమ్నతనూభవ క్షేమ
వార్తాకర్ణనంబునంబొడము మోదంబును దదీయపరాజయవృత్తాంతశ్రవణసంజనితం
బగుఖేదంబును దత్పరిపంథి సంహరణోద్రేకం బగురోషంబును ముప్పిరిగొనిహృద
యంబులం గలయనల్లి ముఖంబుల నాక్రమింప యాదవసమూహంబులు ముకుంద
వదనారవిందంబవలోకించుచుండినవార లగుచుండి రప్పుడు పుండరీకాక్షుండు
మంత్రిపుంగవుల నవలోకించి దండయాత్రకుఁ జతురంగబలంబు నాయితంబుగ
మ్మని నియోగింపుఁడనిన వారునుద్దండ దండనాయకులఁ బడవాళ్లనుం బిలిపించి
తత్ప్రకారంబుఁదెలిపిన వారునుం దదీయ ప్రయత్న పరాయణులైయుండిరి. 23
క. భేరీధణంధణంధణ, భూరిధ్వానమునభూనభోభాగంబుల్
భోరుమనిమ్రోసెనాశా, వారణములు బెదరె నదరె వసుధాధరముల్. 24
ఉ. పాపయుతత్రిషష్ఠముశుభస్థితకేంద్రముకార్యపూర్ణదృ
గ్వ్యాపకముం గదాయనిశరాసనలగ్నముచంద్రహోరను

ద్దీపితపుష్కరాంశగణుతించివిశేషముహూర్తమంచుమే
ధాపరిపూర్ణులైనసుధావిబుధుల్వినుతింపనయ్యెడన్. 25

సీ. అంతరాంతరనిబద్ధానూనఘంటికాఖండఘణంఘణంఘణరవంబు
శుభగుణోజ్జ్వలసైన్యసుగ్రీవమేఘపుష్పవలాహకతురంగభాసురంబు
ఘనపతాకాగ్రజాగ్రజ్జిహ్మగవిపక్షిపక్షరుగ్భాషితాంబరతలంబు
చక్రవిభ్రమణసంజనితనిర్ఘోషభగ్నదిశామతంగజకర్ణకుహర
తే. మహితలోచనదుర్నిరీక్షాత్మరాంశు, మాలికోగ్రసహస్రారమండితంబు
నైనరథమెక్కి పుండరీకాక్షుఁడపుడు, కదలెశతకోటిసూర్యప్రకాశుఁడగుచు. 26

శా. ఖేలత్తాళతరుధ్వజస్ఫురితమైక్రేంకారపత్కింకిణీ
మాలాజాలనిభాత్యుదాత్తగళశుంభద్ఘోటకోదగ్రమై
శ్రీలంబొల్చుశతాంగమెక్కి యరిగెన్సీరాయుధుండుల్లస
త్కైలాసాచలసన్నిభప్రభలెసంగన్సంగరోద్యోగియై. 27

చ నిరుపమపద్మరాగమణినిర్మితభూషణసంప్రయుక్తసుం
దరతరనీలవిగ్రహఘనద్యుతిపుంజముసేంద్రచాపవి
స్ఫురితపయోధరంబుగఁజూడ్కులకింపొనరింపమన్మథుం
డరిగెసమీనకేతనసమగ్రశతాంగపరాధిరూఢుఁడై. 58

క. కృతవర్ముఁడుదేహాలం, కృతవర్ముఁడుశిఖరకరపరిస్ఫుటసంధీ
కృతధర్ముఁడుభీకరధి, క్కృతధర్ముఁడునగుమనరిగెఁగృష్ణునిమ్రోలన్. 29

ఉ. సాత్యకిచారుదేష్ణగదసాంబముఖుల్యదువీరులేగిరా
ద్ధత్యమునందురంగమమతంగజతుంగశతాంగసంస్థులై
హేత్యురుదీధితిచ్ఛటలుహేళివిలాసమునాక్రమింపలా
లిత్యసితాతపత్రతరళీకృతచామరాజమానులై. 30

సీ. చటులశుండాదండసంభూతఫూత్కారపవనాహతినిమేఘపఙ్క్తిచెదర
రమణీయదంతనిర్మలచాకచక్యకాంతులుపట్టపగలువెన్నెలలుగాయ
నై పాదఘీంకారఘోషార్భటిని ఖేచరాంగనల్పతులఁగవుంగిలింపఁ
జరదగ్రవిగ్రహస్ఫురణవజ్రికిఁబునర్జనితపక్షాహార్యశంకవొడమ
తే. ఘంటికాకింకిణీమాలికాసమూహ, ఘణఘణంఘణకిణికిణికిణినినాద
తాళవైలంబయానావధానములను, గంధబంధురసింధురఘటలునరిగె. 41

సీ. తేళ్ళభంగినిజౌకళించిచాపుటములొక్కమ్మడిపదినైదు నుఱికియుఱికి
పాతరకత్తెలవలెనిల్చియడుగులోనడుగుగానాట్యంబులాడియాడి
కుమ్మరసారెలకొలఁదిగిఱ్ఱునరెండుదిక్కులవలయముల్దిరిగితిరిగి
యనిలంబురీతిఱివ్వునఁదూఁగిధరణిపైఁబదములునిలుపకపఱచిపఱచి

తే. కరినరింఖాముహుర్ముహుర్లుళితభూప, రాగధూసరితామలరమ్యచికుర
సంచరద్విధూతఖచరచేలాంచలంబు, లగుచుఁగిహికిహికార్భటినరిగెహరులు. 32

భుజంగప్రయాతము.

భ్రమచ్చక్రనిర్ఘాతబాహుళ్యధాటిన్, క్షమామండలంబెల్ల సంక్షోభమందన్
సముత్తుంగరంగద్ధ్వజచ్ఛన్నశుంభ, త్తమోభిత్పథంబుల్ రథంబుల్గమించెన్. 33

శా. చిల్లాడంబులమీఁదటన్బిగువుకాసెల్జుట్టిపొంకంబువా
టిల్లన్వంకలుచెక్కిశూలములునీఁటెల్కత్తులుంగేళముల్
బల్లెంబుల్గొదలైనసాధనతతుల్బాహాబలోద్వృత్తిసం
ధిల్లన్దాల్చిపదాతికోటినడిచెన్దిక్చక్రమల్లాడఁగన్. 34

చ. గొడుగులుఫేనముల్తురగకుంజరముల్తిమినక్రసంచయం
బుడుగనివాద్యఘోషముమహోర్మిరవంబుపరిభ్రమింపఁగాఁ
బడుపటుహస్తభాస్వదరిపట్టికలుసుళ్లనుగాఁగ నెక్కుడున్
నడిశరచాపముల్గలిగివాహినివాహినిలీలనేగఁగన్. 35

గీ. క్షేమకారిదీర్చెచెలరేఁగియనుకూల, మారుతంబువీచెమాంసఖండ
ములునుబూర్ణకుంభములుపుష్పఫలములు, నెదురువడియెదురగహేషలెసఁగె. 36

వ. మఱియుఁ గళ్యాణకరంబులైనశకునంబు లెడనెడం బొడగనుచు నవుచు ముదంబున భూసురసమూహంబు లుచ్చైస్స్వనంబుననాశీర్వదించి దిగ్విజయోస్తుతథాస్తు వచన బాహుళ్య నినాదంబులును, బసిండిపళ్లెరంబులఁగర్పూరదీపికా సముదయంబు నించి నీరాజనంబు లొసఁగుచు బ్రాహ్మణ పుణ్య వనితాజనంబులు జయమంగళంబని పాడు మంగళకౌశిక రాగస్వరంబులును, సౌధశిఖరంబులందుండిచూచుచుఁ గుసుమలాజాక్షతవితానంబుపైఁ జల్లు పురంధ్రీనికర కరకంకణకాంచనకాచ ఝుణఝుణత్కార నాదంబు లిరుపార్శ్వంబులనిలిచిహృద్యగద్యపద్యంబుల బాహాటంబునం బొగడువంది మాగధసందోహంబులజయవిజయీభవశబ్దంబులును, విపంచీస్వరమండలరావణహస్తాదిజంత్రవాద్యంబులు మీటుచు సంగీతంబులుసేయు నాయకోత్తముల షడ్జ మధ్యమ గ్రామరవంబులును, భేరీమృదంగ పణవానక డిండిమ ప్రముఖవాద్య ధణధణత్కార రావంబులును, శంఖకాహళ వేణుప్రభృతితూర్య నిస్వనంబులును సమదవారణఘీంకారఘోషంబులును, దురంగహేషానినదంబులును, శతాంగచక్రనిర్ఘోషంబులును, బథికనికరశరాసనపుంజసింజినీ టంకారవిరావంబులును నేకీభవించి బ్రహ్మాండభాండ మధ్యంబునం బూర్ణీభవించి మహాకోలాహలంబై రాకానిశాకర బింబోదయ సందర్శనసముత్సాహసముజ్జృంభమాణ మహాంభోనిధిననుకరింప ద్వాదశాక్షోహిణీబలసమేతుండై కతిపయప్రయాణంబుల శోణపుటభేదనోపాంత ప్రదేశంబుఁజేరి యనర్ఘ కిరణవ్యాప్తచ్ఛాయాసాంద్ర సకలమహీరుహశోభితంబును, మధురజల సంపూర్ణప్ర

వాహ తటాకవాపీ సమూహభూయిష్ఠంబును నైన మనోహరస్థలంబునఁ బటకుటీరం
బు లెత్తించి యచ్చట వేలాలంఘనంబు చేసి రా సమయంబున. 37

క. బాణాసురగర్వము సం, క్షీణంబగు నింక ననుచుఁ జెప్పిన క్రియఁ గీ
ర్వాణులు సంతసమందఁగ, శ్రోణీజ్ఞాదత్కేతనంబు గూలెం బెలుచన్. 38

వ. అప్పు డమ్మురాంతకుండు తత్పురంబు దాడిపెట్టం బంచిన. 39

సీ. ప్రాకారములు ద్రవ్వి పడఁద్రోయువారును గోపురంబులు నేలఁ గూల్చువారు
సౌధయూధము నేలచదును చేసెడివారు వనభూజములు పీకి వైచువారు
కమలాకరములు భగ్నము సేయువారును ధనవస్తువులఁ గొల్లఁగొనెడివారు
యజ్ఞశాలలు వహ్నిసాత్కరించువారును దెగి పౌరజనుల బాధించువారు
తే. నగుచు యాదవవృష్ణిభోజాంధకాది, యోధవీరుల సైన్యంబు లుక్కు మిగిలి
తత్పురం బాక్రమించి యుద్దండవృత్తి, దాడివెట్టుట కబ్బాణదైత్యవిభుఁడు. 40

మ. నటదుద్యద్భ్రుకుటీభయంకరముఖాంతశ్శోణదృక్కోణవి
స్ఫుటదీప్తిచ్ఛటవిస్ఫులింగపటలోద్భూతంబు గావింపను
త్కటధాటీపటుతాకహాకహకహధ్వానాట్టహాసార్భటిం
జటులాహంకృతి విస్తరిల్ల సమరోత్సంక్రీడనోత్సాహియై. 41

మ. రణభేరీప్రకటాంకభాంకరణసంరావంబు త్రైలోక్యభీ
షణమై మ్రోయ భుజాసహస్రసముదంచచ్ఛాతహేతిచ్ఛటా
ఘృణిశోభిల్లనవర్ఘ్యరత్నఖచితప్రేంకచ్ఛతాంగాధిరో
హణుఁడై సంగరకేళికిన్ వెడలె నుద్యద్వాహినీయుక్తుఁడై. 42

గీ. వాని మొగసాలఁ గాఁపున్నవాఁడు గాన, యుద్ధసాహాయ్యమునకు నుద్యుక్తుఁడయ్యె
భక్తసులభుండు శాంకరీప్రాణనాథుఁ, డనుఁగుఁ జెలికానితోఁ గొంత పెనఁగుటకును.

వ. అప్పుడు. 44

సీ. ఘనవాలవిక్షేపజనితవాతాహతిదిగ్వలయంబు దిర్దిరను దిరుగ
వడిఘణిల్లను నంకెవైచిన మేరుమందరశైలములు ప్రతిధ్వనులనీన
గుప్పించి యుఱికినఁ గుంభినీభారంబు సైఁపక దిక్సామజములు మ్రొగ్గఁ
గ్రొవ్వాడికొమ్ములఁ గొనలచిమ్ముల బలాహకసమూహము వకావకలు గాఁగ
తే. గంఠవిలుఠన్మహోజ్జ్వలఘంటికా ప్ర, భూతఘణంఘణస్వనస్ఫురణ దనర
విజితరజతాచలస్ఫూర్తి వృషభమూర్తి, నీలకంఠుని ముందర నిలిచె నపుడు. 45

సీ. ఘనజటాజూటసంకలితగంగాతరంగచ్ఛటల్ గళగళంఘుళ యనంగఁ
జలితావతంసకోమలశశిస్రవసుధామారంబు ఝుళఝుళంఝుళ యనంగఁ
నంగసంఛాదితవ్యాఘ్రేంద్రచర్మసంచలనముల్ బెళబెళబెళ యనంగఁ
గలపరిభ్రమితభీకరశాతశూలనిర్మలదీప్తి తళతళతళ యనంగ

తే. శంకరుఁడు నందిపై నెక్కి హుంకరించి, యతిశయార్భటిఁ గవ్వడి నార్చి పేర్చి
చౌకళింపులు దుమికించి చక్రగతులఁ, దరిమి పేరంబు దోలుచు నరిగె ననికి. 46

క. చంచత్కోమలపింఛో, దంచితకేకేంద్రవాహనారూఢుండై
వెంచేసె భవుని వెంబడిఁ, గ్రౌంచవిభేదనుఁడు ప్రమథగణపరివృతుఁడై. 47

లయగ్రాహి.

తుండములు పూత్కరణచండపవనంబు ఘనమండలముఁ దాఁకి బహుఖండములు సేయన్
మెండుకొని ఘీంకృతులు దండిసరసీరుహభవాండఘటమధ్యమున నిండి కడు మ్రోయన్
గండములపై మదమఖండఝరి తింగురియుచుండఁ బటుదంతరుచిమండితము గా వే
దండములతండములు భండనజయోద్ధతిని గొండలగతిన్నడిచెఁ బాండవకులేంద్రా. 48

స్రగ్ధర. రింఖాసంఘాతజాతావతవితతధరారేణుపంకీకృతాబ్ధుల్
ప్రేంఖన్మాణిక్యమాలాధృతకళలు రదాభీలఘంటారవంబుల్
పుంఖీభూతాస్త్రమౌర్వీస్ఫుటనికటధనుస్స్ఫూర్జితారోహకంబుల్
కంఖాణంబుల్ విచిత్రక్రతుగమనచమత్కారలీలం గమించెన్. 49

తోటకవృత్తము.

పాటవబాహుబలవ్రతనూత్న, చ్చాటుసురాలయశైలవిభాతిన్
హాటకరత్నమయస్ఫుటదీప్తుల్, దాటి చెలంగ రథవ్రజమేగెన్. 50

మ. కృతనానావిధసాధనశ్రమసమిత్క్రీడాచమత్కారని
ర్జితవేతాళులవక్రవిక్రమగుణశ్రీతుల్యకంఠీరవుల్
శతకోటిప్రతిమానవిగ్రహులు దంచద్ధైర్యజాంబూనద
క్షితిభృత్తుల్యభటసంఘముల్నడిచెనక్షీణప్రతాపోన్నతిన్. 51

గీ. ఇట్లు చతురంగసేనాసమేతుఁడగుచు, నరిగె నెడనెడఁ బొడగాంచు నాపజయిక
శకునముల నాత్మలోపల సరకుగొనక, దురభిమానంబు పేర్మి నిర్జరవిరోధి. 52

వ. అప్పుడు. 53

మ. పరమేశుల్ భగవంతులవ్యయులు శుంభద్బాహుశౌర్యోజ్జ్వలుల్
హరిమృత్యుంజయులిద్దఱున్ రణము సేయం జూచు నుత్కంఠచే
సరసీజాసనపాకశాసనసమస్తబ్రహ్మదేవర్షికి
న్నరసాధ్యాదులు మింట నిల్చిరి విమానవ్రాతసంయూథులై. 54

వ. యాదవసైన్యంబును నిస్సామాన్యం బగు నుత్సాహంబున దానవ సేనాసమూహంబు
నెదుర్కొనియె నట్లు యుభయబలంబులును సంవర్తనసమయంబు సముజ్జృంభమాణా
న్యోన్య సంఘర్షణపూర్వాపర మహార్ణవంబులవిధంబున నొండొంటిం దాఁకి రథికులు
రథికులును, వారణారోహకులు వారణారోహకులును, నాశ్వికులు నాశ్వికులును, బదా
తులుఁ బదాతులును, ద్వంద్వయుద్ధంబునకుం గడంగి కోదండ దండంబులంకించి సింజి

నీటంకారనినాదంబులు రోదసీకుహరంబునిండనాకర్ణనసంధాన దృఢముష్టిలాఘవ లక్ష్యశుద్ధిదూరాపాతవిశేషంబులం బ్రచండంబులయినకాండప్రకాండంబులు సంప్రయోగించి. రథరథ్యకేతుసూతవ్రాతంబుల మర్మఘాతంబునొప్పించుచు, మృత్యుజిహ్వాకరాళంబు లగుకరవాలంబులు సౌదామనీలతావితానంబులపోలికందళత్తళాయమానంబులై చూపులకు మిఱుమిట్లుగొలుప ఝళిపించి దేహంబులుపక్షించితునుకలైపడనఱుకుచునవక్రవిక్రమంబునం జక్రంబులు గిరగిరం ద్రిప్పివైచి ఛత్రచామర ధ్వజదండంబులుఖండంబులుసేయుచుఁ, బ్రజ్వలజ్జ్వలన కీలాజాలంబులలీలం గ్రాలుశూలంబులనాభీలంబులగుశతాంగమాతంగతురంగాంగంబులుభగ్నంబులుగాఁ గ్రుమ్ముచుఁ,గఠోరంబులగుకుఠారంబులెత్తి కంఠీరవంబుల క్రేవనకుంఠ కంఠారవంబులు చెలంగ నురశ్శిరకరచరణప్రముఖాంగంబులకొలఁకు నఱకు దారుశకలంబుగతి వికలంబులుసేయుచు, బల్లంబుల మొల్లంబులగు నుల్లాసంబులం గ్రేళ్లురుకుచు,బల్లెంబులు బుచ్చుకొని ఘుల్లునంబెల్లార్చి గాయంబులనమేయంబులై కీలాలప్రవాహంబులు దొరఁగంబొడిచిపడఁజిమ్ముచు, మదోద్రేకంబున గదాదండంబులు విసవిసం ద్రిప్పి గాత్రంబులు నుగ్గునూచంబులుగాఁగొట్టుచు. శ్వసనాశనసంకాశంబు లగు పాశంబులు వీరావేశంబులంగండదేశంబులం దగులంబ్రయోగించిప్రాణంబులుక్షీణంబులుగాఁబడనీడ్చుచు, మఱియుఁబ్రాసపట్టిస ముసలముద్గర తోమరభిండివాల శక్తిక్షురికాది నానావిధాయుధంబులం గొట్టివేసి నఱికి చీరించి చెండాడి గగ్గోలుపఱచినం జంభవిద్వేషికరాంభోజకుంభద్దంభోళిధారాహతంబులైన విశ్వంభరాధరంబుల చందంబునంగూలి పీనుంగులైన యేనుంగులునుబుడమింబడి తన్నుకొనుచుఁగంఠగతప్రాణంబులైనకంఖాణంబులును యుగయుగ్యచక్రకూబర సహితంబుగా హతాంగంబులైన శతాంగంబులును గూలినకేతనంబులును, చిత్రరూపంబుల విధంబున విగత విక్రమార్భటులైన భటులును, సోలినరాహుత్తులును,రాలినభూషణమణిగణంబులును,వ్రాలిన ఛత్రచామరంబులును, వికలంబులైన దంతంబులును, శకలంబులైన కుంభస్థలంబులును, వ్రక్కలైనడొక్కలును, జెక్కలైనప్రక్కలును, భిన్నంబులైన కపాలంబులును, ఛిన్నంబులైన కపోలంబులును, విఱిగినచరణంబులును, జీరిగిన చర్మంబులును, శీర్ణంబులైన కర్ణంబులును, జూర్ణంబులైనవర్మంబులును, గలిగి మహాబిలంబునం గోటానకోటులును,దట్టంబులై యట్టలాడంజొచ్చె.గజవాజీకళేబరంబులు జీమూతంబులును, సాంద్రచంద్రహాస ధగద్ధగితద్యుతులుశంపాలతలును, శంఖదుందుభిస్వనంబులు మేఘనిర్ఘోషంబులును, గదాముసలముద్గరఘాతంబు లశనిపాతంబులును, విశీర్ణభూషణపద్మరాగ గారుత్మత ఘృణిరేఖ లింద్రధనువులును, విభిన్నకుంభికుంభచ్యుత ముక్తాఫలంబులు వర్షోపలంబులును, గాకగృధ్రప్రభృతివిహంగంబులు చాతకంబులును, శోణితపూరంబు జలాసారంబునునై, యోధయోధధనుర్విముక్తంబులైగగనదేశంబు నిరవకాశంబుగా నిండి కల్పితాంధకారనైల్యం

మైన బాణబాహుళ్యంబువలన మార్తాండమండల గోచరలక్షణంబులేమిగుర్దినంబై యుత్కృష్టవర్షాగమంబు ననుకరించియుండె నప్పుడు వేతాళ ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ ప్రముఖభూతంబు లుత్సాహసమేతంబులై మాంసఖండంబులు కడుపులనిండ మెక్కి రక్తపానంబుచేసిన గఱ్ఱునం ద్రేపుచు, శ్వేతతురంగ చర్మంబులు ధవళాంశుకంబులుగా ధరియించుకొనుచు, మేదఃపంకంబు రక్తజలంబులం బదనుచేసి లేపనంబులుగాఁ దనువుల నలందికొనుచుఁ దునుకలై పడిన యాతపత్రంబులఁ బువ్వులుగానలంకరించుకొనుచు, గజకళేబరంబులు పర్యంకంబులుగాఁ బవ్వళించుచు, ఘోటకాండంబులు క్రముకఖండంబులును గుంజరకర్ణంబులును తాంబూలపర్ణంబులును, ఎసలుచూర్ణంబులునుంగాఁగలయ నమలి విడియంబులు చేసి జిహ్వావలోకనంబులుచేసికొనుచుఁ గామినీభూతంబులతోడి సురతక్రీడావిలాసంబులం జొక్కుచు, గంధర్వపిశాచంబులు సేయుగార్దభస్వర సంగీతంబులకు నానందంబునొంది కరితురగనరమాంసంబులు త్యాగంబులిచ్చుచో వారల గానంబులకుఁ దాముం దమవదాన్యతాసౌందర్యవిశేషంబులకు వారును శిరఃకంపంబులుచేసి మెచ్చుకొనుచు, నివ్విధంబునవివిధభోగంబులందనిసి యుభయబలంబులం బొగడుకొనుచుం దాండవంబులుసలుపునమ్మహాకోలాహలంబువలన సంగరప్రకారంబు ఘోరంబైవర్తిల్లెనందు. 55

చ. హరిహరులిద్దఱుంగదిసియాహవకేళియొనర్చిరుద్ధతిన్
సురనికరంబులబ్బపడిచూడఁగశార్ఙ్గపినాకచాపముల్
కములఁబూనియొండొరులకంఠభుజోరులలాటమర్మముల్
గురుతరచండకాండములఁగ్రుచ్చుచురోషమహోగ్రమూర్తులై. 56

మ. హరుఁ డాకర్ణధనుర్గుణుండగుచుబాహావిక్రమక్రీడని
ష్ఠురనారాచపరంపరల్వఱపినన్సొంపారునెమ్మోమునన్
దరహాసద్యుతివింతయైనిగుడఁబద్మామానినీజానిభీ
కరబాణంబులవానినన్నిటివెసన్ఖండించె నొక్కుమ్మడిన్. 57

క. భగవంతుండగుశంభుఁడు, గగనదిశాపూరితముగఁగడుఁదీవ్రతతో
నగణితవిశిఖౌఘంబులు, నిగిడించిమహోగ్రతమమునిండఁగఁజేసెన్, 58

మ. గరుడాంకుండరుణాంతనేత్రుఁడగుచున్గాలాగ్నిసంకాశభీ
కరకాండాళిఁదదంధకారమడఁగంగాఁజేసె నాతీవ్రతం
బరివేషస్థితినుండెవిల్లురవిబింబస్ఫూర్తినొప్పెన్ముఖాం
బురుహంబుగ్రమయూఖలీలఁదనరెన్పుంఖానుపుంఖాస్త్రముల్. 59

చ. మఱియును నేకబాణములు మర్మములంటఁగ నేసిహుంకృతుల్
శితిఫలలాటలోచనుఁడునిష్ఠురశాతశిలీముఖావళుల్

కలకటినేసె నేసిననుగంజదళాక్షుఁడుదానినన్నిటిన్
నలకినిశాతకాండములునాటఁగ నేసెఁదదీయదేహమున్. 60

శా. ఆసంరంభముఁజూచి సైఁపకహరుండాగ్నేయబాణంబుఁ బ్ర
జ్ఞాసామర్థ్యముతోడ నేసినఘనజ్వాలావృతంబై పయిన్
రాసత్యారమణుండువారుణమహాస్త్రంబుం బ్రయోగించిసాం
ద్రాసారంబగువారిపూరమునమాయంజేసెనత్యుద్ధతిన్. 61

ఉ. శర్వుఁడఖర్వగర్వమునశౌరిపయిన్మరుదంబకంబుగం
ధర్వసుపర్వపన్నగవితానములద్భుతమంద నేసినన్
సర్వమయుండుచక్రియదిసంహరణంబొనరించెనుజ్జ్వల
త్పర్వతసాయకంబునవిపక్షబలంబులుదల్లడిల్లఁగన్. 62

శా. ఆటోపంబునశంకరుండపుడుబ్రహ్మాస్త్రంబుసంధించిమౌ
ర్వీటంకారమెసంగనంబుధియుఘూర్ణిల్లంగ నేయన్నిరా
ఘాటంబై చనుదేరఁగన్గొనితదుగ్రస్ఫూర్తివారించెదో
షాటధ్వంసితదంబకంబుననమర్త్యశ్రేణికీర్తింపఁగన్. 63

శా. అత్యుగ్రాకృతియైనపాశుపతదివ్యాస్త్రంబుభూతేశుఁడౌ
ద్ధత్యంబొప్పఁగ నేసెనప్పుడుమహోద్యద్విక్రమస్ఫూర్తినౌ
న్నత్యంబై యసమానమైవెలుఁగుశ్రీనారాయణాస్త్రంబుసం
స్తుత్యప్రాభవశాలికృష్ణుఁడుసమంత్రోక్తింబ్రయోగించినన్. 64

మహాస్రగ్ధర. రాలెన్నక్షత్రపఙ్క్తుల్ రహిచెడియెనహోరాత్రిరాణ్మండలంబుల్
వ్రీలెన్దిక్కుడ్యసంధుల్వితిగిపడియెనుర్వీధ్రశృంగంబులోలిం
దూలెన్మేఘౌఘమత్యద్భుతజవపవనోద్ధూతధూళీసమంబై
కూలెన్వృక్షాళిమ్రొగ్గెన్గ్గనలయభరభృత్కుంభికుంభీనసంబుల్. 65

క. ఖండేందుధరజనార్దన, కాండములొండొంటిఁదాఁకిగగనంబునను
ద్దండగతిఁబోరిపోరిప్ర, చండతహరిశరముహరునిశరముందోలెన్. 66

తే. తనదుదివ్యశరంబులుదైత్యదమను, చేనిరర్థకమగుటయుమానసమున
నూహదక్కిరణోత్సాహముజ్జగించి, యుండెఁగళ్యాణశైలకోదండుఁడపుడు. 67

మ. జలజాతాక్షుఁడవక్రవిక్రమమునన్సమ్మోహనాస్త్రంబుభూ
తలసంక్షోభముగాఁగ నేయుటయునిద్రాపారవశ్యంబుతో
నలనొప్పన్వృషభేంద్రుమూఁపురముపైవ్రాలెన్హరుండయ్యెనన్
గలధౌతాచలశృంగసంగతశరత్కాలంబువాహాకృతిన్. 68

వ. రుక్మిణీకుమారుండునుగుమారుండును నుద్దండపుండరీకంబులవిధంబునంగడంగి కోదం
డపాండిత్యంబు భువనస్తుత్యంబుగా ఖండనంబు సేయుచు. 69

మ. శరజన్ముండు ప్రదీప్తరోషముఖుఁడై శాతాశుగశ్రేణి నా
హరిజున్ మ్రొవ్వఁగ నేసియార్చిన మహోగ్రాకారుఁడై పేర్చి శం
బరవిద్వేషి శిలీముఖప్రకరసంపాతంబునన్ ముంచి జ
ర్జరితాంగుండగునట్లు చేసె సురలాశ్చర్యంబునం బొందఁగన్. 70

తే. నారిఁ దెగ నేసి యతని మయూరవాహ, నంబు నెమ్మేన నిశితబాణములఁ జొనిపి
చేతులాడక యుండంగఁ జిక్కుపఱుప, నిలువలేక విశాఖుండు తొలఁగి చనియె. 71

ఉ. చండతరప్రతాపభుజశౌర్యధురంధరుఁడై నకామపా
లుండు హలంబు చే రణములో మడియించెను గూపకర్ణకుం
భాండులభీమహుంకరణభగ్నపయోజభవాండభాండులన్
భండనభైరవస్ఫుటకృపాణమహోజ్జ్వలబాహుదండులన్. 72

గీ. సాంబుఁ డత్యుగ్ర రౌద్రావలంబుఁ డగుచు, బాణనందను నధికదోర్బలుని బలుని
గదిసి వివిధాస్త్రశస్త్రసంఘాతములను, భూచరులు ఖేచరులు మెచ్చఁ బోరి పోరి. 73

గీ. గుఱ్ఱములఁ జంపి కేతువుఁ గూల నేసి, రథము చెక్కులు సేసి సారథిని ద్రుంచి
ఘనతరాశుగపీడితాంగునిగఁ జేయ, నసురపతి నందనుఁడు పలాయనము నొందె. 74

శా. శైనేయుండును బాణుఁడున్ రణజయోత్సాహంబులాస్యంబులన్
బూనం గార్ముకశింజినీభవరవంబుల్ దిక్కులన్నిండఁగన
స్త్రానీకక్షతజాతరక్తజలపూరార్ద్రాంగులై నట్టిసె
మ్మేనుల్ పుష్పితకింశుకంబులగతిన్ మించంగఁ బోరాడుచున్. 75

వ. ఉండి రట్లు వాసుదేవుండు సమ్మోహనబాణపాతంబున భూతేశుఁ బరవశుం జేసి లబ్ధవిజయుండై నిరుపమోత్సాహంబున నిజవదననిర్గత నిరర్గళ నిష్ఠుర నినాదనిర్భిన్ననిఖిలనిర్జరాహిత సైన్యం బగు పాంచజన్యంబుఁ బూరించుచు విరోధివరూధినిపయిం గవిసి కరాధిజ్య ధనుర్ముక్తశరాధిక్యఘాతంబుల నరిశిరోధినిచయంబులు నఱికి ధరాధీనంబు సేయుచుఁ గరాళంబులగు కరవాలంబులఁ గరిహరిప్రకరవాలంబులు కీలాలంబులు పూరాళంబులై తొరఁగ దునుముచు దృఢపంతంబులైన కుంతంబులఁ బంతంబున దంతంబులు విఱుగం బొడిచి దంతావళంబుల నంతంత నకృతాంతనిశాంతంబున కనుపుచు నసదృశంబులగు ముసలంబులు కరబిసరుహంబుల విసవిసం ద్రిప్పి యసురవిసరంబులు పసచెడి వసుమతిం గలయ నసువులం బాపుచుఁ గదల మెఱుంగులు చదలం బొదలం ద్రిప్పుచు వలదని మదంబులం గదిసి యెదురుకొని పాదువు పదాతులం గదల మెదలనియ్యక వదనంబులు చదిసి రదనంబులు డుల్లి గుదులుగొనుచుం జావమోదుచు నంతకంతకు నతిశయంబైన వీరావేశంబునం బ్రళయకాలరుద్రాకృతిం బేర్చి రక్తప్రవాహంబులును మాంసరాశులును బ్రేవులప్రోవులు నెముకల గుట్టలును నై రణంబతి దారుణంబుగఁ జిత్రక్రీడసలుపుచుఁ బాంచజన్యజృంభన్నినాదంబులు భూనభోంతరంబులు నిండఁ బూరించుచుండె నపుడు. 76

సీ. సారథుల్వడినశ్వములీడ్చుకొనిపోవనందందపడిపోవునరదములును
దైన్యఘీంకారనాదములు సేయుచుఁబటాపంచలై పాఱెడుభద్రకరులు
వేటులఁబడిమొదురెక్కఁజాలకవాహకులతోనపఱచెడిఘోటకములు
ననిమొననిల్వధైర్యములుచాలకతలల్వీడంగఁబరువెత్తువీరభటులు
తే. నగుచుఁగాళియుదమనబాహాప్రచండ, కార్ముకజ్యాలతాముక్తకాండపటల
దహనకీలాకలాపసంతానమునకుఁ, దాళకపలాయనమునొందెదనుజబలము. 77

వ. అప్పుడు. 78

ఉ. విచ్చినయాత్మసేనఁగనివీరుఁడుబాణుఁడుతెంపుచూపఱుల్
మెచ్చఁగఁజేయివీచిమరలించినఁదద్బలమెల్లరోషముల్
హెచ్చఁగనొక్కటన్మరలెనేపునసైన్యయుగంబుపోరికిం
జొచ్చినసంకులాహవముచూడభయంకరమయ్యెనయ్యెడన్. 79
శా. బాణుండప్పుడురోషరక్తముఖుఁడైబ్రహ్మాండభీమాకృతిన్
జాణూరాంతకుడాసిమామకభుజాంచద్ధాటిచేసంగర
క్షోణింబన్నగసిద్ధకింపురుషరక్షోయక్షగంధర్వగీ
ర్వాణుల్నిర్జితులైరినాయెదుటనిల్వన్నీవుశక్తుండవే. 80
చ. అనవుడుమందహాసముఖుఁడైహరినీభుజశక్తినీవెనె
మ్మనమునలజ్జలేకపలుమాఱునుమెచ్చుకొనంగనీతియే
యనిమొననిల్చినప్పుడునిరర్థకమీవెడమాటలేలనాఁ
కొనిభుజియింపఁబోవుచునుగూరలమేలడుగంగనేటికిన్. 81

మ. అనునాలోననహస్తపంచశతకోద్యచ్చాపుఁడైనిల్చిత
క్కనయేనూఱుకరంబులన్శరములుత్కృష్టప్రతాపంబునం
గొనిబెట్టేయఁగమండలీకృతమహాకోదండముక్తార్ధచం
ద్రనిశాతాంబకపఙ్క్తిఁద్రుంచెనవిరోధానాయకుండుద్ధతిన్. 82
సీ. శతములువేలులక్షలుకోటులర్బుదంబులశరౌఘంబులఁబొదివిపొదివి
వాయవ్యగారుడవారుణప్రముఖదివ్యేషుజాలంబులనేసియేసి
కరవాలశూలముద్గరశక్తితోమరప్రాసాయుధంబులఁబఱపిపఱపి
శాంబరీమాయావిడంబనంబొనరించిశిలలునెత్తురుఁగురియఁజేసిచేసి
తే. యసురభర్తవిజృంభించియార్చుటయును, నడుమనన్నింటిఖండించిపొడవడంచి
త్రుంచిమాయించికడువిక్రమించిమించి, తనప్రతాపంబుచూపెనద్దనుజవైరి. 83
వ. మఱియును. 84

ఉ. అత్తఱినమ్ముకుందుఁడుదదర్ధసహస్రశరాసనంబులన్
గత్తిమొగంపుటమ్ములనుగండ్రలుసేయుచునుండనంతలో

నె త్తెడువిండ్లునారిబిగువె త్తెడువిండ్లుశరప్రయోగసం
పత్తిఁ జెలంగువిండ్లనటుబాణుకరంబులనొప్పెవింతయై. 85

చ. తొలుతటియమ్ముపంచశతదోర్ధనురావళిద్రుంచిఖండించున
వ్వలఁజననింతలో మొదలివై పునబాణుఁడుగ్రమ్మఱంగరం
బులఁగొనుచాపముల్ నఱికిపోవుచురెండవయమ్ముముందరన్
వెలుఁగుశరమ్ముగూడదివినిండెహరిప్రదరంబులీగతిన్. 86

శా. కోపాటోపవిజృంభణారుణితచక్షుష్కోణసంజాతవీ
క్షాపాతంబులు మేనఁజొచ్చివెడలెన్నాఁబోలునన్నట్లైత
చ్చాపోద్భూతశరౌఘముల్ తదనుసంచారంబులై వక్షమం
దాపూర్ణంబుగనాటివెల్వడుసురేంద్రారాతిదేహంబునన్. 87

చ. ధనువులుద్రుంచిసూతుతలధారుణిమీఁదనలంకరించివా
హనములసంహరించిసముదంచితకాంచనకేతనప్రపా
తనమొనరించిమైరుధిరధారలుగ్రమ్మఁగ నొంచిమించియ
ద్దనుజవిరోధియొత్తెఁగృతదానవదైన్యముపాంచజన్యమున్. 88

క. మతిబ్రమసినట్లునిశ్చే, ష్టితుఁడైబెగడొందుబాణుజీవమురక్షిం
చుతలంపునముదిరక్కసి, యతనిజననికోటరీసమాహ్వయయంతన్. 89

ఉ. అంబరహీనమైనవికృతాకృతితోడుతనాభిక్రేవలన్
లంబకుచద్వయంబుగదలంబులుచెక్కులజాంజాటౌశిరో
జంబులువ్రేలనమ్ముదినిశాచరిఖేచరియైపిశాచరీ
తింబఱతెంచినిల్చెవసుదేవతనూభవుసమ్ముఖంబునన్. 90

శా దానింజూడఁగరోయుచున్విముఖుఁడై దైత్యాంతకుండున్న నా
లోనంబాణుఁడెడంబుగాంచిపఱచెన్ లోకుల్ ప్రమోదింపఁగా
మానంబెల్లనువీడియాత్మనగరీమార్గంబునన్భీతిదృ
క్కోణశ్రీపున్యతఁబాదఘట్టనలభూభాగంబుగంపింపఁగన్. 91

ఉ. ఆహరిముందటన్నిలిచినట్టినిశాటియునేగనంతస
మ్మోహనబాణపాతమునముంచినతాంద్రికముందొలంగికా
మాహితుఁడంపశాంభవమహాజ్వరముంఘురిలుమస్తకంబులున్
బాహువులుంద్రిసంఖ్యలనుభాసిలఁగానతిఘోరమూర్తియై. 92

మ. తనమీఁదంజనుదేరనవ్వుచునుబద్ధానేతతీవ్రజ్వరం
బునుబంపన్ భయదాకృతింగదిసియార్పుల్ మింటనంటంగదాఁ
కిననారెంటికినయ్యెనాహవముసోత్కృష్టప్రతాపోగ్రత
ర్జనసంభర్జనగర్జనంబులుజగత్సంక్షోభముంజేయఁగన్. 93

తే. పోరిపోరిభుజాబలస్ఫురణదక్కి, శాంభవజ్వరమాత్మలోసంచలించి
వైష్ణవజ్వరమధికజవంబుతోడ, వెంటనంటంగనార్తితోవెఱచిపఱచె. 94

ఉ. ఎక్కడఁజొచ్చినంజూఁడుగనియ్యకవైష్ణవివెంటనంటఁగా
దిక్కులనెల్లనుంగలయఁద్రిమ్మరియార్తిహరించికాచువాఁ
డొక్కఁడులేమికిన్వగలనొందుచుఁగ్రమ్మఱఁబాఱుదెంచిస
మ్యక్కరుణావిధేయుహరినార్తశరణ్యునిఁజేరిభక్తితోన్. 95

శా. శ్రీలక్ష్మీపతయేకృతాఖిలజగత్త్రైమాయదివ్యాజసే
నీలాంభోధరకాంతికాంతవపుషేనిర్వాణసంధాయినే
లీలాకల్పితతాత్త్వికాయమహతేలేశాతిపూర్ణాత్మనే
నాళీకాసనపూజితాయభవతేనారాయణాయోన్నమః. 96

దండకము.

శ్రీమద్రమామానినీమానసారామవాటీవసంతాయమానాసమానాంగశృంగారభావా
సముగ్రప్రభావా ప్రభావార్యమాణా యుతాహోధిరాణ్మండలా సేవితాఖండలా
కుండలానర్ఘ్యరత్నచ్ఛవిచ్ఛన్నగండస్థలప్రస్ఫురన్మందహాసాకరాంభోజభృన్నంద
కాభ్యోజ్జ్వలచ్చంద్రహాసా మహాసాహసక్రూర కంసాఘవత్సాదిదైతేయసంఘాత
శైలాంబుభృద్వాహనాగోపకన్యామనోమోహనా గేహనారీసుతార్థాదిసంసారభో
గాబ్ధినిర్మగ్నహృత్ప్రాకృతాళీ దురాపాదరా పాదకీర్తిప్రతాపోదయానీదయాశోభి
తాపాంగ వీక్షాసుధాలేశ సంసేవనా లబ్ధసౌభాగ్యులై బ్రహ్మరుద్రామరాధీశముఖ్యు
ల్ మహత్త్వంబునన్ బూర్ణులైయుండనేతజ్జగత్పాలనార్థంబుగానీవుమత్స్యస్థితిం
గచ్ఛపాకారతన్ యజ్ఞవారాహలీలన్ నృసింహస్వభావంబునన్ వామనస్ఫూర్తి
తో జామదగ్న్యస్వరూపంబునన్ రామచంద్రావతారంబునన్ రౌహిణేయాభిధేయం
బుతో బౌద్ధవేషంబుతో డంగలిక్యాకృతిన్ సాధుసంరక్షణంబున్ జగత్కంటకధ్వం
సనంబున్ దగంజేయుచో నీవు గావించుసత్కార్యముల్ చాలనాశ్చర్యముల్ నీ
పదాంభోరుహధ్యాన సేనావిశేషంబులన్ నారద వ్యాస వాల్మీకి రుక్మాంగదాదుల్
మహాధన్యులై పుణ్యులై జ్ఞానసంపన్నులై యవ్యయానందముంగాంచిరత్యూర్జితంబైన
యుష్మన్మహత్త్వంబు వర్ణింపఁగా రెండువేల్ జిహ్వలన్ బొల్చుశేషాహియుంజాలఁడీ
లోకముల్ దేశకాలంబులున్ వేదశాస్త్రంబులున్ దానధర్మంబులున్ సాగరంబుల్
నదుల్ కాననంబుల్ గిరుల్ చంద్రసూర్యుల్ పృథివ్యాదిభూతంబులున్ సాత్త్వికాది
త్రయంబాదిగా నామరూపంబులన్ బొల్చునేతత్ప్రపంచంబు సర్వంబునీమాయచేఁ
గల్పితంబై భవద్గర్భగోళంబునం బుట్టుచున్ మించుచుం గిట్టుచుంగ్రాలు నోదేవనీవే
జగత్కర్తవున్ ధర్తవున్ హర్తవున్ నీవె సర్వస్వరూపుండవు న్నీవె దైవంబవు
న్నిర్గుణంబై నిరాకారమై నిశ్చలంబై నిరాఖ్యాతమై నిర్వికల్పస్థితింబొల్చునోంకార

గమ్యం బరబ్రహ్మమూర్తిన్నినుం నామనోవీథి భావింతు సేవింతు నోస్వామి నన్నుం
గృపంజూచి రక్షింపు మో దీనసంరక్ష యోపుణ్యచారిత్ర యోభక్తమందార యో
నిత్యకళ్యాణ కారుణ్యశాలీ జగన్నాయకా దేవతాసార్వభౌమా రమావల్లభా పాహి
మాం పాహిమాం పాహిమామ్. 97

శా. నీతేజంబు మహోగ్రమై తలుముఁగా నిల్వంగ శక్యంబుగా
దేతద్విశ్వమునందు రక్షకులు నాకెవ్వారును న్లేరనీ
వే తప్పన్శరణంబు చొచ్చితి దయావిస్తారభావంబున
న్నాతప్పుల్ క్షమియించి కావఁగదవే నాతండ్రి నారాయణా. 98

క. అనినం గృష్ణుఁడు మత్తా, ఘనమని తరవార్యమగుటఁ దగఁ దెలిసి రయం
బున మముఁ జేరితి కావున, నినుఁ జెందకు తద్భయంబు నిక్కం బింకన్. 99

క. మీయుభయజ్వరవాద, మహాయంబున నన్నుఁ గావుమని నీవు నతుల్
సేయుటయుఁ జనువువారల, కీయెడ మీబాధ పొరయ దించుకయైనన్. 100

వ. అని యానతిచ్చెనని శుకుండు పలికిన నట మీఁదటి వృత్తాంతం బెఱింగింపుమని
యడుగుటయును. 101

శా. సాష్టాంగానతసిద్ధసాధ్యమకుటాంచన్నూత్నరత్నావళీ
ఘృష్టిస్తోమ విరాజమానవిమలాంఘ్రిద్వంద్వ గీర్వాణజి
ద్దుష్టారాతికురంగనిర్దళనశార్దూలాయతోద్యద్భుజా
విష్టంభోజ్జ్వలసర్వదేవమయశశ్వద్రూపవిశ్వంభరా. 102

క. లక్ష్మీకటాక్షకమలా, లాక్షాంచితవదనహరిణలాంఛనబింబా
సత్త్వాదిభూతవిశ్వగ, సూక్ష్మస్థూలాంతరస్థసుబ్రహ్మకళా. 103

కవిరాజవిరాజితము.

మలయజహారసుధాకరహీరసమానసుసారయశోవృతది
గ్వలయకృతార్థిహితార్థధనంజయవర్ధనకారిసమర్థకృపా
నిలయనిరర్గళశార్ఙ్గధనుర్గుణనిర్గతమార్గణవర్గమహా
విలయగతాహితమోహితలోకవివేకసమాహితహృన్మహితా.

గద్య. ఇది శ్రీమంగళాచల నృసింహకృపాప్రసాద సంప్రాప్తవిద్యా వైభవ కనుపర్తి
రాయనమంత్రితనూభవసుజనహితకృత్యనిత్యాబ్బయామాత్యప్రణీతంబైన యనిరుద్ధ
చరిత్రం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

అనిరుద్ధచరిత్రము

పంచమాశ్వాసము.

శ్రీకల్యాణగుణోజ్జ్వల
పాకాహితముఖ్యవినుతపదపద్మశర
ద్రాకేందుచంద్రికావిభ
వాకరదరహాసమంగళాద్రినివాసా. 1

గీ. అవధరింపుము శౌనకుం డాదియైన, మునివరేణ్యులతోడ నిట్లనియె సూతుఁ
డాపరీక్షిన్మహారాజు నాదరమునఁ, జూచి విజ్ఞాననిధియైన శుకుఁడు పలికె. 2
గీ. అట్లుకరుణించిపలినయచ్యుతునకు, వందనముఁ జేసిచనియె శైవజ్వరంబు
బాణుఁడపుడట్లుభీతితోఁ బఱచితనదు, మందిరముఁ జొచ్చి చింతాబ్ధిమగ్నుఁ డగుచు. 3
వ. ఇట్లనితలంచు. 4
మ. అతిరౌద్రారుణ నేత్రకోణములతో నాలీఢపాదద్వయో
న్నతితోఁ జంచలకుండలప్రభలతో నారాచభృన్మండలీ
కృతకోదండముతో జయోర్భటముతోఁ గృష్ణుండు నాముందటన్
శతకోట్యాకృతులంగనంబడియెడున్సర్వంబునుం దానయై. 5
చ. గెలిచితినిర్జరేంద్రు నడికించితివహ్నిఁ గృతాంతుఁ గొట్టితిన్
జలమున నైఋతిన్విగత శౌర్యుని జేసితివార్ధినాథునిం
గలఁచితిఁ దోలితిన్ బవనుగర్వమడంచితిఁ గిన్నరేంద్రునిన్
జెలఁగి మహేశ్వరున్వశుఁ జేసితి నప్రతిమానకీర్తినై. 6
ఉ. ఇంతమహాద్భుతం బెఱుఁగ నెన్నఁడుఁ గృష్ణుఁడనుర్విముక్తదు
ర్దాంతశరౌఘతీవ్రతరధాటికి డెందముదల్లడిల్లెడుం
బంతము లెల్లహాస్యములపాలుగ మద్భుజవిక్రమక్రమం
బింతకువచ్చెదైవకృత మెవ్వరికైనహరింపవచ్చునే. 7
వ. అమ్మహాపురుషుం డాదినారాయణుండగుటతప్ప దతనితోడిసంగ్రామంబువలన
నెట్లైన లెస్సయని ధైర్యంబుఁ దెచ్చుకొని రోషభీషణాకారుండై. 8

ఉ. హాటకకిరీటకుండలముఖాభరణోజ్జ్వలుఁడై సహస్రబా
హారుచిరాయుధప్రకరుఁడై బిరుదధ్వజఘంటికాస్వనో
దారరథస్థుఁడై తురగదంతిరథాదిక చాతురంగ సే
నారభటీకఠోరతరుడై పటహధ్వనులుల్లసిల్లఁగన్. 9

గీ. శోణనగరంబు వెలువడి సురవిరోధి, ధరణికంపింప నే తెంచి తాఁకుటయును
యాదవబలంబువిక్రమంబతిశయిల్ల, మాఱుకొనినరణంబతిఘోరమయ్యె. 10

సీ. శరపరంపరలచే సైన్యంబుప్రుగ్గంగ రథములుపఱపించురథికవరులు
రథికుల పైఁగుంజరములదీకొల్పిగర్వమునఁదాఁకెడుగజవాహకులును
గజవాహకులమీఁదఁగంఖాణములఁదోలితత్తులనఱకు రాహుత్తగములు
రాహుత్తులనుబరాక్రమలీలశోభిల్లఁజేరిఝాఁబెలఁగ్రుమ్మువీరభటులు
తే. నగుచుఁబోరాడెరోషంబులతిశయిల్ల, నుభయచతురంగ బలములునుక్కుమిగిలి
పలలఖాదనభవకుతూహలపిశాచ, కంఠకోలాహలమునసాకసమువగుల. 11

వ. అప్పుడు. 12

మ. హరిపైబాణుఁడహంకృతింగదిసి బాహాపఙ్క్తి నొక్కుమ్మడిన్
శరముల్తోమరముల్గదల్ముసలముల్చక్రంబులున్శూలముల్
పరిఘంబుల్కరవాలముల్పరశువుల్ప్రాసాద నానాయుధో
త్కరముల్మైలముగప్పమంచుపగిదింగన్పట్టఁగా నేసినన్. 13

చ. భుజబలశాలిమాధవుఁడుపూనిధనుర్గుణటంకృతిన్ హరి
ద్గజములకర్ణముల్పగులఁగా నిశితార్ధశశాంక సాయక
వ్రజములుపింజపింజఁగరువంబరఁగించి తమంబడంచునీ
రజహితు లీలసాధనపరంపరలం చునుమాడితీవ్రతన్. 14

మ. విజయోత్సాహము మోమునంబొదలఁగా విశ్వంభరుండార్చియు
క్కజమై తేజముదిక్కుల న్వెలుఁగ నాగర్వాంధదైత్యాబ్ధిఘో
రజవస్పర్శనమున్నామరపరబ్రహ్మాదికళ్యాణకృ
న్నిజసందర్శనమున్ సుదర్శనమునున్నిద్రప్రతాపంబునన్. 15

వ. ప్రయోగించిన. 16

మ. చటులంబై చలితక్షమావలయమై చంద్రార్క కోటిప్రభా
ఘటితాశాంతరమై చరాచర సమాక్రాంతాగ్నికీలాసము
త్కటమై చండతరాంశువై చకితరక్షశ్చక్రమై చక్రమా
ర్భటితో వచ్చివియచ్చరుల్జయజయారావంబుతో మ్రొక్కఁగన్. 17

వ. సముద్దండవేదండప్రకాండశుండాదండమండితంబును, గనత్కనకకంకణకేయూర
ముద్రికానిచయఖచితప్రచురమణిగణమరీచిమాలికాలంకృతంబుస్త్రైలోక్యభయం

కరకారణి సౌభాగ్యరేఖావళీ కలితారుణకరతలంబును, జంద్రశేఖరమనోరంజితతాళ ప్రమాణలయాలయవ్యాప్తివిస్తారరంగన్మృదంగవాద్య ఘాతకారిణ్యంగుళ్యాభిరామంబును, నక్తంచరీకుచకుంభయుగళచర్చితతుహినజలమిళత్పటీరకర్దమసురభిఘుమఘుమాయమానంబునునైనబాణాసురునిబాహుసహస్రంబునందుఁ జతుష్టయావశిష్టంబుగాఖండించి వైచిన జంఝూసమీరణవిక్షేపవిదళిత శాఖాసహస్రంబై మోడ్పడి యున్న మహామహీరుహంబుచాడ్పునఁ బురందరకరాంభోరుహ శుంభద్దంభోళి ధారాహతపక్షంబై యున్న కుంభినీధరంబువిధంబున నుండెనప్పుడు. 18

క. సురుచిరసురనికరకరాం, బురుహావికీర్ణప్రసూనపుంజములొప్పై
హరిపైఁ గురిసెన్మొరసెన్, వరుసన్రంభాదినాట్యవాద్యరవంబుల్. 19

తే. అవ్విరోచనపౌత్త్రునియందుఁ జాల, కరుణగల్గుటఁ జేసి గంగాధరుండు
పురుషసూక్తంబు చదువుచు హరిని జేరి, వినయవాక్యప్రయుక్తి నిట్లని నుతించె. 20

చ. అనఘుఁడవప్రమేయుఁడవనంతుఁడవాద్యుఁడవక్షరుండ
వత్యనుపమచిన్మయుండవు చరాచరజాలసమేతమైనయి
వ్వనజభవాండపఙ్క్తులు భవజ్జఠరంబున నీదుమాయచే
జననము వర్ధనంబు నవసానము నొందుచునుండు నీశ్వరా. 21

సీ. అఖిలాత్మ నీనాభియందు నాకాశంబు మునివంద్య నీపాదములను ధరణి
సర్వేశ నీమానసమునఁ జంద్రుండును జలజాక్ష నీనేత్రముల నినుండు
గాంభీర్యనిధి నీముఖంబున నింద్రుండు మురహర నీకర్ణములను దిశలు
నురగేంద్రశయన నీయూర్పుల ననిలంబు ఘనమూర్తి నీమస్తకమున దివము
తే. ప్రబలమగుచుండు నుపనిషత్పంచకమయ, దివ్యమంగళవిగ్రహస్థితి వెలుంగు
నిన్ను భావించి సేవించి సన్నుతించి, కాంతు రనఘులు మోక్షంబుఁ గమలనాభ. 22

క. అనిమిత్రియు బహువిధంబుల, వినుతించు శశాంకధరుని వినయోక్తులకున్
జనితప్రమోదమానస, వనరుహుఁడై పలికె గరుడవాహనుఁ డెలమిన్. 23

ఉ. నీదయ వీనిపైఁ గలిమి నిక్కువ మింతియె కాదు వీఁడు ప్ర
హ్లాదునకుం బ్రపౌత్త్రుఁడు తదన్వయజాతుల నే వధింపఁగా
లేదటు గాన జీవ మెడలింపక కాచితి బాహువిక్రమో
న్మాదము డంపఁగా వలసి మట్టున నుంచితిఁ జంద్రశేఖరా. 24

క. ప్రమథగణంబులలోన, త్తముఁడై భవదీయసన్నిధానంబున మో
దముతోడ నుండఁ గల్గఁడీ, యసురాహితుఁ డింక నో పురాసురమథనా. 25

తే. అనుచు నానతి యిచ్చె నయ్యవసరమున, బాహువులతోన యజ్ఞానబంధములను
వీడుకొని మాధవుని జేరి వినయభణితిఁ, జాగి మ్రొక్కుచు బాణుండు సంభ్రమమున. 26

శా. మాయామానుషమూర్తివై తనరు బ్రహ్మంబున్నివాబ్జాసనా
ధ్యేయుం నిన్ను నెఱుంగలేక నవనీతి న్నాఱుకొన్నందుకుం
బ్రాయశ్చిత్తము గాఁగఁ జేసితి వినాపాపంబు లోపంబుగా
నా యజ్ఞానము వాసె నీ కరుణఁ గృష్ణా గోపికావల్లభా. 27

వ. అని మఱియుం బునఃపునః ప్రణామపూర్వకంబుగా బహుప్రకారంబులం బ్రస్తు
తించి యుషాకన్యానిరుద్ధకుమారులం గైచేసి తోడ్కొనిరమ్మని పరిచారకులం బంచిన
వారును దదీయశుద్ధాంత కాంతాజనంబులకుం దెల్పిన నవ్వధూవరుల నుచితోపచా
రంబులం బ్రీతులం జేసి యలంకరించిరప్పుడు. 28

సీ. కంకణఝణఝణత్కారానుగుణముగా హస్తపద్మములు నాట్యములు సలుప
హస్తపద్మములనాట్యముతో నుద్దియై గుత్తంపుగుబ్బలు కులికియాడ
గుత్తంపుగుబ్బలకులుకుతో నైక్యమై కంఠహారంబులు గంతులిడఁగఁ
గంఠహారంబులగంతులజత గూడి పిడికెడు నడుము దాబెళుకఁ జూప

తే. విమలహారినీలరుచులతో వియ్యమంద, మరుకుమారుని నునుసోగకురుల యందు
లలితచాంపేయసురభితైలంబు నించి, యొలమిఁ దలయంటె నొక్క పూర్ణేందువదన.

క. నలుఁగిడియె నొక్క కోమలి, మలయజపంకంబులం బెమఱియొక్కతె ని
ర్మలకనకకలశములజల, కంబొనరించెఁ గుసుమశరపుత్త్రునకున్. 30

క. తడియొత్తె నొకతె వలిపెపు, మడుఁగులు గట్టంగ నిచ్చె మఱియొక్కతె యిం
పడరంగ నగరుధూపం, బిడె నొక్కతె పరిమళంబు లెంతయు నెసఁగన్. 31

తే. అర్ధచంద్రోపమంబైన యతని నుదుట, దిద్దె నొక్కతె కస్తూరితిలక మనియుఁ
దనరెఁ గందర్పకుసుమకోదండదండ, ఘటితనీలోత్పలాస్త్రసంకాశ మగుచు. 32

ఉ. ఒక్కలతాంగి మౌక్తికసముజ్జ్వలభారము నందు వజ్రపుం
జెక్కులతాళిబిళ్ళ విలసిల్లఁగఁ గూర్చి యలంకరింపఁ బెం
పెక్కి తదీయవక్షమున నెంతయుఁ జూడఁగ నొప్పె నయ్యెడన్
జుక్కలగుంపులో మిగుల శోభిలు పూర్ణశశాంకుకైవడిన్. 33

చ. శ్రవణపదావిలగ్నమకరప్రకటాభరణోజ్జ్వలాస్యకై
రవహితులీల నాఘనుఁడు రాజిలె నీలరుచిం దళత్తళల్
గనయఁ బ్రజానురాగకరకంకణముల్ ప్రవహింపఁ జూచి గా
రవగుణసంప్రపూర్ణజలరాశిక దాయని తజ్ఞులెంచఁగన్. 34

గీ. నిలువుటద్దంబు ముందర నిలిపె నొకతె, యందుఁ బ్రతిబింబితంబైన యతని రూపు
జూచి భ్రమనొందియొక్కతె సురటివీవఁ, జెలులు ఘొల్లున నగి రది సిగ్గుపడఁగ. 35

సీ. సరసవృత్తస్తనిగురులీల నరమహోత్పలమాల రచియింపఁ బ్రౌఢవమ్మ
పరమహోత్పలవైరివదన నీవంబరాలంకృతి సేయ నలంతివమ్మ

యంబరోపమమధ్య యందంబుగా ఘనసారంబలందంగ జాణవమ్మ
ఘనసారకచనీవ్రకంకణాభరణంబులందగింపవినోదురాలవమ్మ
తే. యనుచుఁ బూర్ణేందువదనలవ్యంగ్యవచన, రచనఁ జెలు నవ్వు మోములరహి వహింప.
వినుతభూషణభూషితాంగునిగఁ జేసి, రపుడు యదువంశజలధితారాధిపతిని. 36

క. కొందఱు చెలికత్తెలు మా, సుందరిఁ గైచేసిరపుడు సురుచిరభూషా
చందనకుసుమాదులచేఁ, గందర్పునిరాజ్యలక్ష్మిగతిఁ జెలువొందన్. 37

సీ. గిలుకుటందియలఁ జెక్కినవజ్రములకుఁ బాదసరోజనఖకాంతితళుకులిడఁగఁ
బ్రతిలేనిముక్కరపైఁ గెంపులకు ముద్దుమోవిచెంగావిమేల్మసుఁగుదిద్ద
నిగిడిచేర్చుక్కలో నీలంబులకుఁ గుంతలచ్ఛాయ శృంగారలక్ష్మి నొసఁగఁ
దాటంకమౌక్తికతతికి మందస్మితరసములావణ్యవిభ్రమము నించ
తే. గటకకేయూరరశనాదికనకమునకు, నమరు మైజిగి వన్నియ లతిశయింపఁ
దొడవులకు నెల్లఁ దనమేను దొడవు గాఁగ, రహి వహింపుచు నుండె నారాజవదన. 38

మ. కమలాక్షుల్ తగ నవ్వధూవరుల శృంగారించి రత్నప్రభా
విమలంబైన రథంబు మీఁద నిడిరీవిన్వల్లకీవేణుశం
ఖమృదంగాదికవాద్యసంజనితమాంగల్యధ్వనుల్లాస్యకా
సమమంజీరఝుళంఝుళధ్వనులు హెచ్చన్ రాజమార్గంబునన్. 39

మ. చను దేరంగఁ బురంధ్రులున్నతమహాసౌధంబులన్నిల్చి హ
స్తనటత్కంకణనిక్వణం బెసఁగ లాజల్చల్లిరాత్మావలో
కననీలోత్పలదామసంయుతములై కన్పట్టి కాంతిస్ఫుర
ద్ఘననీలోత్పలమాలికాకలితముక్తాజాలలీలం దగన్. 40

చ. కలికి యొకర్తు వారలను గన్గొనఁ బోవుచుఁ గంఠమాలికల్
గళమున వైచుకో కతమకంబున గుబ్బలమీఁదఁ జేర్చినన్
గులికెడు చూచుకంబులఁ దగుల్కొని చూడఁగ నొప్పె నెంతయుం
బొలుపగు తంత్రులం బొలుచు పుత్తడికాయలవీణకై వడిన్. 41

చ. అలికులవేణి యొక్కతె సహస్రదళంబు వినోదలీలఁ గో
మలకరపంకజాతమున మాటికిఁ ద్రిప్పుచు నేగుదెంచి యిం
పలరఁగ నవ్వధూవరుల నయ్యెడఁ గన్గొనుచుండె వేయుగ
న్నులవలె వీరి యందముఁ గనుంగొనఁ గాననితెల్పుకై వడిన్. 42

సీ. ఈభానుతేజునకీకోకకుచకును జెలిమిసంఘటనంబు చేసినాఁడు
ఈచంద్రవదనునకీచకోరాక్షికి వెలయ నేస్తంబు గావించినాఁడు
ఈమేఘవర్ణునకీకేకిగమనకుఁ గోరి సాంగత్యంబుఁ గూర్చినాఁడు
ఈపద్మహస్తునకీభృంగవేణికిఁ బ్రియవిలాసంబుఁ గల్పించినాఁడు

తే. ఎంతనేర్పరిశారదాకాంతుఁడహహ, యిట్టియనుకూలదాంపత్య మెఱిఁగిచేసె
ననుచుఁబురభామినులు ప్రమోదాత్మలగుచుఁ, గూడితములోనముచ్చటలాడిరపుడు.

వ. ఇట్లు చనుదెంచిన కూఁతునల్లునిం జూచి ప్రమోదరసభరితస్వాంతుండై బాణుండు వారల కనేకరత్నాభరణవస్తువాహన ధేనుదాసదాసీజనంబుల నుపాయనంబొసంగి, వాసుదేవసన్నిధికిం దోడ్కొనిపోయి యప్పగించినం గృతప్రణాములై యున్నవారలం గనుంగొని యతండు. 44

క. కనికరపుముదంబునఁ జి, క్కనికరములఁ గౌఁగిలించి కాంతాయుతుఁడౌ
మనుమని సుఖాన్వితుఁడవై, మనుమని దీవించెసబహుమానము గాఁగన్. 45

మత్తకోకిల. గారవంబున మ్రొక్కఁగైకొని కౌఁగిలించెడివారలున్
జేరి మ్రొక్కితదాదరోక్తులచేఁ జెలంగెడు వారలున్
గోరికన్నులు చల్లఁగాఁగనుఁగొంచు నుండెడివారలున్
గూరిమిన్ బలముఖ్యులున్ హితకోటియుం బ్రమదంబునన్.. 46

వ. అంత. 47

ఉ. బాణుని గారవించిపురభంజనువీడ్కొని శంఖనాదని
స్సాణధణంధణల్చెలఁగ సామజఘోటకముఖ్యవాహినుల్
శ్రేణులుగట్టి విక్రమవిజృంభణ తన్వెనువెంటరాఁగ గీ
ర్వాణవిలాసినీమృదుకరస్రుతసూనరసప్లుతాంగుఁడై. 48

శా. కాంతం దోడ్కొని బ్రహ్మసూసహితులై కందర్పముఖ్యుల్ మహా
సంతోషంబున నేగుదేర యదువంశస్వామి కల్లోలినీ
కాంతారాచలపట్టణావళుల నేకంబుల్గనుంగొంచుఁ ద
త్ప్రాంతక్షోణిపతుల్ సువస్తునికరంబర్పించి సేవింపఁగన్. 49

వ. కతిపయదినంబులకుం జనిచని 50

సీ. గోత్రాధిపఖ్యాతిఁ గొమరారియుండుట సురశైలరాజభూసురులఁ బోలి
మకరాంకసంపత్తిమహిమఁ జెన్నొందుట గగనకిన్నరవరాంగజులఁ బోలి
ఘనరసాలంకృతు ల్గనుపట్టియుండుట హరజటాసిద్ధకావ్యములఁ బోలి
హరిచరణప్రభూతాభిముఖ్యంబౌట బలిదానవనాకములను బోలి
తే. రంగదుత్తుంగచటులతరంగనటన, భంగకల్లోలజాలసంభ్రమనినాద
పూరితాశాంతరాళమై పొలుచుచున్న, పశ్చిమాంబుధిఁ గనియె గోపప్రభుండు. 51

క. కనుఁగొని మనమునఁ బెనఁగొను, ననురాగమువలన వికసితాననుఁడై యిం
పెనయఁగ నిష్టాలాపము, లొనరించుచు నరిగె యాదవోత్కరములతోన్. 52

ఉ. వారిజలోచనుండు యదువల్లభుఁ డేగుచుఁ గాంచె ముందటన్
ద్వారకఁ జంచలాంచితలతాకలితాసితమేఘమాలికా

కారవిలాసకృత్స్వరసకంజముఖీనికరప్రచారవి
స్తారసురేంద్రనీలఖచితస్ఫుటహర్మ్యకదంబధారకన్. 53

ఉ. అంతకుమున్న కృష్ణునిజయంబభియాతిపరాజయంబు పా
కాంతయుబుశ్వకేతుఁడుసుఖస్థితివచ్చుటయాదియైనవృ
త్తాంతముచారసూక్తిఁదెలియన్వసుదేవుఁడు పౌరకోటిశు
ద్ధాంతజనంబులున్వినిమహాప్రమదాంబుధినోలలాడుచున్. 54

వ. పట్టణంబు శృంగారంబు సేయించిన. 55

సీ. ఘనసారకస్తూరికాజలాసారంబు చెలువంపువీథులఁజిలుకరించి
గమకంబులైనముక్తాఫలంబులతోడలీలతోరంగవల్లి కలుదీర్చి
నవరత్నభూషణాంబరసుగంధద్రవ్యపుంజంబులంగళ్లఁబొంకుపఱిచి
కదళికాస్తంభముల్ఘనచిత్రపటములునుభయపార్శ్వములఁబెంపొందనునిచి

తే. ద్వారములయందుఁదోరణావళులుగట్టి, పరిమళమ్ముమించునగురుధూపములువైచి
నృత్తగీతవాద్యాదులనెఱఁపజేసి, యమితశృంగారమొనరించిరప్పురంబు. 56

ఉ. భూసురవేదనాదములఁబుణ్యసతీజనమంజులోక్తులన్
భాసురనృత్తగీతరసబంధురరావములంబురీవనీ
వాసఘనానులాపములవారణబృంహితవాజిహేషలన్
శ్రీసముదంచితంబగుచుఁజెల్వువహించెఁబురంబునవ్వమై. 57

గీ. అట్లుశృంగారితముఁజేసియఖిలజనులు, గంధపుష్పాక్షతాద్యలంకరణులగుచు
నెదురుగానేగుదెంచిరమేశుఁగాంచి, మ్రొక్కి యనిరుద్ధుఁగొల్చిప్రమోదులైరి 58

క. పురలక్ష్మిసరసతరనిజ, సరసీతామరసరసలసన్మృదులీలా
సురభిపరిభోగపవనాం, కురమిషమునహరికి నెదురుకొలువహించెన్. 59

ఉ. గోపురశాతకుంభమయకుంభపయోధరకుంభజృంభణల్
చూపుచుసౌధయూధపరిశోభితహీరదరస్మితంబులు
దీపనసేయుచున్జలదుదీర్ణపటాగ్రపతాకహస్తవి
క్షేపణసన్నసేయుచువశీకృతచిత్తునిజేసెఁగృష్ణున
ట్లాపురలక్ష్మికాంతునిబ్రియాంగనమోహితుఁజేయుకైవడిన్. 60

వ. ఇవ్విధంబునం బ్రకల్పితశృంగారతరంగరంగద్రంగవల్లీప్రయుక్తముక్తాఫల తార
కాలంకృతంబును, గుట్టిమరేఖాస్థగితప్రదీప్తహీరద్యుతివితత కౌముదీరమ్యంబు
ను, సకలజననయన కువలయవికాస హేతుకంబునునైన రాజమార్గంబున యదు
కులపయఃపారావారచంద్రుండగు దేవకీనందనుం డరుగుచున్న సమయంబున. 61

ఉ. బంగరుపళ్లెరంబులనుబద్మముఖుల్ఘనసారదీపికల్
రంగమరంగనించిమణిరాజితకంకణహస్తవల్లులన్

సంగతినుంచిత్రిప్పుచుసారెకుమంగళకౌశికజ్ఞయాం
మంగళమంచుఁబాడిరిసమంచితపంచమనాదవైఖరిన్. 62

గీ. నందకాయుధునకుశోభనంబటంచు, నగరకాంతులునీరాజనంబులిడుట
కలపతౌకహస్తంబులనభినయించెఁ, బురరమాదేవిభరతవిస్ఫురణఁదెలసి. 63

క. నిరుపమవిమానపఙ్క్తులు, గురుతరమణిహర్మ్యములునుగూడివెలుంగన్
సురకాంతలుఁబురకాంతలు, సరిచల్లెడువిరులవానజడిరైయెపరిసెన్. 64

వ. అప్పుడు. 65

సీ. తాళకేతనసముద్యత్కాంచనాస్యందనారూఢుఁడైనవాఁడతనిఁజూడు
నాగాంతకధ్వజోన్నతహేమమయశతాంగారోహణుండైనయతనిఁజూడు
మకరపతాకాసమానగాంగేయరథాసీనుఁడైయున్నయతనిఁజూడు
వరఋశ్యకేతుసుందరమైనకనకంపుటరదంబుపైనొప్పునతనిఁజూడు

తే. వతఁడుబలరాముఁడతఁడుమురాసురారి, యతఁడుకుసుమాయుధుండతండతనితనయు
డనుచునొండొరులకుఁదెల్పుకొనుచునుండి, రప్పురంధ్రులుగగనగృహాంతరముల. 66

ఉ. కైరవిణీప్రియేశువెనుకంజనురోహిణిలీలనింపుసొం
పారఁబ్రసూనసాయకసుతానుగతింజనుదెంమనయ్యుషా
వారిజగంధినంచితసువర్ణలతాసమమోహనాంగిశృం
గారరసంపుబొమ్మఁబొడగాంచిపురంధ్రులుసమ్మదమ్మునన్. 67

వ. తమలోనిట్లనిరి. 78

ఉ. తేనియలూరుకెంపుసుదతీమణివాతెరచంపకద్రవం
బాపెడితేఁటిగుంపువిమలాంగికచంబుసదావికాసముల్
బూనుసరోజముల్చిగురుఁబోఁడికనుంగవజోకయెప్పుడున్
మాననిచక్రవాకములుమానినిచన్నులుచూడుమాసఖీ. 69

చ. కలువలపేరుపేరుకొనఁగాఁగుముదమ్ములుమన్మథాంబకం
బులుగణుతింపఁగావిషమముల్కమలంబులపుట్టుపూర్వముల్
దెలియఁగఁబంకజాతములుతేరికనంగొనఁగామెఱుంగుఁదీఁ
గెలుచపలంబులన్నియుసఖీమణికన్నులఁబోలనేర్చునే. 70

క. కలదనుచునులేదనుచును, బలుమఱువాదంబుతేలపనిలేదింకన్
గలదనుటకులేదనుటకుఁ, దలపంగానడుమునడుముతరుణీమణికిన్. 71

మ. చెలువంబైకళలన్వెలుంగుహురుమంజీదేశపున్ముత్తియం
బులతోఁగూర్చినచేరుచుక్కనొసటన్బొల్పొందునెమ్మోమహో
చెలికెంతందముచూడరమ్మరుచిరాశ్లేషాసమాయుక్తని
ర్మలరాకాతుహినాంశుమండలముసామ్యంబైప్రకాశించుటన్. 72

చ. పురుషులలో నపూర్వరసపూర్ణ శరీరమనంగమూర్తికిం
దరుణులలో సమానరహితంబగు రూపము బాణపుత్త్రికిన్
సరసముగా సృజించియిటు సమ్మతినిద్దఱఁగూర్చినట్టియా
సరసిజగర్భుఁ డెంతగుణశాలితలంపఁగఁ బాటలాధరా. 73

వ. అని యనేక ప్రకారంబులం గొనియాడుచునదియెముచ్చటగానుండిరప్పుడు, పురుషోత్తముండు భేరీమృదంగాదివాద్యంబులును, శంఖకాహళీ వేణుప్రముఖతూర్యంబులును, బోరుకలఁగ మహావైభవంబున నరిగి నిరంతర విహార్యమాణేందిరంబగు మందిరంబుఁ బ్రవేశించి, యమాత్యజ్ఞాతిసామంత బంధుమిత్త్రాదిపరివారంబులదివ్యాంబరాభరణతాంబూలాదివస్తుప్రదానంబులం బ్రహృష్టమానసులంజేసి, యుచితప్రకారంబులందత్తద్గృహంబులకు వీడుకొల్పి, యంతఃపురంబులకుంజని యిష్టోపభోగంబులను భవింపుచుండె నయ్యనిరుద్ధకుమారుండు నుషాసమేతుండై దేవకీవసుదేవులకు రేవతికిరుక్మిణీసత్యభామ జాంబవతీ కాళిందీ మిత్త్రవిందాసుదంతా భద్రాలక్షణాదులైన ముత్తైదువలకుఁ దన తల్లులైన రతీశుభాంగులకుఁ బ్రణామంబులుచేసిన వారును బరమానందరసప్రహితాంతరంగులై యువ్వధూవరుల నాలింగనంబులుచేసి యనేకవిధంబుల దీవించిరతండును నిజవియోగ వేదనాభారంబునఁ గృశీభూతయైయున్నరుక్మలోచన ననేకవిధంబుల గారవించి సంప్రీతమజ్జనభోజనాదులఁ దృప్తుండై బాణనందనాసురత సంభోగానంద నిరతుండైయుండి. 74

సీ. సారససంసారసరసరసాసార సౌరభాన్విత సరశ్చారణముల
సాలలీలాలోల ఖేలదేలాలతా జాలడోలాకేళిలోలగతులఁ
గింజల్కరంజితమంజీర పుంజమంజులపంజులనికుంజసుమనసములఁ
గుందబృందమరందబిందు పేదిందిరామంద నాదశ్రుతానందములను
తే. గౌరఘనసారనీహారనీరపూర, సారచారుపటీరచర్చాసుఖాప్తి
కోకకోకిలశారికానీల కేకి, శౌకలోకాకరవనావలోకనముల. 75

శా. ప్రాంచత్కాంచనసూత్న రత్నఖచితప్రాసాదదేశంబులం
బంచాస్త్రప్రియనందనుండుసురతప్రాపంచికవ్యాప్తిఁగ్రీ
డించున్ దక్షిణనాయకత్వమునఁబ్రౌఢిన్ రుక్మనేత్రామన
స్సంచారుండును బాణదైత్యతనయాసక్తాంతరంగుండునై. 76

సీ. కుచకుంభయుగముఁ బైకొనికేలనంటుట నైరావతము నెక్కి యాడినట్లు
కదియించి నెమ్మేనుఁ గౌఁగిటనలముట హరిచందనము మేననలఁదినట్లు
ననయోక్తివీనులు సోకుట నప్సరోవీణానినాదంబు వినినయట్లు
బింబికాధరచూషణంబు సేయుటయుసుధాసారపానంబు చేసినట్లు

తే. సౌఖ్య మొదవంగ నిచ్చనిచ్చలును బాణ, కన్యసంభోగమింద్రభోగంబు గాఁగ
సతతవిభవానుభవతృణీకృతపురంద, రుండగుచునుండె నయ్యనిరుద్ధవిభుఁడు. 77

వ. అంత. 78

గీ. మందగతులనునత్యంతమందగతియు, మంజులోక్తులకతిశయమంజులంబు
మెఱుఁగుమేనికిమిక్కిలిమెఱుఁగునగుచుఁ, బుష్పగంధికినీళ్లాడఁ బ్రొద్దులయ్యె. 79

వ. అంత. 80

శా. స్వక్షేత్రంబులనుచ్చరాసులహితస్థానంబులన్ దీప్తులై
యక్షీణుండగుచంద్రుఁ జూచుచు దినేశాదుల్చరింపన్సమ
గ్రక్షేమంకరలగ్నవేళ శుభయుక్తంబందు రాజాంశఁ బ
ద్మాక్షీరత్నము పుత్త్రుఁ గాంచె హరిపూర్ణాంశావతీర్ణాంగునిన్. 81

క. సురదుందుభినాదంబులు సురకరనిర్ముక్తకల్పసుమవర్షంబుల్
సురరమణీనాట్యంబులు, సురగాయకగానములును శోభితమయ్యెన్. 82

ఉ. యాదవవృష్ణిభోజకులులందఱు వేడుకలం జెలంగిర
త్యాదరవృత్తి బాణతనయారమణుండు సువర్ణధేనుర
త్నాదివసుస్తవస్తువులనంతము గాఁ జెలఁగేగియిచ్చి పృ
థ్వీదివిజేంద్రకోటులను దృప్తులఁ జేసి కృతావగాహుఁడై. 83

క. లౌకికవైదికరీతులఁ, గైకొని పుత్త్రోత్సవంబు గావించి యతం
డేకాదశదినమున విధ, వాకరముగ నామకరణయత్నముఁ జేసెన్ 84

క. వజ్రాదిభూషణుండును, వజ్రాంగుఁడు వైరివీరవసుధాధరభి
ద్వజ్రుఁడు నై మెలఁగెడునని, వజ్రుండని నామమిడిరి వరవిప్రోక్తిన్. 85

సీ. చూడఁగా నేర్చె విస్ఫుటకృపామృతరసంబుఁ గటాక్షవీథులఁ బూనుకొఱకు
నడుగుచాఁపఁగ నేర్చె నఖిలరాజన్యకిరీటదీప్తులలంకరించుకొఱకు
చేతులాడింప నేర్చె నువదాన్యక్షాత్రవిద్యాప్రవీణత వెలయుకొఱకు
తలయెత్త నేర్చె మన్యమజగన్మండనైకాంతపత్రచ్ఛాయ నమరుకొఱకు
తే. పలుక నేర్చె సరస్వతీప్రకటనాట్య, రసమునకు రంగభక్తుల నొసఁగుకొఱకు
కడఁగి నడువంగ నేర్చె నుగలియుగాది, మప్రభుత్వతధర్మంబు మలుపుకొఱకు. 86

వ. మఱియు నబ్బాలకుండు ముక్తామణినిచయఖచితకలాపకాకపక్షాలంకృతవిశాలఫాల
ఫాలకుండును, నంజనరేఖారంజితకర్ణాంతవిస్తీర్ణనేత్రుండును, దప్తచామీకరముకుళీ
కృతశార్దూలనఖాభరణకమనీయకంబుకంధరుండును, ననంబరనితంబబింబాలంబితక
నకకటిసూత్రకలితకింకిణీక్వణనాదాభిరాముండును, మణిమయమంజీరసింజాసము
జ్జ్వలచరణయుగళుండును నై ముద్దుచూపుచుఁ దల్లిదండ్రులు దాతముత్తవలుం బ్రపితామ
హప్రపితామహీసమూహంబులు గారాబంబు సేయుచుండ ననుదినవర్ధమానుండై పెరుగు

చుండం దదీయసౌకుమార్య మందహాసమృదువచనసంచరణాదుల కానందంబునవహిం
చుచు నయ్యనిరుద్ధుండు సుఖోన్నతుండై యుండె. 87

మ. గతగర్వంబునఁ బ్రాంతదేశధరణీకాంతుల్ భజింపం గద
ర్పితులై కొందఱు దూరభూవరులు నిర్భీతిం జరింపన్ మహో
న్నతి దండెత్తి జయించి లోఁబఱిచి యాజ్ఞాసిద్ధిఁ గావించెఁ దాఁ
జతురంభోనిధిమధ్యఖండనవకచ్ఛప్పన్నదేశంబులన్. 88

ఉ. అన్యనృపాలకుల్ వశులై కొనివచ్చి యొసంగు వస్తువుల్
కన్నెలు రత్నముల్ హరులు గంధగజంబులు నాదిగాఁగ సౌ
జన్యతఁ దెచ్చి తాతకనిశంబును గానుక లిచ్చి యాజగ
న్మాన్యుని చేత దీవెనలు మన్ననలందుచునుండి వెండియున్. 89

సీ. వసుదేవబలదేవవాసుదేవాదులయనుమతి వడసి యత్యంతనియతి
రాజసూయమ్ము తురంగమేధము నాది గాఁగ ననేకయాగములు చేసి
యందునాహూతులైన యలపురుహూతాదులాత్మభాగహవిస్సు లాహరింప
నాజ్యప్లుతంబు గా నన్నభక్ష్యాదులు నవ్వారిగాఁగ సమస్తజనుల
తే. కిడుచు నధ్వర్యముఖ్యులకెలమి ధేను, భూహిరణ్యరత్నాదులు భూరిగాఁగ
దక్షిణలొసంగి రాజిల్లఁదగు విధముల, నంపకము చేసి కీర్తుల నతిశయిల్లె. 90

సీ. అసమానసాంప్రదాయకశుద్ధిఁ జెలువొందు తండ్రితాతలమహత్త్వంబుఁ జూచి
యష్టదిక్కులయందు నాక్రాంతమైన సత్కీర్తిప్రతాపవిస్ఫూర్తిఁ జూచి
కులరూపగుణములఁ గొనియాడఁగాఁదగు దేవులయనుగుణస్థితులఁ జూచి
వర్ధిష్ణుఁడై శైశవంపుముద్దులు గుల్కు తనయుని యందసందములు చూచి
దానభోగాదులైన సద్వ్యయములందుఁ, బాలుపడియున్న యర్థసంపదలు చూచి
భూప్రజలు వేయునోళ్ల నుబాగడుచుండ, రెంతధన్యాత్ముఁ డీయుపాకాంతుఁ డనుచు.

వ. నీసమయంబున. 92

క. నారదుఁడు సకలశాస్త్రవి, శారదుఁడు శరీరవిజితశారదవేళా
నీరదుఁడు ముఖనివేశిత, శారదుఁడేతెంచె దనుజసంహారుకడకున్. 93

క. వనజాతనయనుఁ బొడగని, వినుతులు గావించి యతనివినయంబులచే
ననుమోదమానసుండై, యనిరుద్ధుం డున్నయెడకు నరిగిన నతఁడున్. 94

గీ. ఎదురుకొని వందనము చేసి హేమపీఠ, మునను గూర్చుండఁ బెట్టిన మునివరేణ్యుఁ
డాదరంబున దీవించి యతనితోడ, నుచితసల్లాపములు సేయుచుండి యుండి. 95

గీ. ముద్దుగుల్కెడు నరుదంపు మొలకయనఁగ, శ్రీలఁ జెలువొందఁగల నెలబాలుఁ డనఁగ
గుదురుచక్కని సింగంపుఁగూన యనఁగ, మీఱు మారుసుమారుఁ గుమారుఁ జూచి. 96

క. తమ్మునిడాయంబిలిచిన, యమ్మునినమ్మునినిజాంకమందునిచితదీ
యమ్మగుసాముద్రికచిహ్నమ్ములుదెలియంగఁజూచియనిరుద్ధునితోన్. 97

సీ. భుజనేత్రనాసికంబులుజానుహనువులునైదుదీర్ఘములుగోప్యాంగకంఠ
జంఘలుమూఁడుహ్రస్వములుఫాలమురొమ్ముకటిమూఁడువెడఁదలుకంఠనినద
మునునాభికందంబుమూఁడుగంభీరముల్ఫాలకటిస్కంధబాహువక్షి
ముఖములారున్నతంబులుజత్రుగుల్భత్వగంగుళిచరణంబులైదుసూక్ష్మ

తే. ములుదృగంతజిహ్వాధరములునుసఖర, తాలుకరరేఖలాఱురక్తములునైన
యట్టిమానవుఁడధిక భాగ్యాన్వితుండు, గానెఱుంగుముకుసుమమార్గణకుమార. 98

సీ. వరలీలదక్షిణావర్తరేఖాయుత భ్రూమిమధ్యుఁడుసమస్తభూమి నేలు
నైదురేఖలుఫాలమందున్నవాఁడుదీర్ఘాయుస్సమన్వితుండైనవాఁడు
ఊర్ధ్వరేఖలుపాదయుగళంబునందుఁజెంపొందుమానవుఁడుత్తమోత్తముండు
తనరిముప్పదిరెండుదంతముల్గల్గినయట్టినరుండుభాగ్యాధికుండు

తే. కంబుసన్నిభమైనట్టిగళమువాఁడు, విలసితంబగుకీర్తులవెలయువాఁడు
కఠినమగుహస్తతలములుఁగడుమృదుత్వ, చరణములుగల్గుమనుజుఁడైశ్వర్యయుతుడు.

గీ. చారుచరితసాముద్రికశాస్త్రమందు, నిట్టిలక్షణములుచాలనెన్నఁబడియెఁ
గానబురుషునిఁగనుఁగొన్నగానవచ్చుఁ, బండితులకుననాగతభాగ్యగతుల. 100

వ. శ్రీమన్నారాయణాంశోదయుండైన యివ్వజ్రకుమారుని శరీరంబుననిటువంటిశుభలక్షణంబు లనేకంబులున్నయవిగావున నితండుమహాభాగ్యవంతుండునుసకలదిగంతవిశ్రాంతకీర్తిమంతుండును విద్యావినయసంపన్నుండును వంశవర్ధనుండును నై కలియుగాదిమ ప్రభుత్వ సింహాసనారూఢుండై సామంత భూపతులు తనపంపుసేయఁగృతయుగలక్షణంబున ధర్మంబు చతుష్పాదపూర్ణప్రవర్తనంబుగావసుంధరాచక్రంబనేక సంవత్సరంబు లశాత్రవంబుగాఁబాలింపంగలవాఁడును భగవత్స్వరూపుండవునాదిగర్భేశ్వరుండవు బ్రహ్మజ్ఞాననిధివి నగు నీవలన జన్మించి తనయుండుత్తమపురుషుడగుట స్వాభావికంబకదాయని పలికినఁ గందర్పనందనుండు మందహాసముఖుండై మునిపుంగవున కిట్లనియె. 101

క. మీయాశీర్వచనంబులు, మాయందనుగతములగుటమాకున్ సకల
శ్రేయోగుణసంపాద్యము, సేయుటకునిదానమగుటసిద్ధముకాదే. 102

క. అనిసాంత్వనవచనంబుల, ననురాగమొనర్చుచున్నయనిరుద్ధవిభున్
సునయోక్తులదీవించుచుఁ, జనియెన్నారదుఁడుదివికిజగతీనాథా. 103

సీ. సరససంగీతంబుసంయుతాసంయుతా హస్తాభి నయముభావాభిరామ
వీక్షణభ్రూవిలతావిభ్రమంబుసపాద తత్కాలకల్పితతాళమాన
మైనలాస్యంబుకాత్యాయనియొద్ద బాణాసురతనయదానభ్యసించె

నదిగాన ద్వారకయందుఁ దద్విద్యాభిలాషఁ బ్రార్థించువిలాసినులకు
దృఢముగావించె సౌరాష్ట్రదేశనీచంద్ర, యిదనలానీలవేణులనలనేర్చి
రాలతాంగులు దెలుపనంతంతకఖిల, దేశములసర్వజనవచస్థితినివెలసె. 104

సీ. తనకీర్తిచంద్రికాతతినిండి కృష్ణపక్షంబులుశుక్లపక్షములుసేయఁ
దనదురాజత్వమింపునసార్వ కాలంబునందునుగువలయానందమొసఁగఁ
దనకరంబులుజడత్వమునను భువనప్రజానురాగంబులునై వెలుంగఁ
దనపత్తనంబుమిత్రసమాగమంబున సంపూర్ణకళలచేఁబెంపువడయఁ
తే. దనవిలాసంబఖండసౌందర్యమహిమ, నిష్కళంకస్వభావమైనివ్వటిలఁగఁ
జంద్రునకుఁజంద్రుఁడనఁదగుసద్గుణముల, చేతననిరుద్ధుఁడాజగత్ప్రసిద్ధుఁడయ్యె

వ. ఇవ్విధంబున నమ్మహానుభావుండైన యనిరుద్ధుండు మహైశ్వర్య సమృద్ధుండును సకల భోగానుభవసిద్ధుండును వేదోక్తకర్మానుష్ఠాన పరిశుద్ధుండునునై సంసారబద్ధుండునుంబోలియుండె నిర్గుణంబును నిశ్చలంబును నిరుపమానందంబునునైనపరబ్రహ్మంబద్వితీయంబయ్యును బహునామరూపంబులఁబోలుచుఁ జరాచరంబులయందు జీవాహ్వయుండై పూసలలోదారంబుకైవడిఁ బ్రవర్తించుచుఁ దత్తత్కర్మానుగుణంబులై శరీరంబులకనుభవంబులగు సుఖాసుఖంబులబొరయక జపాకుసుమసాంగత్యంబున స్ఫటికంబు స్వచ్ఛధవళంబయ్యును మిథ్యారక్తవర్ణంబైన తెఱంగున లిప్తుండునుంబోలె నజ్ఞులహృదయంబులకుఁ దోఁచుచుండుననియు జ్ఞానసిద్ధిలేమిం జేసి దేహి కర్మావృతుండై తనస్వరూపంబుఁ దాన తెలియనేరక తానన్యుండని యహంకారమమకారంబులం బొంది బద్ధుండగుననియును నిద్రాకాలంబున స్వప్నలబ్ధంబైన సంచారాదులు నిద్ర మేల్కనినయప్పుడు మిథ్యలై తెలియంబడినయట్లు జ్ఞానవంతుఁడైన యప్పుడుతనధావంతంబు నిస్సారంబని యాత్మయందు భేదబుద్ధిలేక సర్వసమత్వంబున సర్వంబును బ్రహ్మమయంబు ప్రపంచంబస్థిరంబనితలంచి బ్రహ్మైవాహంబను వేదాంతసారవచనార్థంబు కేవల దృఢంబుగావించియుండుకగలిగినపురుషుండు తానై సాయుజ్యసిద్ధుండగుననియు నిశ్చయించి యాత్మానుసంధానంబుసేయుచు జనకునికైవడి నాత్మజ్ఞానియై సుఖంబులనుభవించుచుండె నని పలికి మఱియు నిట్లనియె.

శా. నీలాభంబునువర్తులాకృతియుఁజిహ్వాభూతరాజీవపు
ష్పాలంకారముపార్శ్వచక్రముత్రిరేఖాంచన్ముఖోపాంతమై
సాలగ్రామసమాకృతింబొడమిపూజల్ గాంచియిచ్చుంగృపా
శీలుండైయనిరుద్ధమూర్తిసకలశ్రీలుంబుధశ్రేణికిన్. 107

క. ధారుణిలోపలశ్రీమ, న్నారాయణునంశఁబొడమినయగుణములఁబెం
పారననిరుద్ధనామము, సారంబనితలఁచునతఁడుసౌఖ్యముఁగాంచున్. 108

వ. అనియు నమ్మహాపురుషగుణంబులు గొనియాడి శుకయోగి పరీక్షిన్నృపాలున కిట్లనియె. 109

క. జననాథయిట్లునాచే, వినిపింపఁగఁబడినరసవివేకనిధానం
బనిరుద్ధచరిత్రముప్రా, సినఁజదివినవినినవరునిఁ జెందుశుభంబుల్. 110

చ. అనివివరించినన్ముదితుఁడయ్యెధరావరుఁడంచుసూతుఁడిం
పొనరఁగశౌనకాదులగుయోగివరేణ్యులతోడఁదెల్పినన్
జనితఘనప్రమోదరససంభృతమానసులై ప్రియంబునన్
వినుతులుచేసిరక్కథవిశేషముమత్కృతిరాజ్యనాయకా. 111

క ఈయనిరుద్ధచరిత్రము, శ్రేయస్కరమగుచుసుజనజిహ్వాగ్రములన్
బాయక యాచంద్రార్క, స్థాయియగుచుసుప్రసిద్ధిఁదనరుంగాతన్. 112

మ. శయనీభూతభుజంగసంగరజయశ్లాఘానిరాఘాటధై
ర్యయుతోత్తుంగవిహంగపుంగవతురంగారూఢదివ్యాంగపా
దయుగారాధకగోత్రభంగనిగమాంతజ్ఞానశుద్ధాంతరం
గయతివ్రాతముఖాబ్జసూతనపతంగామంగళాధీశ్వరా. 113

క. క్రేంకారకింకిణీయుత, టంకారజ్యాలతానటచ్చాపజితో
ద్ధుంకారసముఖవీరా, హంకారాసకలభూషణాలంకారా. 114

తోటకవృత్తము.

మన్మథకోటిసమానవిలాసా, సన్ముఖనిర్జితచంద్రవికాసా
చిన్మయరూపవిశిష్టనివాసా, జన్మమయాపహసద్గుణభాసా. 115

గద్య. ఇది శ్రీమంగళాచల నృసింహకృపాప్రసాద సంప్రాప్తవిద్యావైభవ కనుపర్తి రాయనమంత్రితనూభవ సుజనహిత కృత్యనిత్యాబ్బయామాత్యప్రణీతంబైన యనిరుద్ధచరిత్రం బను మహాప్రబంధమునందు సర్వంబును బంచమాశ్వాసము సమాప్తము.

ఆంధ్ర భాషానిలయము,
విభాగము (ఉ.) బం. నం.
విభాగ సంఖ్య అ. 8

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1924.